# ఎత్తబడుట

...ఇక్కడ యుమా వద్ద——వద్ద మందిరమునకు, తిరిగి మరలా వచ్చుటకు ఈ ఆహ్వానాన్ని పొందుకోవడం ఒక గొప్ప భాగ్యమైయున్నది. పోయినసారి ఇక్కడ, మనము ఒక అద్భుతమైన సమయాన్ని కలిగియున్నాము. మరియు తరువాత నేను తిరిగి వస్తానని గ్రహించినప్పుడు, అది నాకు ఎంతో మంచి అనుభూతిని ఇచ్చినది, ఈ సాక్షాలను వినడం మరియు ప్రజల యొద్ద నుండి ఈ మంచి మాటలు వినడం, ఒక విధంగా మిమ్మల్ని కొద్దిగా ప్రోత్సహిస్తుంది.

2 లాస్ వేగాస్ నుండి వచ్చిన సహోదరుడు, అక్కడ మందిరము వద్ద ఒక కూటము కావాలని కోరుతున్నాడని, కూటము ముగిసిన వెంటనే తనను కలవమని బిల్లీ నాతో చెప్పాడు. జనవరిలోనే, ఫీనిక్సు కూటమునకు ముందు, మేము లాస్ వేగాస్ కు వెళ్ళడానికి, మా కొరకు సమయము కలదని, అతడు చెప్పుచున్నాడు, చూడండి. మరియు మేము ఎల్లప్పుడూ అక్కడికి వెళ్ళాలని అనుకునేవారము.

చాలా కాలం క్రితం, సహోదరుడు ఆర్ట్ విల్సన్ అక్కడ ఉండేవాడని నేను అనుకుంటున్నాను, లేదా అతడు ఇంకను అక్కడే ఉండియుండవచ్చును. మరియు అతడు——అతడు నన్ను అక్కడికి రమ్మని అడిగాడు, అతడు మరియు సహోదరి విల్సన్ అడిగారు. నాకు ఆ అవకాశం రాలేదు, కావున బహుశా నేను వెళ్ళగల సమయం ఇది కావచ్చును.

3 మీరు ఒకసారి బిల్లీ పాల్ ను లేదా సహోదరుడు రాయ్ రాబర్ట్స్ ను కలవండి. అతను ఇక్కడే ఎక్కడో ఉన్నాడని నేను అనుకుంటున్నాను. సహోదరుడు రాయ్ వచ్చియున్నాడని ఎవరో చెప్పారు. సహోదరుడు పెర్రీ, లీ, లేదా వారిలో ఎవరైనాగాని, వారు మీకు చెప్పగలరు. ఇంతక్రితమే మేము రావడానికి తారీకులు నిర్ణయించారు.

4 ఇప్పుడు, కొద్ది సేపటి క్రితం, నేను ఇక్కడ చాలా మంది దైవ సేవకులను చూశాను, నా సహోదరులను కలుసుకున్నందుకు నేనెంతో ఆనందంగా ఉన్నాను. మీతో కలసి ఇంటికి వచ్చేందుకు, నాకు సమయముంటే బాగుండునని కోరుచున్నాను, ఎందుకనగా దేశంలోనే అత్యంత మంచి వంటవాడిని మీరు కలిగియున్నారని నాకు తెలుసు. అదెంతో మంచిది.

5 మరియు ఇప్పుడు, సహోదరుడు పెర్రీపై నిజంగా, ఈ రాత్రి, అతనిపై రెండు ఉన్నవి. ఇప్పుడు అతనికి వ్యతిరేకంగా రెండు అభియోగములున్నవి. వాటిలో ఒక్కటి, బయట అక్కడ, మైక్రోఫోనును ఆపివేయడమైయున్నది. అప్పుడు, సహోదరుడా పెర్రీ, దానికై నీవు——నీవు దోషిగా ఎంచబడ్డావు. నీవు నిజంగా దోషివని నేను అనుకోవడం లేదు. అయితే నీవు...ఎవరో మాట్లాడబోవుచున్నప్పుడై యున్నది. అది నిజంగా హాస్యాస్పదంగా ఉన్నది.

6 మరియు అటు తరువాత, మరలా, అతడు అక్కడికి వెళ్ళి మరియు మాట్లాడుచున్నాడు. అతడన్నాడు, "హే!" సహోదరుడు కాలిన్సుకు లేదా వారిలో

కొందరికి చెప్పుచున్నాడు. ఇట్లన్నాడు, "సాయంకాలపు భోజనం బాగుంది. కానీ," ఇట్లన్నాడు, "నేను మీకు చెప్పున్నాను కదా," ఇట్లన్నాడు, "అతడు స్పెయిన్ లేదా అటువంటి ఏదో ఒక ప్రదేశమునుండి వచ్చియుంటాడు, లేదా ఒక మెక్సికోవాడైయుంటాడు. నేను రుచి చూచిన వాటన్నిటిలో ఇదే అత్యంత కారంగా ఉన్నది." ఆ విధంగా చెప్పుచూ, మరి ఆ వంట చేసిన వ్యక్తితోనే మాట్లాడుతున్నాడు.

అందుకతడు ఇట్లన్నాడు, "నేనే ఆ వంటవాడిని."

7 టెక్సాస్ అంటే అది. కొంత సమయం తర్వాత, ఇక్కడ ఆరిజోనాలో అతడు మనతో పాటు ఉన్నట్లయితే మనమతనిని సరిదిద్దుతాము (మనం చేయమా?).

8 నిజంగా ఇక్కడ ఉన్నందుకు మంచిగా యున్నది! మరియు అవి తామాషాలుగా కాదు గాని, కొంచెం చమత్కారంగా ఉన్నవని నేను అనుకొనుచున్నాను. మరి, ప్రభువు తానే చమత్కారాన్ని కలిగియున్నాడు, మీకు తెలుసా. ఆయన ఇట్లన్నాడు, "'హేరోదు,' వెళ్ళి ఆ నక్కతో చెప్పండి," చూడండి, "నేడు నేను దయ్యములను వెళ్ళగొట్టుదును——వెళ్ళగొట్టుదును; రేపు నేను పూర్ణసిద్ధి పొందెదను." కావున, ఆయనే చమత్కారమును కలిగియున్నాడు. సరి, అప్పుడప్పుడు అట్లుండటం, అది మనకు హాని చేస్తుందని, నేను అనుకోవడంలేదు.

9 మరియు ఇప్పుడు కొంచెం ఆలస్యమైనది. మరియు సాధారణంగా, నేను——నేను దాదాపు నాలుగు గంటలు ప్రసంగిస్తాను. కాబట్టి ఇది, ఇక్కడ మందిరమునకు సంబంధించిన సహోదరుడు మరియు సహోదరీ యొక్క మర్యాదను ఎరిగియుండి, ఈ రాత్రి, మనము దానిని చాలావరకు తగ్గించుదాము. మరియు ఇందాకే...నేను టెర్రీతో చెప్పాను. నేను అన్నాను...

అతడు ఇట్లన్నాడు, "ఏమిటి...రెండు-గంటల టేపు పెట్టనా?"

10 నేను ఇట్లు చెప్పాను, "వద్దు, టెర్రీ. ఇది ఒక——ఒక సమావేశపు విందుయైయున్నది." ఇంకా నేను ఇట్లన్నాను, "కేవలం ముప్పై లేక నలభై నిమిషాలు, ఏదో ఒకదాని గురించి ప్రజలతో మాట్లాడుతాను." అది, నేను దీనిని ఎరిగియుండి కూడా, ప్రతీసారి, నేను ప్రయత్నిస్తుంటాను.

11 నేను కుర్రవాడిగా ఉన్నప్పుడు, నేను ఒక కుర్ర బోధకుడను గనుక ప్రజలు నేను చెప్పేది వినడానికి వస్తుండేవారు, కేవలం ఒక యౌవనస్తుడును, ఒక కుర్రవాడనైయున్నాను. మరియు వారు ఇట్లనేవారు, "సరే, బిల్లీ బ్రెన్హామ్, మీకు తెలుసు కదా, కేవలం ఒక చిన్న పిల్లవాడు, ఎన్నడూ పాఠశాలకు వెళ్ళలేదు, మరియు ఏ విద్యలేదు." మరియు వారు నా యొక్క ముక్కముక్కల మాటలను, నా కెంటకి ఆంగ్లమును వినుటకు వచ్చేవారు, మరియు——మరియు కావున వారు...నా యొక్క "తాకుట," మరియు "కాలేదు," మరియు "పూర్తిగా," మరియు "మోసుకొనిపోవుట," లను వినుటకు వచ్చేవారు.

ఎలాగంటే, ఈ మధ్యనే ఇక్కడ జరిగిన ఒక కూటములో వారు ఇట్లన్నారు, "మనమంతా లేచి నిలబడి మరియు జాతీయ గీతం పాడుదాం."

12 నేను లేచి నిలబడి మరియు ఇట్లన్నాను, "దూరాన్న ఉన్న నా పురాతన కెంటకీ గృహము కొరకు." నాకు తెలిసిన ఒకే ఒక్క దేశం అది మాత్రమే, కావున నా వరకైతే, అదియే జాతీయ గీతం.

13 కావున ఇప్పుడు, మీరు, పెద్దవారైన తరువాత మాత్రం, ఇంకేమిటి, మనము... మీరు వచ్చినప్పుడు, మీరు దానికంటే ఎక్కువైనదేదో కలిగియుండవలసియున్నది. చూశారా? మనము...పౌలు, ఇట్లు చెప్పాడు, "నేను పిల్లవాడనై యున్నప్పుడు, పిల్లవానివలె మాట్లడితిని మరియు పిల్లవానివలె తలంచితిని." మీరు ఒక చిన్న పిల్లవానివలె ప్రవర్తిస్తారు. అయితే మీరు పెద్దవారగుచున్నాకొద్దీ, అప్పుడు మీరు, మీరు మీ మొదటి కొన్ని అడుగులు వేయడం నుండి ప్రారంభించి, మరియు తడబడి మరియు క్రింద పడతారు, మరియు లేచి మరియు మరలా దానిని ప్రయత్నిస్తారు. పిదప మీరు, కొంతకాలం తర్వాత, మీరు తిన్నగా నడవగలుగుతారు. మరియు సిలువ సైనికులుగా, మనం చేయవలసినది అదేయైయున్నది. ఒక తిన్నని దారిలో, అనగా నేరుగా ఆ రాజమార్గము నుండి మహిమలోనికి నడిచే సమయము ఇప్పుడేయైయున్నది.

14 మనము ఈ ప్రపంచ చరిత్రయొక్క ముగింపు ఘటనలలో జీవిస్తున్నామని నేను నమ్ముచున్నాను. ప్రభువుయొక్క రాకడ, బహుశా, మనం అనుకునేదానికంటే చాలా సమీపంగా ఉన్నదని నేను నిజంగా నమ్ముచున్నాను. కావున ఇప్పుడు, మీ సమయంలో కేవలం ముప్పై నిముషాలపాటు, లేదా ఆ విధంగా కొంతసేపు, నేను ఒక పాఠ్యాంశముగా ఉపయోగించే ఒక లేఖనము వైపు మీ ఏకాగ్రతను నిలుపవలెనని నేను కోరుచున్నాను, మరియు—మరియు ఇక్కడ మరికొన్నిటిని చూపిస్తాను. నేను...

గడిచిన దినమున, ఇంటి వద్ద కూర్చొని, ఈ తలంపును గూర్చి నేను ఆలోచిస్తున్నాను. పిదప నేను ఇట్లనుకున్నాను, "సరే, ఈ లేఖనమంతటి నుండి మాట్లాడటంగూర్చి, నాకు తెలియదు. ఈ రాత్రి మనము కలిగియుండునట్టి ఈ చిన్న కూటముల కొరకు, నేను కేవలం దానిలో కొద్ది భాగాన్ని తీసుకుంటాను." మీరు కీర్తనలను తీస్తుండగా, నేను ఒక విషయమును చెప్పాలనుకుంటున్నాను. ఆ—ఆ మొదటి...27వ కీర్తన, మొదటి ఐదు వచనాలు చదవాలని, నేను కోరుచున్నాను.

15 ఈ వ్యాపారవేత్తలకు చెందిన సంపూర్ణ సువార్త వ్యాపారవేత్తల మందిరముల గురించి, నేను దీనిని చెప్పాలనుకుంటున్నాను.

నా సహోదరుడు పెర్రీ ఆ పుస్తకాలు, మరియు మొదలైన వాటిని గూర్చి, మరియు వారు కలిగియున్న క్రొత్త పుస్తకాలను గూర్చి మాట్లాడుచుండెను. ఇక్కడ ఫీనిక్సు వద్ద ఆ సమావేశములలో ఒకదానిలో, *అయ్యలారా, ఎంత వేళయైనది* అనుదాని గూర్చి బోధించి మరియు టేపు చేసినది ఎంతమందికి జ్ఞాపకమున్నది? ఇప్పుడు, ఇవి...జరిగినప్పుడు, మీరు చూడండి, అది ఆ పుస్తకముయొక్క ఆరంభమైయున్నది.

16 ఇప్పుడు ఏదో ఒకటి మనల్ని సమీపించకుండ ఉండలేనంతగా, ఈ ఘడియ కొరకు వ్రాయబడిన, దేవుని వాక్యముయొక్క సహజాతీతమైన నిర్ధారణ ఎంతగానో ఉండియున్నది. మనము కేవలం...అది ఎంతో వాస్తవంగా ఉన్నది. ఈ విషయాలు మీకు...వాస్తవంగా ఏమి సంభవించుచున్నదో, కేవలం దానిని మీకు తెలియజేస్తే చాలు, అది మిమ్మల్ని స్తంభింపజేస్తుంది. బహుశా మీలో చాలా మంది, అపరిచితులు, ఈ మనుష్యులు లేచి మరియు—మరియు ఈ విషయాలు చెప్పుటను, "ఈ ఘడియయొక్క ఒక వర్తమానము," మరియు మొదలైన వాటిని

గూర్చి చెప్పుటను వినుచుండవచ్చును. వారేమి చెప్పుచున్నారంటే, దేవుడు తాను చేస్తానని వాగ్దానం చేసినట్టి ఈ గడియయొక్క ఆయన వాగ్దానము గూర్చియైయున్నది. మరియు ఆయన ఏమి చేస్తాడని చెప్పాడో, సరిగ్గా దానిని అదే పద్ధతిలో ఆయన లేఖనానుసారంగా నిర్ధారించుటను మనము చూస్తున్నాము. ముందుగా చెప్పబడినవి, ప్రతిసారి, సరిగ్గా అట్లే పరిపూర్ణంగా జరుగుచున్నవి, ఎందుకనగా దానిని చెప్పుచున్నది దేవుడే.

17 ఒక మనుష్యుడు, అతడెవరన్నది నేను లెక్కచేయను గాని, అతడు అటువంటి ఒక విషయమును ఊహించి చెప్పడానికి ప్రయత్నిస్తే, పది మిలియన్లలో ఒక్క అవకాశమున్నది. ఒక ఫలానా విషయము జరుగునని, అది—అది ఒక ఫలానా సమయములో జరుగునని ఒక మనుష్యుడు మీతో చెప్పినయెడల; పది మిలియన్లలో ఒక్క అవకాశమున్నది. మరియు పిదప అది జరగబోయే స్థలము, నూరు మిలియన్లలో ఒక్క అవకాశం ఉంటుంది.

మరియు పిదప అది జరుగుబోయే సమయము, ఆ వివరాలు అలా పెరుగుతూపోతాయి, మరియు అది జరిగే విధానము, అది ఏమి జరుగుతుంది, మరియు మొదలగునవి, అది ఒక అంచనాకు మించిన విషయమైయున్నది. ప్రతియొక్క సారి, అది అంత ఖచ్చితంగా జరుగుటను మనము చూస్తున్నప్పుడు, అప్పుడు అది దేవుడే.

మరియు తరువాత మనము లేఖనాలలో తీస్తాము. అది మనకు తెలియనిదిగా అనిపించవచ్చును. కానీ కనీసం ఎక్కడ చూడాలో కూడా ఎరుగకుండానే, మనము నేరుగా లేఖనాలలో త్రిప్పుతాము, మరియు పరిశుద్ధాత్మ బయటకు తెచ్చి మరియు ఆ వాక్యమునంతటినీ ఏకము చేస్తాడు, సరిగ్గా మనము జీవించుచున్న గడియను మనకు చూపించుటకు అక్కడ ఆ దృశ్యాన్ని కలుగజేస్తాడు. మనము కాలములు మారుచున్నాము.

18 మనము—మనము ఒక మలుపు వద్ద ఉన్నాము. ఎవరైనా ఒక మలుపును త్రిప్పినప్పుడు, ఒక తాపీ మేస్త్రీ ఒక మలుపు త్రిప్పినప్పుడు అది సులువుగా ఉంటుంది. ప్రతి యొక్కరు సరిగ్గా ఒకే వరుసలో ఇటుకలు పేర్చడంతో, ప్రారంభమవుతుంది, ఒక ఫలానా సంఘశాఖ ప్రారంభమై, మరియు ఆ వరుసలో వెళ్తూ ఉంటుంది, అది సరియే. కానీ, ఎక్కడైతే మీరు ఈ వేరొక వైపునకు త్రిప్పవలసియున్నదో, అటువంటి మలుపుల వద్దకు వచ్చినప్పుడు విషయం ఉంటుంది!

ఇప్పుడు, దేవుడు ఒక గోడను కట్టుటలేదు. ఆయన ఒక ఇంటిని కట్టుచున్నాడు, చూడండి, మరియు ఇక్కడ బైబిలు గ్రంథంలో ఆయన ముందుగానే చెప్పినటువంటి అనేక వంపులు మరియు మలుపులు ఉన్నాయి. మరియు ఆ మలుపుల విషయమైతే, ఒక మలుపు త్రిప్పుటకు ఎవరైనా ప్రయత్నించగలరు, అయితే అది నమూనా ప్రకారముగా ఉండవలసియున్నది. అది ఆ విధంగా లేనట్లయితే, అది మరలా పడద్రోయబడవలసియుంటుంది.

19 కాబట్టి మేము—మేము ఆయన మంచితనమునకు మరియు మీతో కలిగియున్న సహవాసమునకు, మరియు ఈ వ్యాపారవేత్తల ద్వారా, ప్రభువు మాకు అనుగ్రహించిన తెరవబడిన ద్వారముల కొరకు మేము దేవుడిని

స్తుతించుచున్నాము. నేను—నేను నమ్మడంలేదని...సంఘశాఖలలోనున్న ప్రజలను నేను నమ్ముతానని నేనెల్లప్పుడు చెప్తుంటాను. అయితే సంఘశాఖలను హెచ్చరించుటకు నాకు అంత సమయం లేదు, ఎందుకనగా ప్రతియొక్కరు తమ చుట్టూ కంచెను నిర్మించుకుంటారు.

20 మరియు—మరియు సరిగ్గా, అది సహోదరుడు డేవిడ్ అని నేను నమ్ముచున్నాను, తాను కొన్ని బాతులను పెంచుచుండగా, మరియు ఆ వరద రావడం గూర్చి అతడు చెప్తుండే ఒక చిన్న విషయం వలెనున్నది. మరియు ప్రతి బాతు, మీకు తెలుసా, అవి ఒకదానితో ఒకటి సహవాసం చేయగోరుచున్నవి, మరియు అవి అట్లు చేయలేకపోయినవి ఎందుకనగా అవన్నియు కంచె వేయబడియున్నవి. అయితే ఆ నీళ్ళు బాగా అధికమైనప్పుడు, అది ఆ బాతులను ఆ బాతులదొడ్డి నుండి బయటకు తేలజేసినది.

కావున దానిని చేయవలసిన విధానము అదేనని నేను—నేను తలంచుచున్నాను. అదేమనగా నీళ్ళు పైకి వచ్చుచున్నవి, చూడండి, మరియు మనము కంచె నుండి బయటకు వచ్చి మరియు—మరియు ఒకరితో ఒకరము సహవాసం చేయగలము, మీకు తెలుసా, మన హృదయాలలో క్రీస్తు యొక్క నిజమైన ప్రేమను కలిగియుండగలము.

21 మరియు ఈ సంపూర్ణ సువార్త వ్యాపారవేత్తలు నాకు ఎడారిలో ఒక—ఒక నీటిచెలమవలె ఉన్నారు. ఎందుకనగా, అనేక సార్లు...నాకు తెలిసి, నేను కలిసిన ప్రతీ సంఘశాఖలో, సహోదరులను, మంచి సహోదరులను నేను కలిగియున్నాను: ప్రెస్బిటేరియన్లు, లూథరన్లు, బాప్టిస్టువారు, పెంతెకొస్తులు, అన్ని విధములైన పెంతెకొస్తులు, చర్చ్ అఫ్ గాడ్ వారు, మరియు నాజరీన్ లు, పిలిగ్రిమ్ హోలినెస్ వారు ఉన్నారు. ప్రతి చోట, మంచి సహోదరులు ఉన్నారు. అయితే, చాలా సార్లు, వారు వారి సమాజములలో నన్ను ఆహ్వానించలేరు, ఎందుకనగా, చూడండి, వారు దానిని నమ్మరని కాదు, కానీ, చూడండి, అది వారిని వారి సంఘశాఖ నుండి వేరుచేస్తుంది. మరియు మీరు దానిని చేసినప్పుడు, అవును, అది—అది దానిని చేస్తుంది.

22 ఇక్కడే కొంచెం కాలం క్రితం, ఒక మెథడిస్టు సహోదరుడు నా యొద్దకు వచ్చాడు, అతని పేరు నేను చెప్పను. ఒక మంచి మనిషి, అతడు దైవిక స్వస్థత మీద సిద్ధాంత విషయాలు వ్రాస్తున్నాడు, మరియు అతడు కొద్దిగా—కొద్దిగా నాతో మాట్లాడాలని నా యొద్దకు వచ్చాడు. మేము కూర్చొని కొద్ది సేపు మాట్లాడుకున్నాము. అతడన్నాడు, "నీకు వ్యతిరేకంగా మేము కలిగియున్న ఒకే ఒక్కటి ఏదనగా, నీవు ఎల్లప్పుడూ ఆ పెంతెకొస్తువారితో తిరుగుతుంటావు."

నేను ఇట్లన్నాను, "అలాగైతే, మెథడిస్టు సంఘమును దానికి స్పాన్సర్ చేయనివ్వండి. నేను వస్తాను."

అది భిన్నంగా ఉంది. చూశారా? అతడు—అతడన్నాడు, "సరే, అయితే, నేను—నేను మెథడిస్టు సంఘాన్ని కాదు. నేను కేవలం వారికి చెందినవాడను."

23 నేనన్నాను, "అంతే. చూశావా? వారు మాత్రమే, పెంతెకొస్తువారు మాత్రమే, తమ ద్వారమును తెరచుచున్నారు. చూశావా? వారి యొద్దకు మాత్రమే నేను

వెళ్ళగలను. మరియు ఎందరైతే ద్వారము తెరుస్తారో, ఇంకేంటి, మేము రావడానికి సిద్ధంగా ఉన్నాము."

ప్రకటన గ్రంథము, 3వ అధ్యాయం వలెనేయున్నది, ఇట్లు చెప్పబడినది, "నేను ద్వారమునొద్ద నిలబడి మరియు తట్టుచున్నాను. ఎవడైనను తలుపు తీసినయెడల, నేను లోపలకు వచ్చి మరియు భోజనము చేయుదును." మరియు అది యేసే. అది క్రీస్తేయని మనందరికి తెలుసు, మరియు ఆయన వాక్యమైయున్నాడు. అది వాస్తవము. ఆయన వాక్యమైయున్నాడు.

24 మరియు అందునుబట్టి సంపూర్ణ సువార్త వ్యాపారవేత్తలు మనము కూడి వచ్చుటకు ఒక నీటిచెలమవలె ఉన్నారు. ఏ సంఘాలు దానికి ఆర్థిక సహకారాన్ని అందించడంలేదు. వారందరు, కలసికట్టుగా, ఆయా సంఘములలో నుండి—నుండి వచ్చిన వ్యక్తులు, మరియు ప్రపంచవ్యాప్తంగా, ప్రతిచోట నుండి, మనమంతా కూడివచ్చి మరియు సహవాసము చేయుచున్నాము.

25 మరియు ప్రపంచమంతటా సంపూర్ణ సువార్త వ్యాపారవేత్తలయొక్క అనేక, అనేక, అనేకమైన మందిరములను స్థాపించడానికి నేను సహాయము చేశాను. నాకివ్వబడిన ఆ అవకాశమును బట్టి నేను కృతజ్ఞుడనైయున్నాను. అందులో, ఆ వ్యాపారవేత్తలే దానిని స్పాన్సర్ చేస్తారు. పిదప, సంఘాలన్నీ, వారు—వారు ఎలాగైనా, రావాలనుకుంటారు.

అయితే, అప్పుడు, ఒకవేళ...ఎవరినైనా వారి సంఘమునుండి లాగుటకు నేను ఎన్నడూ ప్రయత్నించగోరను. సరిగ్గా మీ సంఘములోనే నిలిచియుండండి మరియు ఆ వెలుగును వెదజల్లండి. చూశారా? ఒక నిజమైన క్రైస్తవునిగా ఉండండి. మీ సంఘకాపరి మిమ్మల్ని అభినందిస్తాడు. ఒక నిజమైన నమ్మకమైన, అసలైన భక్తుడిని, అటువంటి ఒక వ్యక్తిని, దేవునియందు నమ్మికయుంచే ఏ మనుష్యుడైనా అభినందిస్తాడు. అవును.

26 ఇప్పుడు, ఈ అవకాశమునకై, ఇక్కడున్న సహోదరునికి, అతని భార్యకు, మరియు ఈ మందిరపువారికి నేను కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. మరియు ఈ మందిరము అభివృద్ధి చెందునుగాక. దేవుని ఆశీర్వాదములు దీనిపై నిలిచియుండునుగాక, మరియు ప్రభువు యొక్క రాకడకు ముందు వందల కొలది ప్రజలను రక్షించుటకు, దేవుని యొక్క హస్తములలో ఇది ఒక సాధనముగా ఉండును గాక; మరియు ఇక్కడున్న మిగతా మందిరములన్నీ లేదా మందిరముల నుండి ప్రతినిధులుగా వచ్చిన మీరు అట్లుందురు గాక.

27 కీర్తనల గ్రంథములో, ఇప్పుడు, నిజంగా ఒక—ఒక వింతైన అంశముపై, ఈ రాత్రి, కొద్ది సేపు నేను మాట్లాడగోరుచున్నాను. నేను ఇక్కడ కొన్ని లేఖనములను వ్రాసుకొనియుంచాను. మరియు—మరియు బహుశా, ఈ రాత్రి, నేను వేరొకదానిపై మాట్లాడతానని నేను అనుకున్నాను. అయితే, సమయం గడిచిపోవుటను చూశాను, అసలు, నేను అంతసేపు ఉండగోరలేదు, కాబట్టి నేను దీనిని తీసి మరియు ఇంకొక లేఖనమును తీసుకున్నాను. మరియు ఎత్తబడుట: అను పాఠ్యాంశముపై నేను మాట్లాడగోరుచున్నాను. చూశారా?

28 ఇప్పుడు, ఒక ఎత్తబడుట అనేది జరుగునని మనము నమ్ముతున్నాము. క్రైస్తవులందరూ దానిని నమ్ముతారు, బైబిలు గ్రంథమును చదివేవారు, ఒక

ఎత్తబడుట జరుగునని నమ్ముతారు.

29 మరియు ఇప్పుడు కొంచెం నేపథ్యం కొరకు చదవడానికి, మనము 25వ కీర్తనను చదువుదాము. నేను చెప్పేది...నన్ను క్షమించండి. 27వ కీర్తన, 1 నుండి 5 వచనాలు.

> *యెహోవా నాకు వెలుగును రక్షణయునై యున్నాడు; నేను ఎవరికి భయపడుదును? యెహోవా నా ప్రాణ దుర్గము; నేను ఎవరికి వెరతును?*
>
> *నా శరీర మాంసము తినుటకై, దుష్టులు నా మీదికి వచ్చినప్పుడు, నన్ను బాధించు శత్రువులు నా మీదికి వచ్చినప్పుడు, వారు తొట్రిల్లుతూ కూలిరి.*
>
> *నాతో యుద్ధము చేయుటకు, దండు దిగినా కూడా నా హృదయము భయపడదు: నా మీదికి యుద్ధము రేగినను, దీనిలో నేను ధైర్యము విడువకుందును.*
>
> *యెహోవా యొద్ద ఒక వరము అడిగితిని, దానిని నేను వెదకుచున్నాను; యెహోవా ప్రసన్నతను చూచుటకును ఆయన ఆలయములో అవసరత కలిగియుండుటకు, నా జీవిత కాలమంతయు, నేను యెహోవా మందిరములో నివసించ గోరుచున్నాను.*
>
> *ఆపత్కాలమున ఆయన ఆ పర్ణశాలలో నన్ను దాచును: మరియు తన గుడారము మాటున ఆయన నన్ను దాచును; ఆయన నన్ను ఒక బండ పైన ఎక్కించును.*

ఆ చదవబడిన ఆయనయొక్క వాక్యమునకు ప్రభువు తన ఆశీర్వాదములను జతచేయునుగాక.

30 ఇప్పుడు, ఈ దినమున, ఈ పాఠ్యాంశముపై మాట్లాడుచుండగా, మరియు ఇప్పుడు నేను తీసుకునే ఆ—ఆ మార్గములతో, మీలో కొందరు విభేదించవచ్చును. అయితే సంఘమునకు ఒక ఎత్తబడుట ఉంటుందని బైబిలు గ్రంథము బోధిస్తుందని ఇక్కడున్నవారు ఎంత మంది నమ్ముతున్నారు? [సంఘము ఇట్లు చెప్పుచున్నది, "ఆమేన్."—సంపా.] అవును, అయ్యా. అది నిజము, ఖచ్చితంగా, సంఘము కొనిపోబడుట అనేది ఉన్నది. నీవు ఒక మెథడిస్టువైనా, బాప్టిస్టువైనా, ప్రెస్బిటేరియనువైనా, లేక నీవు ఎవరివైనా, పెంతెకొస్తువాడవైనా, ఒక కొనిపోబడటం అనేది ఉంటుంది.

31 మరియు నేను ఇట్లనుకుంటాను, మాట్లాడేటప్పుడు, కేవలం ప్రజలను సంతోషపెడుతుందని నేను—నేను తలంచే ఏదో ఒకదానిని చెప్పేందుకు ఇక్కడికి రావడానికి నేను ప్రయత్నించను. దాని విషయమై నేనెన్నడూ అపరాధ భావాన్ని కలిగిలేను. నేను ఇక్కడికి వచ్చి మరియు నేను ఏమి చెప్పుటకు నడిపించబడ్డానో, ఏది మీకు సహాయకరంగా ఉంటుందని నేను అనుకుంటానో దానినే చెప్పగోరతాను, మీరు ఒక క్రైస్తవుడైతే, దేవునితో మీ అనుభవాన్ని ముందుకు కొనసాగించేటటువంటి ఒక విషయాన్ని చెప్పగోరతాను; మరియు మీరు ఒక క్రైస్తవుడు కానట్లైతే, మీరు ఒక క్రైస్తవునిగా మారేటట్లు, మిమ్మల్ని

గూర్చి మీరు సిగ్గుపడే విషయాన్ని చెప్పగోరతాను. మరియు ప్రభువు నన్ను నడిపించినకొలది, ఆ ఉద్దేశ్యముతోనే నా ఆలోచనలు సరితూగేటట్లు నేను ఎల్లప్పుడూ ప్రయత్నించాను.

32 ఇప్పుడు, దీనిని గూర్చిన సిద్ధాంతపు విషయములో, ఇది అంత్య దినములలో అపహసించబడుతుందని మనము హెచ్చరించబడినాము. మీకు కుదిరితే, కేవలం ఒక్క నిమిషం, మనము దానిని చదువుదాము. అది రెండవ పేతురు, 3వ అధ్యాయంలో ఉన్నది. ఒక్క క్షణం మనము దీనిని చదువుదాము. 3వ అధ్యాయం, మరియు 3 మరియు 4 వచనాలు. అది సరియో కాదో మనం చూద్దాము.

*అంత్య దినములలో, అపహాసకులు అపహసించుచు వచ్చి, తమ స్వకీయ దురాశల చొప్పున నడుచుకొనుచు,*

*ఆయన రాకడను గూర్చిన వాగ్దానమేమాయెను?...పితరులు, నిద్రించినది మొదలుకొని, సమస్తమును సృష్టి ఆరంభముననున్నట్టే నిలిచియున్నదే అని చెప్పుదురని మొదట మీరు తెలిసికొనవలెను.*

*ఏలయనగా పూర్వమునుండి ఆకాశము ఉండెననియు, నీళ్ళలో నుండియు నీళ్ళవలనను సమకూర్చబడిన భూమియు, దేవుని వాక్యము వలన కలిగెననియు ఆ-...వారు బుద్ధిపూర్వకముగా మరతురు:*

*ఆ నీళ్ళవలన, అప్పుడున్న...లోకములు నీటివరదలో మునిగి, నశించెను:*

33 ఇప్పుడు మనము చూస్తున్నాము, ఈ అంశము ఎంతో తేలికగా తీసుకొనబడుటకుగల కారణమేదనగా, అంత్య దినములలో అపహాసకులు వచ్చి ఇటువంటి విషయాలను పలుకుతారని ప్రవక్త ఇక్కడ చెప్పాడు. చూశారా? అది ముందుగానే చెప్పబడినది, ప్రజలు ఈనాడు ప్రవర్తిస్తున్నట్లు వారు ప్రవర్తించడానికి కారణం అదేయైయున్నది. ఏమిటి, మీరు ఖచ్చితంగా దాని కొరకు ఎదురుచూస్తున్నారు, ఎందుకనగా బైబిలు గ్రంథము దానిని చెప్పినది. "అంత్య దినములలో వారు అహంకారులు, గర్వాంధులు, దేవుని కంటే సుఖానుభవమును ఎక్కువగా ప్రేమించువారు; అతిద్వేషులు, అపవాదకులు, అజితేంద్రియులు, సజ్జనద్వేషులు; పైకి భక్తి గలవారివలె ఉండియు, దాని శక్తిని ఆశ్రయించనివారు ఉందురు: ఇట్టివారికి విముఖుడవై యుండుము." సత్యముయొక్క అనుకరణ కొరకు మనం చూడగలమా? నిశ్చయంగా.

34 ఇశ్రాయేలు పిల్లలను విడిపించుటకు, మోషే ఐగుప్తులోనికి వెళ్ళినప్పుడు, నిర్ధారణ కొరకు అతని చేతిలో కేవలం ఒక కర్రతో, పరలోకపు దేవుణ్ణి అతని వెనుక కలిగియుండి, అతడు ఒక అద్భుతమును ప్రదర్శించాడు. మరియు అతడు చేసిన అదే కార్యమును చేయుచూ, అతని వెనుకే అనుకరణకర్తలు వచ్చారు. చూశారా? ఇప్పుడు, మొదట అతడు దానిని చేసిన తర్వాత, వారు రెండవదిగా వచ్చారు. తరువాత వారు వచ్చారు, ఎందుకనగా అతడు చేసినదానిని వారు నఖలు చేయుచున్నారు, అసలైనదానిని వారు అనుకరించుచున్నారు. దానిని మనము కనుగొంటాము.

మరియు ఇప్పుడు మీరు ఇట్లంటారు, "సరే, అది మోషే దినములలో కదా."

అయితే అంత్యదినములలో వారు మరలా వస్తారని అదే లేఖనము చెప్పుచున్నది. "యన్నే, యంబ్రేలు మోషేను ఎదిరించినట్లు, వీరును చెడిన మనస్సు కలిగి సత్యమును ఎదిరింతురు." చూశారా? అనుకరణలు, ప్రజలను నిరాశపరచుటకు అన్ని విధాలైన విషయాలు కలవు. మరియు పిదప ఒకవేళ...

35 జరగనైయున్న ఈ ఎత్తబడుటను, మరియు దేవుడు తన వాక్య వరుసలో కలిగియున్న దేనినైనా గాని, వారికి సాధ్యమైతే ఎల్లప్పుడూ దానిని నిరాశపరిచేది ఏదో ఒకటి ఉంటుంది. దానిని—దానిని—దానిని చేయడం సాతానుడి యొక్క ఉద్దేశ్యమైయున్నది.

36 ఇక్కడున్న సహోదరుడు చెప్పినట్లు, అక్కడ ఆ లాస్ వేగస్ కూటము నుండి వచ్చిన అతడు, ఇట్లు చెప్పాడు, "వాడు ఈ లోకాధికారియని, మరియు అక్కడే వాడి ప్రధాన కార్యాలయం ఉన్నదని సాతానుడు చెప్పాడు."

సాతానుడు ఈ లోకానికి దేవుడని నాకు తెలుసు. ఆకాశము క్రిందనున్న ప్రతి దేశము వాని చేత నియంత్రించబడుతుంది. ఖచ్చితంగా. ఈ లోకము సాతానుకు చెందియున్నది, అయితే యేసు దానిని స్వాధీనపరచుకుంటాడు. ఒక దినమున వాడు దానిని ఆయనకు ఇవ్వజూసాడు. మరియు ఆయన దానిని తృణీకరించాడు, కానీ, ఆయన ఇట్లన్నాడు...ఎందుకనగా రాబోవుచున్న కాలములలో ఆయన దానికి హక్కుదారుడు అవుతాడని ఆయనకు తెలియును.

37 "అపహాసకులు." మనం కొనసాగడానికి ముందు, ఆ ఒక్క మాట మీద కొద్ది క్షణాలు మనం తీసుకుందాం. అపహాసకులు!

టుసాన్ లో, దాదాపు రెండు వారాల క్రితం, నేను ఒక పత్రికను చదువుచున్నాను, అది ఇంగ్లాండు నుండి వచ్చిన ఒక ఆంగ్లేయుడు చేసిన ఒక ప్రకటన గూర్చియైయున్నది. అది పత్రిక ముఖ్యాంశాలలో ఉన్నది, అదేమిటనగా ప్రభువైన యేసు క్రీస్తు యొక్క సిలువ మరణము, పిలాతు మరియు యేసుకి మధ్య జరిగిన ఒక భూటకపు వ్యవహారమని, ఆయన కేవలం...తనను తాను ఏదో గొప్పగా చేసుకొనుటకు మాత్రమే వచ్చాడని ఉన్నది. మరియు అది తప్పని మనం వారికి నిరూపించుటకు ఏ మార్గము లేదు, ఎందుకనగా దేవుని కార్యాలన్నీ విశ్వాసము ద్వారానే పొందుకోవలసియున్నది. మనము దానిని నమ్మవలసియున్నది. ఇప్పుడు, దానిని ఎట్లు చేయగలరని వివరణ ఇవ్వడానికి అతడు ప్రయత్నించాడు.

38 ఇక్కడే కొద్ది కాలం క్రితం, ఆ గొప్ప దేశమైయున్న, లండన్ లో, లేదా ఇంగ్లాండులో జాన్ వెస్లీ మరియు చార్లెస్, మరియు ఆరంభకాలంలోని ఆ గొప్ప బోధకులలో అనేకులు, స్పర్జన్ మరియు మొదలగువారు, ఆ సంత వీధుల్లో మరియు అక్కడ ప్రతి చోట సువార్తను ప్రకటించారు. వారు తమ దినమునకైన ఆ వర్తమానమును త్రోసివేసారు, మరియు ఈ రోజు వారెలాగున్నారో చూడండి.

సహోదరుడు విలియమ్స్ మరియు ఆ మొదలైనవారు ఈ రాత్రి అక్కడే ఉన్నారు. ప్రపంచములోనే అత్యంత దిగజారిన దేశములలో అది ఒకటైయున్నది. ప్రపంచమంతటికీ నేను వెళ్ళాను, కానీ ఇంగ్లాండంత అక్రమమైన దేనిని నేనెరుగను. అది...బిల్లీ గ్రాహమ్ కూడా అదే విషయాన్ని చెప్పాడు. అంతెందుకు, అతడు పార్కులలో నుండి తన భార్యను ఎన్నుకోవలసివచ్చెను. పార్కులలో,

బాహాటంగా, స్త్రీ పురుషుల మధ్య ఆ——ఆ——ఆ కార్యములు జరుగుచుండెను. నేను అక్కడ ఉండినప్పుడు, ఇంగ్లాండు దేశములో జరుగుచున్న వాటికంటే ఒక వ్యక్తియొక్క హృదయమును బ్రద్దలు చేసే దేనిని నేను ఎన్నడూ చూడలేదు; మరది అవకాశమును కలిగియుండి, మరియు, ఒకసారి, ప్రపంచాన్ని సంస్కరణలోనికి నడిపించినది. కేవలం అది ఎలా పతనమవ్వగలదు అనుదానిని చూపించుచున్నది.

39 అయితే, మీరు చూడండి, దానిని కలుగజేసేది ఏమిటంటే, అప్పుడు బయలువెళ్ళిన ఆ వర్తమానము, ఆ ఆంగ్లేయులు నేటికీ అదే వర్తమనమును పట్టుకొనియుండుటకు ప్రయత్నించుచున్నారు. అది ఈ దినమునకు పనిచేయదు. అది పని చేయదు. ఏ విధంగా...

40 ఒకవేళ మోషే వచ్చి, నోవహు వర్తమానమును, తీసుకొనివచ్చి, "మనం ఒక ఓడను కట్టి మరియు నైలు నదిలో తేలుతూ వెళ్దాము" అని చెప్పినయెడల ఏమౌతుంది? అది పని చేసియుండేది కాదు. మరియు ఆ విధంగానే యేసుయొక్క వర్తమానము మోషే కాలంలో ఎన్నడూ పని చేసియుండేది కాదు. మరియు అలాగే వెస్లీయొక్క వర్తమానము లూథర్ కాలంలో పని చేయదు; లేదా లూథర్ యొక్క వెస్-...వర్తమానము, కూడా అంతే.

మరియు ఈనాడు, మనయొక్క, చివరి గొప్ప సంస్కరణ పెంతెకొస్తైయున్నది. మరియు ఈనాడు మనం దానినుండి కదిలిపోవుచున్నాము. మరియు పెంతెకొస్తు వర్తమానము దీనితో కలవదు, ఎందుకనగా ఇది మరొక దినమైయున్నది. అదంతయు దేవుని యొక్క వాక్యమే, అయితే అది కట్టబడుచున్నది. పాదములవలె, చేతులవలె, పైకి వచ్చుచున్నది, అది ఎత్తబడుట కొరకు ఒక వధువును రూపించుచున్నది. చూశారా? ఆ వెనుకనున్న ఆ——ఆ ప్రజలను వారి స్థానమునుండి తీసివేయకండి; వారు వారియొక్క వర్తమానమునకు తగినట్టు జీవించారు. వధువులో ఉండియున్న వారందరూ, ముందుకు వస్తారు.

సరిగ్గా జీవము ఒక గోధుమయొక్క కాండముగుండా వచ్చుచున్నట్లేయున్నది. అది ఆ గోధుమను, ఆ పొట్టును విడిచిపెడుతుంది, కాని ఆ గోధుమ భూమిలో పడిన ఆ గోధుమ గింజవలె దానినది రూపించుకుంటుంది.

41 ఒక జర్మను వ్యక్తి విమర్శనాత్మకంగా వ్రాసిన ఒక పుస్తకాన్ని, ఈ మధ్యనే ఇక్కడ, నేను చదువుచున్నాను. అతడు ఇలా వ్రాసాడు, "ప్రపంచంలో ఉన్న మూఢభక్తి గల వారందరిలోకల్లా——వారందరిలో, విలియమ్ బ్రెన్హామే అగ్రస్థానంలో నిలుస్తాడు." అతడు ఇంకా ఇలా వ్రాసాడు, "ఏమిటీ, అతడు కేవలం ఒక... అతడొక——అతడొక గారడి చేయువాడు. అతడు ఈ కార్యాలను చేస్తాడు." చూడండి, ఆ మనుష్యుడు, ఎరుగకయున్నాడు.

42 మరియు, పిదప, ఆ వ్యక్తి ఒక విమర్శకుడైయున్నాడు. అతడు కనీసం దేవుడిని నమ్మడు. అతడు ఇలా వ్రాసాడు, "అంధకార యుగములలో కూర్చొని, తన పొట్టకు ఎదురుగా చేతులు ముడుచుకొని, మరియు క్రైస్తవుల గుంపును చూసి నవ్వే ఒక దేవుడు; తల్లులైయున్నవారిని, మరియు తన స్వంత శిష్యులై ఉండవలసినవారిని; చిన్నపిల్లలు మరియు అట్టివారిని గల తల్లులను, మరియు

వారిని సింహాలచేత తినివేయబడనిచ్చాడు; మరియు అసలు కనీసం ఏమియు చేయలేదు.” శరీరసంబంధమైన మనస్సు, విద్య మరియు అట్టి కార్యములు, ఎక్కడ ఆ దర్శనమును పట్టుకోలేకపోవుచున్నవో మీరు చూస్తున్నారా?

43 ఆ గోధుమ గింజ తప్పక భూమిలో పడవలసియుండెను. తిరిగి లేచుట కొరకు యేసు ఏ విధంగా పడవలసియున్నాడో, సరిగ్గా అదే విధంగా, పెంతెకొస్తు సంఘము పడవలసియున్నది. అది భూమిలోనికి, ఆ అంధకార యుగములలోనికి పోవలసియున్నది. ఏ గోధుమయైనా...భూమిలోనికి వెళ్ళే ఏ గింజయైనా, పైకి వచ్చుటకు, అది ఆ అంధకార కాలములో పడియుండవలసియున్నది.

అయితే అది మార్టిన్ లూథర్ కాలంలో మొలకెత్తడం ప్రారంభించినది. వెస్లీ గుండా పైకి వచ్చినది. ఇంకా పైకి పెంతెకొస్తులోనికి వచ్చినది. ఇప్పుడు లోపలికి, ఆ గింజలోనికి వెళ్ళుచున్నది. మరియు ఇప్పుడు వారు వెనుక విడిచిపెట్టిన ఆ సంఘశాఖ పద్ధతులు, అవి కాండములైయున్నవి, అంతే. ఆ సంఘశాఖ పద్ధతులు, అవి కాల్చివేయబడుటకైయున్నవి. అయితే ఆ ప్రతీ సంస్కరణలో నుండి వచ్చిన నిజమైన గోధుమ గింజ వధువులోనికి కొనిపోబడుతుంది. అదంతా కలిసి వధువు అవుతుంది.

44 ఇప్పుడు ఈ మధ్యనే, అక్కడ ఇంగ్లాండులో, కొందరు ప్రజలు, వారు సిలువ మరణము నాటికను వేసారు, ఆ పొడవాటి...పిల్లలు పొడవాటి వెంట్రుకలు మరియు అట్టివాటితో ఉండి, మరియు అరుస్తూ ఉన్నారు, యేసును “డాడి-ఓ” అని పిలుస్తూ మరియు అటువంటివి చేశారు. అటువంటి ఒక చెత్త!

45 ఇప్పుడు మీరు ఇట్లంటారు, “అది ఇంగ్లాండులోని, లండనులో కదా.”

ఇక్కడే అమెరికాలో, గత వారం వార్తాపత్రికలో ఏమి వచ్చిందో గమనించండి. ఒక మంచి పాఠశాల నుండి వచ్చిన, డాక్టర్ ఆఫ్ డివినిటీ డిగ్రీ కలిగియున్న ఒక గొప్ప వ్యక్తి, ఆ——ఆ సిలువ మరణమనేది ఒక భూటకం అని చెప్పాడు. ఇట్లన్నాడు, “యేసు కేవలం తనను తాను ఆ విధంగా చేసుకొనుటకు ప్రయత్నించాడు, ఆయన ఈ పుత్రదాత వృక్షపు చిరకను త్రాగాడు.”

మరియు ఎక్కడైతే దాని గూర్చి చెప్పబడినదో, ఆ ఆదికాండములో మనం దానిని కనుగొంటాము. అది ఒక గంజాయి మొక్కవంటిది లేదా అటువంటి ఒక మొక్కయైయున్నది. అక్కడ ఆ తూర్పు దేశాలలో అది కనుగొనబడుతుంది. మరియు మీరు దానిని త్రాగితే, అది మీకు నిద్రను కలుగజేస్తుంది. బహుశా... మరియు ఒకేసారి రెండు మూడు రోజుల వరకు, మీరు చనిపోయినవారివలె ఉంటారు, కుప్పకూలిపోయి మరియు అంతా ఆ విధంగా ఉంటారు.

46 అతడు ఇట్లన్నాడు, “వారు ఆయనకు చేదును మరియు చిరకను ఇచ్చినప్పుడు, అది ఒక పుత్రదాత మొక్కే అయ్యుంటుంది. మరియు వారు అట్లు చేసినప్పుడు, వారు దానిని ఆయనకు ఇచ్చారు, మరియు ఆయన మరణించినట్లు ఆయన కుప్పకూలిపోయాడు. వారు ఆయనను సమాధిలో పెట్టారు, మరియు వారు ఆయనను అక్కడ పరుండబెట్టారు. రెండు లేదా మూడు రోజుల తరువాత, తిరిగి వెళ్ళారు, నిశ్చయంగా, అప్పుడు ఆయన మరలా మేల్కొని, మంచిగానే ఉన్నాడు.” ఇంకా ఇలా చెప్పాడు, “ఆయన ఇండియాకు వెళ్ళి మరియు ఒక చోట,

సాధారణమైన మరణాన్ని పొందాడు, భూటకంగా ఒక మతాన్ని కల్పించుటకు ప్రయత్నించాడు."

మొదటిగా, ఆ విమర్శకుడు, ప్రజలతో సమస్యేమిటి? చూడండి, మనము జీవించుచున్న ఈ దినములోనే ఇట్లున్నది, అపహాసకులు, చూడండి, ఇది ప్రవచనమును నెరవేర్చు దినమైయున్నది.

47 ప్రతీ కాలమునకు దేవుడు తన వాక్యమును కేటాయించాడు, మరియు వాటిలో ప్రతీ కాలము దానిని ప్రత్యక్షపరచవలసియున్నది. మరియు ఆ వాక్యమును నెరవేర్చుటకు, ఆ కాలమునకు మనుష్యులను కూడా ఆయన ముందుగా నిర్ణయించాడు. ఆయన తన వాక్యమును కేటాయించిన ప్రతీసారి, ఆయన దాని కొరకు ఒక మనుష్యుడిని కేటాయించాడు. మోషే కాలమును ఆయన కేటాయించినప్పుడు, ఆయన దాని కొరకు మోషేను కేటాయించాడు. ఆయన దేవుని కుమారుడు జన్మించుటకు కాలమును కేటాయించినప్పుడు, ఆయన దానికొరకు అతడిని కేటాయించాడు. ప్రతీ కాలంలో, బైబిలు గ్రంథము చెప్పినట్లు, ఆయన ముందుగా నిర్ణయించబడిన, తన మనుష్యుడిని కేటాయించాడు. ఏదియు---

48 దేవుడు అనంతుడు, సర్వశక్తిమంతుడు, సర్వాధికారము గలవాడు, సర్వము వ్యాపించినవాడు, సర్వజ్ఞాని యైనట్లయితే, ఇంకేమిటి, ప్రారంభము నుండియే ఆయనకు అన్ని విషయాలు తెలుసు. కావున, ఆయన ఎరిగియున్నాడు. ఏదియు క్రమము తప్పియుండలేదు. కేవలం మనమే అది అట్లుందని అనుకుంటాము. ప్రతీది సరిగ్గా జరుగుచున్నది. ఆయన వాక్యములోనికి చూసి మరియు ఆయన ఏమి చేయుచున్నాడో చూడండి, అప్పుడు మనకొక అవగాహన వస్తుంది.

49 ఇప్పుడు, కేవలం ఆలోచించండి. మొదటిగా, ఆ సేవకుడు దీనిని ఆలోచించియుంటే బాగుండేది, వారు ఆ చిరకను మరియు ఆ చేదును ఆయన నోటిలో పెట్టినప్పుడు, ఆయన దానిని బయటికి ఊసివేసాడు. మొదటిగా, అసలు ఆయన దానిని తీసుకోనేలేదు. చూశారా? కేవలం అపహాసకులు లేచుట! ఇంకొక విషయం, ఈ నజరేయుడైన యేసు, ఈయన యొక్క జీవితం పాతనిబంధనలోని ప్రతి ప్రవచనానికి ఎలా సరిపోయినది? అది ఆ విధంగా ఎట్లు జరుగగలదు? అది దేవునిచేత నిర్ణయించబడకుండా అది ఆ విధంగా జరిగియుండేది కాదు. పాత నిబంధనలోని ప్రతీ ప్రవచనానికి ఆయన జీవితం సరిపోయినది. మరొక విషయం, ఆయన అట్లు కన్పించేలా ఆ శిష్యులు నాటకమాడినయెడల, ఎందుకని వారిలో ప్రతీ ఒక్కరూ హతసాక్షులుగా చనిపోయారు? మరియు అపొస్తలుడైన పేతురు కూడా ఇట్లు చెప్పాడు, "తల క్రిందులుగా నా తలను పెట్టండి. ఆయన వలె మరణించుటకు నేను అర్హుడను కాను." వారు అంద్రెయను తీసుకొని మరియు అతణ్ణి వికర్ణాకారముగా ఎట్లు సిలువ వేసారు కదా. వారు, ప్రతీ ఒక్కరూ, తమ స్వంత రక్తములో వారి సాక్ష్యమును ముద్రించారు. వారు ఆయనను నమ్మారు మరియు ఆయనను ప్రేమించారు, మరియు ఆయన కొరకు వారి ప్రాణాలను అర్పించారు. ఆయన ఒక మోసగాడైతే, వారు అసలు దానిని ఎలా చేసియుండేవారు? చూశారా? ఆత్మ సంబంధమైన అనువర్తనం, ప్రజలకు అది అర్థం కాదు.

50 ఇక్కడ కొద్ది కాలం క్రితమే, ఒక గొప్ప వ్యక్తి ఇక్కడ ఉన్నాడు, ఎవరో ఒక పెద్ద రబ్బీ, ఇలా వ్రాసాడు, "మోషే, ఎర్ర సముద్రము గుండా వెళ్ళుచున్నప్పుడు," ఇలా వ్రాసాడు, "అది వాస్తవంగా నీళ్ళు కాదు. నీళ్ళు అసలు ఎన్నడూ గోడల వలె నిలవలేదు." ఇలా వ్రాసాడు, "అదేమిటంటే, ఆ మృత సముద్రము యొక్క ఆవలి వైపున, అక్కడ రెల్లు గడ్డిమొక్కలు ఉండియున్నవి. మరియు ఆ నీటి రెల్లుల గుండా, నీటిలోని రెల్లు మొక్కల గుండా అతడు దాటి వెళ్ళాడు. అక్కడ అసలు నీళ్ళు లెనే లేవు. కేవలం రెల్లు మొక్కల కుప్ప, వారు దాటినది——ఒక సముద్రమువలెనున్న రెల్లు మొక్కలను మాత్రమే." మరియు అనేకమంది దైవజనులు దానిని నమ్ముతారు, మరియు వారు, దానిని అంగీకరిస్తారు.

51 ఇక్కడ కొద్ది కాలం క్రితమే, ఈ మొదటి వ్యోమగామి పైకి వెళ్ళినప్పుడు, అతడు తిరిగి వచ్చాడు, మరియు దేవుడు అనేటటువంటిది ఏదియు అతడు చూడలేదు. అది సేవకులను కూడా త్రిప్పివేసినది. సరిగ్గా అక్కడ పైన ఎక్కడో, ఒక నూటాయాభై మైళ్ళ ఎత్తులో దేవుడు నివసిస్తున్నాడని వారు అనుకున్నారు.

52 ఎందుకని, అయ్యో, విద్య మరియు ఈ లోక జ్ఞానము సంఘమును ఏ విధంగా ఒక కలుపుమొక్కల గుంపుగా మార్చివేసినవో కదా! ఆ-‐-విద్య మరియు విద్యా వ్యవస్థ, విజ్ఞాన శాస్రము మరియు నాగరికత, దయ్యపు సంబంధమైనవి. అది దయ్యపు నాగరికతయైయున్నది. బైబిలు అట్లు చెప్పినది.

మరియు వచ్చుచున్న మన నాగరికతకు ఈ నాగరికతతో అసలు, ఎటువంటి సంబంధమూ ఉండదు. అది అసలు, దీనికి సంబంధించినది కానే కాదు. మనము కలిగియున్న ఈ నాగరికతలోనికి మరియు ఈ విజ్ఞాన సంబంధమైన ప్రపంచములోనికి, ఒక భిన్నమైన నాగరికత వస్తుంది. మనము ఎక్కువ విజ్ఞానము, విజ్ఞాన సంబంధముగా మారుచున్నాకొద్దీ, మనము మృత సంబంధమైన కార్యాలలోనికి, అనగా చంపడానికి ఉచ్చులు, మరియు ప్రతివిధమైన వాటిలోనికి వెళ్తాము. ఆ క్రొత్త నాగరికతలో, ఏ మరణము, ఏ వ్యాధి, దుఃఖము, లేదా ఎటువంటి బాధ ఉండదు. చూశారా? అక్కడ అటువంటివేమియు ఉండవు. కావున ఈ నాగరికత నశింపజేయబడవలసి యున్నది, ఎందుకనగా ఇది దయ్యపు సంబంధమైనది.

53 ఆదికాండము 4 లో, కయీను ప్రజలు నాగరికతను ప్రారంభించారని, మనము కనుగొంటాము, నగరాలు మరియు పట్టణాలు, మరియు మొదలగువాటిని నిర్మిస్తూ, మరియు సంగీత వాయిద్యాలు తయారు చేస్తూ, మరియు విజ్ఞానశాస్త్రమును ప్రారంభించారు. మరియు ప్రజలు భక్తి గలవారైనప్పటికీ, దేవుని నుండి చాలా దూరమైపోయారు. అయితే షేతు ప్రజలు వచ్చినప్పుడు మాత్రం, వారు ప్రభువు నామమున, ప్రార్థన చేయుటను ప్రారంభించుచు వచ్చారు.

ఆహ్, కుయుక్తి గల వానిని గూర్చి మాట్లాడండి!

54 ఒక సంఘమును గూర్చి ఏదో ఒకటి చెప్పి, ఎవరి మనోభావాలనో గాయపరచడానికి నేనిక్కడ లేను. మరియు మీరిక్కడ ఉండి, ఈ సంఘానికి చెందినవారైతే, మీ భావాలను గాయపరచుటకు నేను దీనిని చెప్పడంలేదు; ఎందుకనగా ఇతర సంఘములలో ఉన్నంత మంచి ప్రజలే, ఇక్కడను ఉన్నారు.

అయితే క్యాథలిక్ సంఘము చేసిన ఒక ప్రకటనను, గడచిన వారము ష్రీవ్ పోర్ట్ లో నేను చదువుచున్నాను.

మరియు ఇప్పుడు వారందరు ఒక గొప్ప సంఘ సమైఖ్యలోనికి, మరియు అటువంటి దానిలోనికి కూడివచ్చుటను మనము చూస్తున్నాము, వారేమి చేస్తారని బైబిలు చెప్పినదో సరిగ్గా దానిని నెరవేర్చుచున్నారు. ఖచ్చితంగా దానినే చేయుచున్నారు.

55 ఇప్పుడు వారు ఇట్లు చెప్పడాన్ని మనం కనుగొంటాము, "అంతెందుకు, ఆ బైబిలు..." కొంతమంది ప్రొటెస్టంట్లు ఆ బైబిలు గ్రంథమునకు కట్టుబడి ఉండగోరుచున్నారు. "ఎందుకు," ఇట్లన్నారు, "బైబిలు కేవలం ఒక పుస్తకం తప్ప మరేమి కాదు, సంఘము యొక్క చరిత్రయైయున్నది, మరియు సుమారు రెండువందల యాభై సంవత్సరాల క్రితం వరకు వారు దానిని సాహిత్యంలో వ్రాయనేలేదు. విషయం ఎల్లప్పుడూ సంఘమేయైయున్నది." "అది సంఘమే, అది బైబిలు గ్రంథము కాదు, మరియు బైబిలు గ్రంథము కేవలం సంఘము ఏమి చేసిందో దానియొక్క చరిత్రయైయున్నది," అని అన్నారు. అది ఎటువంటి ఒక కుయుక్తిగల అబద్ధము! అంతెందుకు, మూడువేల సంవత్సరాలుగా మనము బైబిలు గ్రంథమును కలిగియున్నాము. క్రీస్తు యొక్క రాకడకు ముందు వందల కొలది, వందల కొలది సంవత్సరాల క్రితమే పాత నిబంధన లేఖనమందు వ్రాయబడియున్నది. కేవలం దయ్యముయొక్క కుయుక్తి గల విషయం!

56 మరియు బైబిలు గ్రంథమును ఇంతగా ఎగతాళి చేయుచు మరియు అపహసించుచు, మరియు దానిని త్రోసివేయుటకు ప్రయత్నిస్తున్న, ఈ దినములో, దేవుడు సంఘమును ఏదో ఒకదాని ద్వారా తీర్పు తీర్చవలసియున్నాడని మనము కనుగొంటాము. ఆయన న్యాయవంతుడైయుండి...

కేవలం ఇరవై మైళ్ళ వేగంతో వెళ్ళుటకు మాత్రమే నాకు అనుమతి కలదని నాకు తెలియజేయుటకు ఏదైనా అక్కడ ఉంటేనే తప్ప, ఇరవై మైళ్ళ వేగ పరిమితిలో నేను గంటకు ముప్పై మైళ్ళ వేగంతో వెళ్తున్నానని చెప్పి, వారు వీధిలోనికి వచ్చి నన్ను అరెస్టు చేయలేరు. అది అక్కడ ఉండవలసియున్నది.

మరియు ఏదో ఒక రోజు, దేవుడు సంఘమునకు తీర్పు తీర్చబోవుచున్నాడు, ప్రజలకు తీర్పు తీర్చబోవుచున్నాడు. మనము దానిని ఎరిగియున్నాము. ఒక తీర్పు జరుగనైయున్నది. కావున ఆయన క్యాథలిక్ సంఘము ద్వారా దానికి తీర్పు తీర్చబోవుచున్నయెడల, ఏ క్యాథలిక్ సంఘము ద్వారా తీర్పు తీర్చుతాడు? ఆయన మెథడిస్టు సంఘము ద్వారా దానికి తీర్పు తీర్చబోవుచున్నయెడల, బాప్టిస్టు సంఘము నశించినట్లే. ఆయన ఏకత్వమువారి ద్వారా దానికి తీర్పు తీర్చితే, ద్విత్వమువారు నశించినట్లే. చూశారా? ఆయన దానికి దేని ద్వారా తీర్పు తీర్చబోవుచున్నాడు? ఆయన క్రీస్తు ద్వారా దానికి తీర్పు తీర్చుతాడని ఆయన చెప్పాడు, మరియు క్రీస్తు వాక్యమైయున్నాడు. కావున దేవుడు తీర్పు తీర్చేది, దేవునియొక్క వాక్యము ద్వారాయైయున్నది. "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, మరియు వాక్యము దేవుడైయుండెను. మరియు ఆ వాక్యము శరీరధారియై మన మధ్య నివసించెను. నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటే రీతీగా ఉన్నాడు." చూశారా? కావున, ఆయన తన వాక్యము ద్వారా దానికి తీర్పు తీర్చుతాడు.

57 మరియు ఇప్పుడు ఈ దినమున, వారు బైబిలు గ్రంథమును త్రోసివేయుటకు ప్రయత్నించుచుండగా మనము దీనిని కనుగొంటాము ("సంఘమును అంగీకరించండి!" మరి బైబిల్ గ్రంథము: అది అవసరం లేదు. "సంఘమే!") తద్వారా వారు ఏదో ఒక విధమైన సిద్ధాంతమును లేదా మరి దేనినైనా కల్పించుకొని, మరియు దాని ప్రకారంగా కొనసాగుటకు అట్లు చేస్తున్నారు.

58 సరి, ఈ మధ్యనే ఒక రాత్రి నేను ష్రీవ్ పోర్టు లో మాట్లాడుచుంటిని. ప్రభురాత్రి భోజనమందు, వారు ఆ—ఆ బలి గొఱ్ఱెపిల్లను చంపినప్పుడు, "పూర్తిగా ఆ ఏడు దినములయందు, పులిసినదేదియు వారి మధ్య," ఉండకూడదు, పులిసినదేది ఉండకూడదు, పులిసిన రొట్టె ఉండకూడదు. ప్రతీది పులియనిదై ఉండవలసియున్నది. మనమిక్కడ పుస్తకములో కలిగియున్న ఏడు సంఘకాలములను అది సూచించినది, మరియు అక్కడ పులిసినదేదియు లేదు. ఏమిటి? దానితో ఏదో కలపబడుటయై యున్నది. మరి మనము మతాచారమును మరియు సంఘశాఖను, ఇంకా ప్రతిదానిని, వాక్యముతో కలుపుతాము, మరియు ఇంకనూ దానిని వాక్యము అని చెప్పుటకు ప్రయత్నిస్తాము. "పూర్తిగా ఏడు దినములయందు, పులిసినదేదియు ఉండకూడదు."

59 మరియు కనీసం ఈ రోజు తినినదానిని కూడా, దానిని రేపటివరకు ఉంచడానికి ప్రయత్నించవద్దు. "తెల్లవారకమునుపే, దానిని అగ్నితో కాల్చివేయుము," ఏలయనగా ఒక నూతన వర్తమానము, మరియు ఒక నూతన కార్యము వచ్చుచున్నది. చూడండి, దానిని ఉంచుకోవడానికి ప్రయత్నము చేయుట, అయితే సంఘముయొక్క వైఖరి అదేయైయున్నది. ఒక ఉజ్జీవం బయలు వెళ్తుంది, మరియు మొదటి విషయమేమిటో మీకు తెలుసా, దాదాపు మూడు సంవత్సరాలలోనే, వారు దానినొక సంస్థగా తయారు చేస్తారు. ఒక సంఘశాఖ, ఒక మతసంస్థ ప్రారంభమౌతుంది.

అయితే మీరు గమనించారా? ఇప్పటికి ఇది ఇరవై సంవత్సరాలుగా విస్తరించుచున్నది, మరియు ఏ సంస్థయు పుట్టలేదు. మరియు ఎన్నడూ సంస్థగా అవ్వదు. ఇది ముగింపైయున్నది. గోధుమ తిరిగి మరలా గోధుమగా వచ్చినది. గోధుమ తిరిగి మరలా దాని గింజ స్థానానికి వచ్చినది. తొక్క దాని నుండి తొలిగిపోయినది. మరియు పరిపక్వము చెందుటకు, గోధుమ కుమారుని యొక్క సన్నిధిలో పడియుండవలసియున్నది.

60 ఈ మధ్యనే, తూర్పుతీరాన్న, అది, ఆ అతిపెద్ద విద్యుత్ వైఫల్యము, ఒక వింతైన కార్యముగా లేదా? వారు దానిని అర్థం చేసుకోలేకపోయారు. గడిచిన వారంలో, టెక్సాస్ అంధకారమైపోయినది. వారికి అది అర్థం కాలేదు. అది ఒక సూచన అని మీరు గ్రహించుటలేదా? దేశాలు బ్రద్దలగుచున్నవని మీకు తెలియదా? ఇశ్రాయేలు దాని స్వదేశములో ఉన్నది. మరియు మనము అంతమున ఉన్నామని ఈ సూచనలు సూచించుచున్నవి. అది అంధకారమగుచున్న అదే సమయము, అది ప్రవక్త చెప్పిన ఒక సూచన అని మీకు తెలియడంలేదా? అవును. "అయితే అస్తమయకాలమున వెలుతురు కలుగును," ఇప్పుడున్నట్టుగా ఈ అంధకారమవ్వడం మరియు అటువంటివి జరుగుచున్నప్పుడు, అస్తమయకాలమున ఒక వెలుగు కలుగునని చెప్పబడినదని మీకు తెలియడంలేదా.

61 అది అసలు ఎలా అంధకారమైపోయినదో చూడండి. సరిగ్గా అంతక్రితమే పోప్ ఇక్కడికి వచ్చాడు.

గుర్తున్నదా, ఆలయం వద్ద, ఎప్పుడైతే ఆ---మీకు టేపులు వచ్చియున్నవి. మీరందరూ వాటిని తీసుకున్నారని, నేను అనుకొనుచున్నాను. అక్కడ ఆ దినమున ఆలయంలో, సరిగ్గా ఆ సంఘకాలములు, ఎక్కడ ఉండుననియు మరియు అవి ఎట్లుండుననియు ప్రభువు ఎలా చూపించాడో కదా! నేను అక్కడ బోర్డు మీద వాటిని గీసాను, అవి మీరిక్కడ పుస్తకములో గీయబడియుండుటను చూస్తున్నట్టి ఆ సంఘకాలములైయున్నవి. మరియు ఆ పరిశుద్ధాత్మ ఒక పెద్ద అగ్నిస్తంభములో దిగి వచ్చి, మరియు మూడు లేదా నాలుగు వందల మంది కూర్చొని, దానిని చూస్తుండగా, నేరుగా అక్కడికి వెళ్ళి మరియు స్వయంగా తానే వాటిని ఆ గోడ మీద గీసియుండటం కాకపోతే మరేమిటి!

మరియు సరిగ్గా పోప్ అక్కడికి బయలుదేరుటకు సిద్ధపడగానే, ఏ విధంగానో చంద్రుడు అంధకారమయ్యాడు. మరియు వారు తీసినటువంటి ఆ ఫోటోలు సరిగ్గా ఇక్కడ వేదిక మీద గీయబడినవాటి వలెనే ఉన్నవి. ఇప్పుడు ఇక్కడ పదమూడున అతడు పర్యటించాడు, పదమూడు సంఖ్యగల దేశంలో, పదమూడు మెట్లు ఎక్కాడు, పదమూడు మందికి ప్రభురాత్రి భోజనమును ఇచ్చాడు, మరియు ప్రతిచోటా అంధకారమగుచున్నది. మనము ఎక్కడ ఉన్నామో మీరు చూడటంలేదా? మనము అంత్య కాలములో ఉన్నాము.

62 "అంత్య దినమున అపహాసకులు లేచి, ఇట్లు చెప్పుదురు, 'మన పితరులు నిద్రించినది మొదలుకొని కాలములో, అప్పుడున్నదాని కంటే వ్యత్యాసమేమియు లేదు.'"

అయితే ఈ సంగతులు జరుగడం మొదలగుటను మీరు చూసినప్పుడు, మీ తల ఎత్తుకొనుడి, సిద్ధపడండి. ఏ సమయంలోనైనా ఏదో ఒకటి జరుగవచ్చును, క్రీస్తు తన సంఘము కొరకు రావచ్చును.

63 ఇప్పుడు, వారు దానిని నమ్మరు, ఎందుకనగా అది ఒక---అది ఒక--- వారు, వారు----లేఖనాలను నెరవేర్చుచున్నది వారేనని వారు గ్రహించరు. ఈ సంగతులను చేయుచూ మరియు ఇట్టి మాటలు పలుకుతూ, వారు లేఖనాలను నెరవేర్చుచున్నారని, ప్రజలు నిజంగా గ్రహించడంలేదు.

ఆయనను అపహసించి మరియు ఎగతాళి చేసినట్టి, ప్రధాన యాజకుడైన, ఆ కయప, మరియు ఆ దినమున ఉన్నటువంటి ఆ మిగతా యాజకులందరు, "నా దేవా, నీవు నన్నేల చేయి విడనాడితివి?" అని వారు ఎవరి గూర్చియైతే పాడుతున్నారో అది అదే దేవుడని వారు కొంచెమైనా ఎరిగియుండలేదు. ఆ 22వ కీర్తన, "వారు నా చేతులను నా పాదములను పొడిచియున్నారు." ఆలయంలో దానిని పాడుచుండగా, మరి ఆయన అక్కడ సిలువ మీద మరణించుచున్నాడు. వారే దానిని చేయుచున్నారని కొంచెమైనా వారెరుగరు. చివరికి యేసు కూడా ఇట్లు ప్రార్థించాడు, "తండ్రీ, వీరిని క్షమించుము. వీరేమి చేయుచున్నారో వీరెరుగరు." ఎందుకనగా, వారు గ్రుడ్డివారిగా ఉంటారని, లేఖముల ద్వారా, ముందుగానే చెప్పబడినది.

64 అదే విధంగా, అంత్య దినములలో క్రీస్తు బయట ఉండి లోపలికి వచ్చుటకు ప్రయత్నించుచుండగా ప్రొటెస్టంట్లు మరియు క్యాథలిక్కులు, లేఖనముల పట్ల గ్రుడ్డివారవుతారని ముందుగానే చెప్పబడినదని మీకు తెలుసా? “ఎందుకనగా నీవు ఇట్లు చెప్పుకొనుచున్నావు, ‘నేను ధనవంతుడను, నాకు ఏమియు కొదువలేదు,’ కానీ నీవు దౌర్భాగ్యుడవును, దిక్కుమాలిన వాడవును, దరిద్రుడవును, గ్రుడ్డివాడవును, దిగంబరుడవునై యున్నావని ఎరుగకయున్నావు,” ప్రకటన 3. విషయం అదేయైయున్నది, తిరిగి మరలా గ్రుడ్డితనములోనికి వెళ్ళుట, అసలు వారికది ఏమియు కానట్టుగా, దేవుని కార్యములను త్రొక్కివేయుచు వెళ్ళుచున్నారు, అపహసించుచు మరియు దానిని ఎగతాళి చేయుచున్నారు. బైబిల్ చెప్పినది అదేయైయున్నది.

65 అయితే, సంఘానికి, వధువుకు, ఎత్తబడుట అనేది ఆమెకు ఒక ప్రత్యక్షతయై యున్నది. అది ఆమెకు బయలుపరచబడినది. అది, ఆ ప్రత్యక్షత, క్రీస్తు యొక్క నిజమైన వధువు ఎత్తబడుట యొక్క ఆ ప్రత్యక్షత కొరకు వేచియుంటుంది.

66 ఇప్పుడు, అది ఒక ప్రత్యక్షతయైయున్నది, ఏలయనగా ప్రత్యక్షత విశ్వాసమైయున్నది. అది విశ్వాసమైయ్యుండకుండా మీరు ఒక ప్రత్యక్షతను కలిగియుండలేరు. విశ్వాసము ఒక ప్రత్యక్షతయైయున్నది, ఎందుకనగా అది మీకు బయలుపరచబడిన ఒక కార్యమైయున్నది. విశ్వాసము ఒక ప్రత్యక్షతయైయున్నది. అబ్రాహాముకు బయలుపరచబడినట్లే, విశ్వాసమనేది మీకు బయలుపరచబడిన ఒక కార్యమైయున్నది, అతడు తనకు బయలుపరచబడినదానికి వ్యతిరేకంగా ఉన్నదేదినైనా, అది కాదని చెప్పగలిగాడు. ఇప్పుడు, విశ్వాసము, విశ్వాసము అనగా అదేయైయున్నది, దేవుని యొక్క ప్రత్యక్షతయైయున్నది. సంఘము, అనగా ఆ సంపూర్ణ శరీరము ఒక ప్రత్యక్షత పైనే కట్టబడినది.

67 ఇక్కడ కొన్ని వారాల క్రితం, ఒక మంచి బాప్టిస్టు సేవకునితో నేను మాట్లాడుచున్నాను. అతడు నాతో చర్చించుటకు వచ్చాడు. అతడు ఇట్లన్నాడు, “ఒక వ్యక్తిగా నేను నిన్ను ఇష్టపడతాను, కానీ,” ఇంకా ఇట్లన్నాడు, “నీవంతా కలగలుపైయున్నావు.”

నేను ఇట్లన్నాను, “అలాగైతే, నేను సరిచేయబడునట్లు నాకు సహాయము చేయమని నేను నిన్ను వేడుకుంటున్నాను,” (అతడు-_-_-) “లేఖనము ద్వారా సహాయం చేయుము.”

అతడు ఇట్లన్నాడు, “సహోదరుడా బ్రెన్హామ్, ప్రతీ వాక్యము వెంబడి వాక్యం వెంబడి వాక్యము, సరిగ్గా గ్రీకుదానితో మరియు అటువంటి వాటితో సరిపోల్చబడితేనే తప్ప, మనము ఎన్నడూ విషయాలను సరిచేసుకోలేము.”

68 నేను ఇట్లన్నాను, “ఓ, అయ్యా, నీకు అంతకంటే బాగా తెలుసు.” నేను ఇట్లు చెప్పాను, “అప్పుడెప్పుడో, క్రీస్తు యొక్క మరణం తర్వాత మూడువందల సంవత్సరాలకి జరిగిన, నైసియా సభలో కూడా, ఏ గ్రీకు పండితుడు సరి అని వారింకనూ వాదించుకుంటున్నారు. నీవు తెలుసుకోగలవు. అది, ఆ పూర్తి కార్యము ఒక ప్రత్యక్షతయైయున్నది. అది ప్రత్య-_-_-_”

అతడు ఇట్లన్నాడు, “నేను ప్రత్యక్షతను అంగీకరించలేను.”

నేను ఇట్లు చెప్పాను, “అలాగైతే నీవు క్రీస్తును ఎలా అంగీకరించగలవు?”

అతడు ఇట్లన్నాడు, "ఎందుకు, 'యేసు క్రీస్తునందు...విశ్వాసముంచువాడు, నిత్య జీవము గలవాడు,' అని బైబిలు చెప్పినది."

69 నేను ఇట్లన్నాను, "అది నిజమే. అయితే అతనికి దానిని బయలుపరచిన పరిశుద్ధాత్మయొక్క ప్రత్యక్షత ద్వారా తప్ప ఏ మనుష్యుడును యేసును క్రీస్తని చెప్పలేడు అని కూడా అది చెప్పుచున్నది." చూశారా? విషయం అదే, తిరిగి మరలా అక్కడికే రావాల్సియున్నది, విషయం తిరిగి నేరుగా ప్రత్యక్షత నొద్దకే వస్తుంది. అది బయలుపరచబడవలసి యున్నది, బైబిలు గ్రంథములో అట్లున్నది.

70 కయీను మరియు హేబెలు చదవడానికి ఒక బైబిలు గ్రంథమును కలిగిలేరు, అయితే ప్రత్యక్షతయైయున్న, విశ్వాసము ద్వారానే, హేబెలుకు అది బయలుపరచబడినది. కయీను కంటెను హేబెలు దేవునికి మరి శ్రేష్ఠమైన అర్పణను అర్పించాడు. మరి, అతడు నీతిమంతుడని దేవుడు సాక్ష్యమిచ్చాడు.

యేసును ఇక్కడ అడిగినప్పుడు, మత్తయి 16:17 మరియు 18. దానిని చదువుటకు మనకు సమయము లేదు, కాని మీరు దానిని వ్రాసుకొనగోరినయెడల వ్రాసుకోండి. ఆయన ఇట్లన్నాడు, "మనుష్యకుమారుడనైన నేను ఎవరినని జనులు చెప్పుకొనుచున్నారు?"

"వారిలో ఒకరు నీవు 'మోషే అనియు, ఏలీయా అనియు, లేదా అటువంటి ఒకడవు,' అని అన్నారు."

ఆయన ఇట్లన్నాడు, "నేను ఎవడనని మీరు చెప్పుచున్నారు?"

71 అందుకతడు ఇట్లన్నాడు, "నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు."

72 ఆయన ఇట్లు చెప్పాడు, "యోనా కుమారుడవైన, సీమోను, నీవు ధన్యుడవు, ఏలయనగా రక్తమాంసములు దీనిని నీకు బయలుపరచలేదు. పరలోకమందున్న నా తండ్రి దీనిని నీకు బయలుపరచెను. ఈ బండ మీద," దేవుడెవరు, యేసు ఎవరు అనే ఆత్మ సంబంధమైన ప్రత్యక్షత మీదయైయున్నది. మరియు ఆయన దేవునియొక్క ప్రత్యక్షతయైయున్నాడు, దేవుడు శరీరధారియై మరియు లోకానికి బయలుపరచుకున్నాడు.

"ఆయన లోకంలో ఉండియున్నాడు. లోకమును తనతో సమాధానపరచుకొనుచు, దేవుడు క్రీస్తులో ఉండియున్నాడు. దేవుడు ఏమైయున్నాడన్నది, ఒక మాంసయుక్తమైన శరీరములో బయలుపరచుచున్నాడు."

"నీవు దేవుని కుమారుడవైన, క్రీస్తువు, అభిషక్తుడవు."

73 ఆయన ఇట్లన్నాడు, "రక్త మాంసములు దీనిని నీకు ఎన్నడూ బయలుపరచలేదు, కానీ పరలోకమందున్న నా తండ్రి దీనిని నీకు బయలుపరచెను. ఈ బండ మీద నేను నా సంఘమును కట్టుదును, అనగా దాని కాలములో వాక్యము యొక్క ప్రత్యక్షత మీదయైయున్నది. నేను నా సంఘమును కట్టుదును, మరియు పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవు."

74 ప్రకటన గ్రంథము బైబిలు గ్రంథములోని చివరి గ్రంథమైయున్నది. అవిశ్వాసులకు అది ముద్రించబడియున్నది. అక్కడ, 22వ అధ్యాయంలో,

బైబిలు ఇట్లు చెప్తుంది, "దాని నుండి ఎవడైనను ఒక్క మాటనైనను తీసివేసినా, లేదా దానికి ఒక్క మాటను కలిపినా, నేను జీవ గ్రంథములో వానికి పాలులేకుండ చేయుదును." అలాగైతే, అది పూర్తిగా, విశ్వాసుల కొరకే ఇవ్వబడినదని మనము గ్రహించుచున్నాము. మరియు అది ప్రకటన గ్రంథమును తెరచి మరియు ఈ గ్రంథమంతటి యొక్క గ్రంథకర్త ఎవరన్నది బయలుపరచుతుంది. "ఆయన ఆల్ఫా మరియు ఒమేగా వలె గుర్తించబడవలసి యున్నాడు," ఆదికాండము నుండి ప్రకటన గ్రంథము వరకు, సరిగ్గా దానియందంతట, యేసు క్రీస్తు ఒక్కటే రీతిగా ఉన్నాడు. మరియు అక్కడ ఏడు ముద్రలతో ముద్రించబడియున్న, ఆయనను గూర్చిన తన యొక్క సంపూర్ణ మర్మమును, మరియు రానైయున్న తన సంఘకాలముల కొరకు ఆయన కలిగియున్న ప్రణాళికలను బయలుపరచుతుంది.

75 ఇప్పుడు, ఆ గ్రంథము వ్రాయబడినది, కానీ, గుర్తుంచుకోండి, అది ఏడు ముద్రలతో ముద్రించబడియున్నది. మరియు ఈ ఏడు ముద్రలు (ప్రకటన 10) భూమి మీద చివరి భూసంబంధమైన దూత ధ్వనించువరకు తెరువబడవు, ప్రకటన 10:7. చూశారా? "మరియు ఏడవ దూతయైన, చివరి దూత యొక్క వార్తమానము ధ్వనించుచున్న దినములలో, ఆ కాలములో దేవుని యొక్క మర్మము సమాప్తమగును." అది, మరి ఆ కాలములోనే మనము జీవించుచున్నాము.

76 మనము లవొదికయ కాలములో జీవిస్తున్నామని మనందరికీ తెలియును. దాని తర్వాత మరొక కాలము ఎన్నడూ ఉండదు. అది ఉండజాలదు. కావున, మనము లవొదికయ కాలములో జీవిస్తున్నాము. మరియు ఆ గ్రంథమును కలిగియున్న ఈ ఏడు ముద్రలు, ప్రజలకు ఒక మర్మమైయున్నది, ఆ దినమున అది తెరువబడవలసియున్నది. దానినే ఆయన వాగ్దానము చేశాడు. ఇప్పుడు, అది వాక్యమునకు వెలుపలిదైయ్యుండదు, ఎందుకనగా మీరు వాక్యమునకు కలుపలేరు లేదా వాక్యము నుండి తీసివేయలేరు. అది ఎల్లప్పుడూ వాక్యముగానే ఉండవలసియున్నది. అయితే ప్రత్యక్షత అనేది దానియొక్క సత్యమును, అదేమైయున్నది అనేదానిని బయలుపరచుటకైయున్నది, మిగతా లేఖనముతో అది సరిపోవునట్లు చేయుటకైయున్నది. మరియు పిదప అది సత్యమని దేవుడు నిర్ధారిస్తాడు. చూశారా?

77 దేవునికి ఎటువంటి అనువాదకుడు అవసరం లేదు. ఆయనే తన స్వంత అనువాదకుడు. ఆయన ఏమి జరుగునని చెప్పాడో ఆ కార్యములను సంభవింపజేయుట ద్వారా ఆయన తన స్వంత అనువాదమును ఇస్తాడు. ఎలాగంటే, ఆదిలో, ఆయన ఇట్లన్నాడు, "వెలుగు కలుగును గాక," మరియు వెలుగు కలిగినది. దానికి ఎటువంటి అనువాదము అవసరం లేదు. అది నిర్ధారించబడినది.

78 ఇప్పుడు, లేఖనములో, ఈ చివరి దినముకై ఆయన కొన్ని సంగతులను వాగ్దానం చేశాడు. ఏమిటి, అదిగో అవి జరుగుచున్నవి.

ఆ ప్రకారమే యేసు దేవుని కుమారుడైయున్నాడు. అతడిని పంపుతాడని ఆయన వాగ్దానం చేశాడు. ఆయన తన దినములలో ఇక్కడ భూమి మీద ఉండినప్పుడు, మరియు ప్రజలు ఆయనను నమ్మలేకపోయినప్పుడు, ఆయన ఇట్లన్నాడు, "లేఖనమును పరిశోధించండి, వాటియందు నిత్య జీవము కలదని

మీరు తలంచుచున్నారు, మరియు అవియే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి. నేను నా తండ్రి క్రియలను చేయనియెడల, నన్ను నమ్మకండి. అయితే మీరు నన్ను నమ్మలేనియెడల, నేను చేయు క్రియలను నమ్మండి, ఎందుకనగా నేను ఎవరన్నది అవి సాక్ష్యమిచ్చుచున్నవి."

79 సరి, పిదప, వెస్లీ కాలములో, అతడు చేసిన క్రియలే అతడెవరన్నది సాక్ష్యమిచ్చినవి.

లూథర్ కాలములో, ఆ సంస్కరణలో, ఏమిటి, నిశ్చయంగా, అతడెవరన్నది అది సాక్ష్యమిచ్చినది.

80 పెంతెకొస్తువారి దినములలో, వరములు తిరిగి పునరుద్ధరించబడుటలో, వరముల పునరుద్ధరణలో, భాషలలో మాట్లాడుట మరియు దయ్యములను వెళ్ళగొట్టుట, మరియు ఆ వరములు, ఏమిటి, అవి సాక్ష్యమిచ్చినవి. దాని విషయమై ఎటువంటి హాస్యమూ లేదు. ప్రజలు ఇట్లన్నారు, అది మొదటిసారి లేచినప్పుడు...పెంతెకొస్తు యొక్క చరిత్రను గూర్చిన పుస్తకాలను నేను చదివాను. వారు ఇట్లన్నారు, "అది ఎంతో కాలం ఉండదు. అది చల్లారిపోతుంది." అది ఇంకా మండుచూనేయున్నది. ఎందుకు? ఎందుకనగా మీరెన్నడూ దానిని ఆర్పజాలరు. అది అక్కడ ఉంటుందని దేవుడే చెప్పాడు. అది వాక్యము యొక్క ఆ భాగమైయున్నది, మరియు మీరెంతమాత్రము దానిని ఆర్పజాలరు.

మరియు పిదప వధువు బయటకు పిలువబడుచున్నప్పుడు, మీరు దానిని ఎలా ఆర్పగలరు? అది వాస్తవము చేయబడిన వాక్యముయొక్క నెరవేర్పుయొక్క బయలుపాటైయున్నది. మరియు మనము ఆ దినములో జీవిస్తున్నాము; దేవునికి స్తుతి కలుగును గాక; ఆయనను గూర్చిన మర్మము యొక్క ప్రత్యక్షత.

81 ఇప్పుడు, ఎత్తబడుట అనేది కేవలం...మనం మాట్లాడుకొనుచున్న ఈ ఎత్తబడుట, కేవలం వధువు కొరకేయైయున్నది. గుర్తుంచుకోండి, బైబిలు గ్రంథము ఇట్లు చెప్పినది, "మరియు ఆ వెయ్యి సంవత్సరములు గడుచువరకు కడమ మృతులు బ్రదుకలేదు." ఈ గొప్ప ఎత్తబడుట! స్నేహితులారా, ఒక ఎత్తబడుట అనేది లేనట్లైతే, మనము ఎక్కడ ఉన్నాము? మనము ఏమి చేస్తాము? మనము ఏ కాలంలో జీవిస్తున్నాము? మనము కలిగియున్న వాగ్దానం ఏమిటి? ఒక ఎత్తబడుట జరగనైయున్నది. అది జరుగునని బైబిలు గ్రంథము చెప్పుచున్నది. మరియు అది ఎన్నుకోబడినవారికి మాత్రమే జరుగుతుంది, ఎన్నుకోబడిన స్త్రీ, ఈ దినమున బయటకు లాగాబడిన, వధువుకు, ఆ సంఘముకు మాత్రమే జరుగుతుంది.

82 ఆ పద–...*సంఘము*, అనే ఆ పదానికి అర్థము, "బయటకు పిలువబడినది." మోషే ఒక దేశము నుండి ఒక దేశమును బయటకు పిలిచినట్లు, పరిశుద్ధాత్మ ఒక సంఘము నుండి ఒక వధువును బయటకు పిలుచుచున్నాడు; ఒక సంఘము నుండి ఒక సంఘము; ప్రతి సంఘశాఖ నుండి, అవయవములను పిలుచుచు, ఒక వధువును తయారు చేయుచున్నాడు, వధువు వృక్షము. అది వధువు వృక్షము అనే, ఆ——ఆ టేపులో ఉన్నది. ఒక వధువు బయటకు వచ్చే, పిలుపు, మరియు వారే...ఆ వధువు వృక్షము, లేదా, ఆ వధువే, ఎత్తబడుటలో ఉండబోవుచున్నది; అది, మాత్రమే, వధువు గాక మరేదియు కాదు, ఆది నుండి

దేవుని చేత ఎరుగబడి ఏర్పరచబడినవారే, తండ్రి యొక్క ఆత్మసంబంధమైన జన్యువులే ఉండబోవుచున్నారు.

నన్ను ఇక్కడ కేవలం ఒక్క నిముషం ఆగనివ్వండి. మరియు మిమ్మల్ని, మిమ్మల్ని ఎక్కువసేపు ఉంచుతానేమోనని అనుకుంటూ, నేను ఆందోళన చెందుతున్నాను.

83 అయితే, గమనించండి, మీలో ప్రతి ఒక్కరూ, చూడండి. మీరు జన్మించడానికి సంవత్సరాలకు ముందే, మీరు ఒక జన్యువుగా మీ తండ్రిలో ఉన్నారని, మీకు తెలుసా? అది వాస్తవం. ఒక కణము, ఒక విత్తనము, మీ తండ్రిలో ఉండియున్నది; పురుషుడి నుండి వస్తుంది, స్త్రీ నుండి కాదు. చూశారా? స్త్రీ అండమును ఉత్పత్తి చేస్తుంది, ఒక గర్భమైయున్నది. అయితే కణము తం-...ఇప్పుడు, ఉదాహరణకు, నా తండ్రిలో-...

84 లేదా, ఇక్కడ కూర్చొనియున్న నా కుమారుడు, నాకు పదహారు సంవత్సరాలున్నప్పుడు, నా కుమారుడు నాలో ఉండియున్నాడు. నేను అతణ్ణి ఎరిగియుండలేదు, కానీ అతడక్కడ ఉండియున్నాడు. ఇప్పుడు, ఒక పరిశుద్ధ వివాహము ద్వారా, ఒక గర్భము ద్వారా, అతడు నా స్వరూపములోనికి వచ్చియున్నాడు. నేను అతడిని ఎరిగియున్నాను. నేనతనితో సహవాసము చేయగలను. మరియు ఎప్పుడు సరియైన సమయమో, సరిగ్గా ఆ సమయానికి అతడు వచ్చాడు.

85 ఇప్పుడు, నిత్యజీవమును మీరు కలిగియున్నట్లైతే, మీరు కూడా ఆ ప్రకారమే లోపల ఉండియున్నారు, మీరు...ఒక ప్రపంచమనేది లేకముందే దేవునిలో ఉండియున్నారు. మీరు ఒక భాగము, ఒక దేవుని కుమారుడైయున్నారు, దేవునియొక్క ఒక గుణలక్షణమైయున్నారు. సరిగ్గా మీరు వచ్చే కాలమును కూడా ఆయన ఎరిగియున్నాడు. ఆ కాలము కొరకు, మరియు ఆ స్థానమును తీసుకొనుటకు ఆయన మిమ్మల్ని ముందుగా నిర్ణయించుకున్నాడు, మరియు ఎవరును దానిని తీసుకోలేరు; అనుకరణలు మరియు అట్టి కార్యములు ఎన్ని వచ్చినా మీరు అక్కడ ఉండవలసియున్నది. ఎందుకనగా, మీరక్కడ ఉంటారని ఆయన ఎరిగియున్నాడు. ఇప్పుడు మీరు ప్రత్యక్షపరచబడినారు. ఇప్పుడు మీరు ఆయనతో సహవాసం చేయగలరు, మరియు ఆయన కోరుచున్నది అదేయైయున్నది. ఆయన ఒక సహవాసము కొరకు, ఆరాధించబడుట కొరకు వాంఛగలిగియున్నాడు. కానీ మీ జీవితం గనుక...ఎల్లప్పుడూ దేవునిలో ఒక గుణలక్షణముగా లేనట్లైతే, మీరు కేవలం క్రైస్తవ్యమునకు ఒక అనుకరణయైయున్నారు. చూశారా? వారు లక్షల కొలదిగా మరియు కోట్ల కొలదిగా ఉంటారు, వారు కేవలం క్రైస్తవ్యమును అనుకరించేవారిగా ఉంటారు.

86 ఈ మధ్యనే నేను ఒక వివరణ ఇచ్చాను. వారు పశువులను సంకరము చేస్తున్నప్పుడు, అక్కడ సహోదరుడు డీమస్ షకారియన్ ను నేను గమనించుచుంటిని, వైద్యులు తీసుకుంటున్న, ఆ టెస్ట్ ట్యూబులను, మరియు అటువంటివాటిని గమనించాను, మరియు ఈ కార్యములను గమనిస్తూ ఉన్నాను.

87 మగదాని యొక్క వీర్యస్కలనములో, ప్రతీసారి దాదాపు కొన్ని లక్షల కొలది కణములు మగదాని నుండి వస్తాయి. మరియు అదే—అదే సమయములో

ఆడదానిలోనుండి సుమారు లక్షల కొలది అండములు ఉత్పత్తి అవుతాయి. అయితే చుట్టూ తిరుగుచున్న ఆ చిన్న కణములన్నిటిలో, ఆ లక్షల కొలది వాటిలో, కేవలం ఒక్కటి మాత్రమే జీవమునకు నిర్ణయించబడినదని, మరియు ఒక్క అండము మాత్రమే ఫలదీకరణ చెందుతుందని మీకు తెలుసా? మరియు ఆ చిన్న కణము మిగతా చిన్న కణముల మీదుగా దాటుకొని వెళ్తుంది, సరిగ్గా దానివలెనే కన్పించు ప్రతీ చిన్న కణము మీదుగా, దాటుకుంటూ వాటి పైనుండి వచ్చి మరియు ఇక్కడికి వస్తుంది, మరియు ఆ ఫలదీకరణ అండమును కనుగొని మరియు దానిలోనికి ప్రవేశిస్తుంది. మరియు పిదప ఆ మిగతావన్నీ చనిపోతాయి. ఏమిటి, కన్యక జన్మ గూర్చి మాట్లాడండి, ఓ, ఒక భౌతిక జన్మలో అది సగం మర్మయుక్తంగానైనా లేదు, అది ఏ విధంగా ముందుగా నిర్ణయించబడి, దేవుని చేత ముందుగా ఎన్నుకొనబడినది గదా!

88 ఇప్పుడు ఆదిలో, ఆ వెనుక, కొన్ని సంవత్సరాల క్రితం, కాలము అనేది ప్రారంభము కాకముందు, నీవు, ఈ రాత్రి, నీవు ఒక తిరిగి-జన్మించిన క్రైస్తవుడవైయున్నయెడల, నీ తండ్రియైన, దేవునిలో అప్పుడు నీవు ఉండియున్నావు. అందుచేతనే, ఇక్కడ ఈ జీవితంలోకి నీవు వచ్చి క్రైస్తవ్యాన్ని చూపించుకొనుచు, సరి, ప్రతీది తప్పుగా జరుగుచున్నప్పుడు, ఇది ఎందుకు అని, మరియు ఇదంతా ఎందుకని నీవు ఆశ్చర్యపోయావు. నీవు దాని విషయమై, ఆశ్చర్యపోయావు. అయితే, ఒక దినమున, ఏదో నిన్ను తాకినది. అది ఏమిటి? ఆరంభము నుండి, అక్కడ ఉన్నటువంటి ఆ జీవమైయున్నది. మరియు అది గనుక...

89 పక్షిరాజును కనుగొనుటను గూర్చి, దాని తల్లి ఆ పక్షిరాజును కనుగొనుటను గూర్చిన, నా చిన్న కథవలెనున్నది. ఆ చిన్న పక్షిరాజుపిల్ల ఒక కోడిపెట్ట క్రింద ఏ విధంగా పొదగబడినది అనుదానిపై, నేను ప్రసంగించుటను మీరు వినియున్నారు. అయితే అది, ఆ——ఆ కోడిపిల్లలను పోషించుటకు ప్రయత్నించే అలవాట్లను, ఆ చిన్న పక్షిరాజు పిల్ల జీర్ణించుకోలేకపోయినది, ఎందుకంటే అది ఆదిలోనే, అసలు ఒక కోడిపిల్ల కాదు. అయినను, అది ఆ కోళ్ళఫారంలో కోడిపిల్లలతో ఉండి, మరియు ఆ కోడిపెట్టను వెంబడించుచున్నది. అయితే అది పెరటిలో మరియు అటువంటి స్థలాలలో త్రవ్వుతూ ఉంటుంది, మరియు ఆ చిన్న పక్షిరాజు పిల్ల దానిని సహించలేకపోయినది. అయితే అది కూయుచు మరియు ఆ విధంగా చేసిన ప్రతీసారి, చిన్న కోడిపిల్లలన్నీ వెళ్తుండేవి, కావున ఇది కూడా వెళ్ళేది. కానీ ఒక రోజు...

90 అది ఒకటి కాదు గాని, రెండు గుడ్లను పెట్టియున్నదని దాని తల్లి ఎరిగియున్నది. ఎక్కడో ఒక దగ్గర, ఆ ఇంకొకటి ఉండవలసియున్నది. అది ఎగురుతూ, అంతటా తిరుగుతూ, దానిని వెదకడానికి బయలుదేరినది. చిట్ట చివరకు అది ఆ పెరటి వద్దకు వచ్చినది, మరియు దాని పిల్లను అది కనుగొని, మరియు దాని కొరకు కేకవేసినది. అది ఎటువంటి ఒక స్వరమంటే, అది, సరిగ్గా దానికి సరిపోయినదని అది గ్రహించినది. అది దాని కోసమే ఎదురుచూస్తున్నది, చూడండి, మరియు అప్పుడు అది ఒక కోడిపిల్ల కాదని అది గ్రహించినది. అది ఒక పక్షిరాజైయున్నది.

మరియు, ప్రతీ తిరిగి-జన్మించిన క్రైస్తవుని విషయం, ఆ విధంగానే ఉంటుంది. మీరు వచ్చినప్పుడు, మీరు ఎన్ని సంఘశాఖలలో చేరారన్నది, ఎన్ని పేర్లను,

పుస్తకాలలో మరియు అట్టివాటిలో మీ పేరును ఉంచారన్నది నేను లెక్కచేయను, దేవుని యొక్క ఆ నిజమైన వాక్యము నిర్ధారించబడి మరియు ఆ విధంగా మీ ముందు నెరవేర్చబడినప్పుడు, సరిగ్గా అక్కడే, మీరు ఒక పక్షిరాజని మీరు గ్రహిస్తారు. ఎందుకంటే, "నీవు *దీనిలో* చేరు మరియు *దానిలో* చేరు, మరియు *ఈ* దారిలో వెళ్ళు మరియు ఆ దారిలో వెళ్ళు," అని చెప్పే ఈ కోడి కూతలన్నియు బుద్ధిహీనతయైయున్నది. అయితే అది ఒక అసలైనదై, వాక్యానికి వాక్యము జతచేయుటయైయున్నది.

91 స్త్రీ యొక్క——యొక్క గర్భములోనికి ఒక కణము ప్రవేశించినప్పుడు, అది-- నీవు నీ తండ్రి నుండి వచ్చిన ఒక మానవ కణమై, మరియు ఆ తరువాత ఒక కుక్క నుండి వచ్చిన ఒక కణముగా మారి, మరియు తరువాత ఒక పిల్లి నుండి వచ్చినదానిగా, అటు తరువాత ఒక కోడి నుండి వచ్చినదానిగా మారలేదు. అదంతయు మానవ కణమేయైయున్నది.

మరియు యేసు క్రీస్తు యొక్క శరీరము, అనగా వధువు, ఆయన శరీరములో భాగమైయుంటుంది. మరి అది---ఆయన వాక్యమైయుండెను, మరియు వధువు కూడా వాక్యమై ఉండవలసియుంటుంది; వాక్యమునకు వాక్యము జతచేయబడుట, వాక్యమునకు జతచేయబడుట. లూథరుయొక్క నీతికరణ, వెస్లీయొక్క శుద్ధీకరణ, పెంతెకొస్తుయొక్క పరిశుద్ధాత్మ బాప్తిస్మము, వరములయొక్క పునరుద్ధరణ, మరియు ఆ మిగతావన్నీ, దానితో కొనసాగుతాయి. చూశారా? ప్రభువైన యేసు క్రీస్తు వధువు యొక్క, పరిపూర్ణ స్వరూపమును తీసుకొని వచ్చుటకు, అది, వాక్యముపై వాక్యము కణముపై కణము జీవముపై జీవముగా ఉండవలసియున్నది. ఇప్పుడు, మీరు ఒక గుణలక్షణమైయున్నారని మీరు గుర్తుంచుకోండి.

92 మరియు ఇప్పుడు, దానిలోని విషయమేదనగా, క్రీస్తు తన వధువు కొరకు వచ్చుచున్నాడను ఈ విషయాలను, మనం కనుగొన్న తరువాత, ఇప్పుడు మనము ఆ వధువులోనికి ఎలా వెళ్ళగలము? ప్రశ్న అదేయైయున్నది.

అనేకులు ఇట్లంటారు, "మా సంఘములో చేరండి." వారిలో ఒకరికి ఒక ప్రత్యేక విధమైన బాప్తిస్మము కావాలి. ఒకరు *దీనిని* లేదా *దానిని* చేయగోరతారు. ఒకరు ఇట్లంటారు, "నీవు తప్పకుండా భాషలతో మాట్లాడవలసియున్నది, లేదా నీవు దానిని పొందుకోనట్లే." ఇంకొకరు ఇలా చెప్తారు, "నీవు భాషలతో మాట్లాడనవలసిన అవసరం లేదు." *ఈ* వ్యక్తి ఇట్లంటాడు, "నీవు ఆత్మలో నాట్యమాడవలెను." ఇతడు ఇలా చెప్తాడు, "నీవు కేకలు వేయవలసియున్నది." ఇతడు ఇట్లంటాడు, "ఒక ఉద్రేకమును పొందుకోవలసియున్నది." అదంతా సరియే, మరియు పిదప, అయిననూ అదంతయు తప్పైయున్నది.

దేవుని ఆత్మ మూలముగా జన్మించిన ఒక పురుషుడు---లేదా ఒక స్త్రీ, లేదా ఒక దేవుని బిడ్డ, దేవుని యొక్క వాక్యమును ఎట్లు నిరాకరించగలడు? మరి, దేవుడే దానిని అనువదించి, "విషయం ఇదే. నేనే దానిని వాగ్దానం చేసాను. ఇదిగో అది ఇక్కడున్నది," అని చెప్పి సాధ్యమైనంత తేటగా దానిని చూపిస్తున్నాడు. అప్పుడు ఏమిటి, వారు దానిని చూడటానికి బద్ధులైయున్నారు. చూశారా? క్రీస్తు తన స్వంత వాక్యమును ఎట్లు నిరాకరించగలడు? మరియు క్రీస్తు మీలో ఉన్నయెడల, అది ఆయన యొక్క స్వంత వాక్యమును నిరాకరించలేదు.

93 అలాగైతే ఈ శరీరములోనికి మనము ఏ విధంగా ప్రవేశిస్తాము? మొదటి కోరింథి 12, "మనమందరము ఒక్క ఆత్మ ద్వారా, ఒక్క పరిశుద్ధాత్మ బాప్తిస్మము ద్వారా ఈ శరీరములోనికి బాప్తిస్మము పొందియున్నాము." దానిని, మీరు దానిని వ్రాసుకోవాలనుకుంటే, అది మొదటి కోరింథి 12:13. "మరియు మనమందరము ఒక్క ఆత్మ ద్వారా బాప్తిస్మము పొందియున్నాము." మరియు ఆ ఆత్మ క్రీస్తుయొక్క జీవమైయున్నది. అది నిజమేనా? క్రీస్తుయొక్క జీవము! మరియు ఏ విత్తనముయొక్క జీవమైనా...మరి, ఆయనే వాక్యపు విత్తనమైయ్యుండి, విత్తనమును జీవములోనికి తెచ్చును. మీరు దానిని గ్రహించారా? ఆ——ఆ జీవము విత్తనములో ఉన్నట్లయితే, మరియు ఈ పరిశుద్ధాత్మ బాప్తీస్మము దానిమీదికి వచ్చినప్పుడు, అది ఆ విత్తనపు జీవమును తెచ్చుటకు కట్టుబడియున్నది.

94 ఈ మధ్యనే, ఇక్కడ ఫీనిక్సు వద్ద, నేను మీకు చెప్పినట్లున్నది. నేను సహోదరుడు జాన్ షరిట్ తో మాట్లాడుచుంటిని. నేనక్కడ బయట ఉన్నాను, మరియు అతడు నాకు ఒక చెట్టును, ఒక నిమ్మజాతి చెట్టును చూపించాడు. అతడు——అతడు అనేక నిమ్మజాతి చెట్లను పెంచాడు. మరియు అతడు నాకు ఒక చెట్టును చూపించాడు, అది దానిపై ఎనిమిది లేదా తొమ్మిది వివిధ రకాల ఫలములను కలిగియున్నది. మరియు నేను ఇట్లన్నాను, "సహోదరుడా షారిట్, అది ఏ రకమైన చెట్టు?"

"ఒక నారింజ చెట్టు," అని అతడన్నాడు.

నేను ఇట్లన్నాను, "మరి ఈ నిమ్మ, నారింజ, బత్తాయి, మరియు దబ్బ నారింజలు ఎందుకున్నవి?"

అతడు ఇట్లన్నాడు, "అవన్నియు నిమ్మ జాతి ఫలములు. అవి అంటుకట్టబడినవి."

"ఓ," నేనిట్లన్నాను, "అవునా. ఇప్పుడు, వచ్చే సంవత్సరం, అది మొత్తం నారింజలను కలిగియుంటుంది ఎందు-..."

95 "ఓ, కాదు. ప్రతి చెట్టు దాని స్వంత ఫలమును కాస్తుంది. ప్రతి కొమ్మ దాని స్వంత ఫలమును కాస్తుంది."

96 ఇక్కడ ఈ నిమ్మజాతి లోయలో, ఫలములను పండించే మీలో చాలా మందికి అది తెలుసు. అది దాని స్వంత ఫలమునే కాస్తుంది. మీరు ఒక నారింజ చెట్టులో ఒక నిమ్మ కొమ్మను పెట్టండి, అది నిమ్మకాయలను కాస్తుంది, ఎందుకనగా అది ఒక నిమ్మజాతి పండు స్వభావమును కలిగియున్నది. అయినను, అది అసలైన పండును కాయదు.

మరియు మనం చేసింది అదే. మనం అంటుకట్టాము, సిద్ధాంతములు, మరియు అటువంటివాటిని, తీసుకున్నాము, మరియు ఇక్కడ, ప్రతిదానిని అంటుకట్టాము. మెథడిస్టువారు ఒక మెథడిస్టు బిడ్డను కాకుండా మరి దేనినైనా ఎలా తీసుకురాగలరు? ఏ సంఘశాఖయైనా ఒక సంఘశాఖ బిడ్డను కాక మరి దేనినైనా ఎలా పుట్టించగలదు?

97 అయితే ఆ చెట్టుకు ఎన్నడైనా దాని అసలైన కొమ్మ మొలిస్తే, అది నారింజ పండ్లనే కాస్తుంది.

మరియు పిదప దేవుడు సంఘములో ఎన్నడైనా ఏదైనా చేస్తే, అది అసలైనదైయ్యుండి, తిరిగి మరలా వాక్యముతోనే వస్తుంది. ఖచ్చితంగా. అది అట్లుండవలసియున్నది, ఎందుకనగా జీవము చెట్టులోనున్నది, మరియు అది దాని స్వంత జాతిని మొలిపిస్తుంది.

98 ఇప్పుడు, మనము కనుగొనినట్లు, ఇప్పుడు, ఆ పెద్ద సంఘము, కాలముల గుండా, దాని ఫలమును కాయుచు వచ్చినది. మరియు ఆ కొమ్మలు ఫలించడం ఆగిపోయినప్పుడు, వారు వాటిని నరికివేస్తారు. ఇప్పుడు, పరిశుద్ధ యోహాను 15 లో, ద్రాక్షవల్లిని ఎన్నడూ నరికివేయలేదు. ఆయన తీగలను తీసివేసాడు, అవి అసలు ఏ ఫలములను ఫలించుటలేదు గనుక, వాటిని కత్తిరించివేశాడు. మరియు—మరియు మనము...

99 యేసు తన కొరకు, తనవంటి ఫలమును కోరుచున్నాడు. ఆయన భార్య ఆయనవంటి పిల్లలను పుట్టించవలసియున్నది.

అలాగైతే, అది పిల్లలను, అనగా వధువు పిల్లలను, వాక్య పిల్లలను పుట్టించకపోతే, అప్పుడది సంఘశాఖ బిడ్డయైయున్నది. అంటే, ఆమె యొక్క తొలి ప్రేమయైన, లోకము మరియు సంఘశాఖ కొరకు, ఆమె తిరిగి దానియొద్దకు వెళ్ళిపోయినది. మరియు అది ఒక నిజమైన, అసలైన, తిరిగి-జన్మించిన క్రైస్తవుడిని పుట్టించలేదు, ఎందుకనగా దానిని పుట్టించుటకు అక్కడ ఏమియు లేదు.

100 సరిగ్గా ఎలాగంటే మీరు ఒక నిమ్మ కొమ్మను తీసుకొని మరియు దానిని అందులో పెట్టినప్పుడు, అది ఒక నిమ్మకాయనే ఫలిస్తుంది, కానీ అది ఒక నారింజ పండును ఫలించదు, ఎందుకంటే ప్రారంభములో అది అసలు అక్కడ లేనేలేదు. అయితే అది ఆదియందు నిర్ణయించబడి, దేవుని యొక్క ముందు జ్ఞానం ద్వారా, ముందుగా ఏర్పరచబడి జన్మించినట్లైతే, అది తప్పక ఒక నారింజ పండును ఫలించవలసియున్నది. అది మరి దేనినీ ఫలించలేదు.

101 గడియ వచ్చినప్పుడు, జీవముగల దేవుని సంఘము విషయములో ఆ విధంగానే ఉన్నది. అందరూ...దేవుడు ఏదైనా చేయుటను మీరు ప్రారంభించనిస్తే చాలు, అందరూ బంతిని తీసికొని మరియు వెళ్ళిపోతారు. చూశారా? అదెల్లప్పుడూ ఆ విధంగానే ఉండినది.

ఈ మధ్యనే ఇక్కడ, నేను, మార్టిన్ లూథర్ యొక్క చరిత్రను చదువుచుంటిని. ఇట్లు చెప్పబడినది, "ఆ...మార్టిన్ లూథర్ ఆ క్యాథలిక్కు సంఘమును ఎదిరించి మరియు దానినుండి బయటకు వచ్చాడని నమ్మడం అంత కష్టమేమీ కాదు. కానీ," ఇట్లు చెప్పబడింది, "వింతైన విషయమేమిటంటే, అతని ఉజ్జీవమును వెంబడించిన మూఢభక్తియంతటిలో అతడు మునిగిపోకుండా, ఇంకను తన నీతికరణలో స్థిరముగా నిలిచియున్నాడు." చూశారా? కేవలం ప్రతీది, అనుకరణలు మరియు ప్రతీది, అతణ్ణి వెంబడించినవి.

102 శ్రీమతి. సెంపల్ మెక్ పర్సన్ ను, ఇక్కడ ఈ ఆలయమును కలిగియున్న, సెంపల్ మెక్ పర్సన్ ను చూడండి. ప్రతీ స్త్రీ బోధకురాలు ఆ రెక్కలు ధరించుకొని, మరియు బైబిలు గ్రంథమును అదే విధంగా పట్టుకుంటున్నారు, కేవలం—కేవలం భూసంబంధమైన అనుకరణలు!

వారు అసలైనవారైయ్యుండలేరు. ఆ విధంగానే సంఘములు కూడా ఉండలేవు. నగరములో ఒక సంఘమును ఏదైనా పొందుకోనివ్వండి, వేరొక సంఘము దానిని ఓర్వలేదు. వారునూ దానిని పొందుకుంటారు. చూశారా? వారు ఇక ఎంతమాత్రము అసలైనవారు కారు.

దేవుని వాక్యమే అసలైనది. అది వాక్యమైయున్నది, మరియు అది దాని జాతి ప్రకారమైనదానిని పుట్టించవలసియున్నది; దాని కాలంలో దాని జాతి ప్రకారమైనదానిని, ఎన్నుకోబడినదానిని, తండ్రియైన దేవునిచేత ముందుగా నిర్ణయించబడినదానిని తీసుకొనిరావలసియున్నది.

103 ఇప్పుడు మనము ఈ సంఘములోనికి ఎట్లు ప్రవేశిస్తాము? "మనమందరము ఒక్క ఆత్మ ద్వారా ఈ ఒక్క శరీరములోనికి అనగా క్రీస్తుయొక్క శరీరములోనికి బాప్తిస్మము పొందియున్నాము," మరది వాక్యమైయున్న, వధువైయున్నది. "పరిశుద్ధాత్మ ద్వారా దానిలోనికి బాప్తిస్మము పొందాము."

104 ఇప్పుడు మనము చివరి కాలములో ఉన్నామో లేదో, గమనించుదాము. ఇప్పుడు మనము ఆదికాండమునకు త్రిప్పినట్లైతే, ఓ, ఆ, ఆ 5వ అధ్యాయమును తీసినట్లయితే, ఇట్లు కనుగొంటాము, మీరు లూకా సువార్తను తీస్తే కూడా, హనోకు నోవహు నుండి ఏడవ వాడని మీరు కనుగొనవచ్చును. హనోకు.

అక్కడే సర్ప సంతానమును పట్టుకోగలరు. ఏలయనగా, కయీను హేబెలుయొక్క కుమారుడైనట్లయితే అప్పుడు అతడు ఎనిమిదవ వాడైయుంటాడు. చూశారా? అయితే బైబిలు గ్రంథములో ఎక్కడ కూడా కయీను హేబెలు కుమారుడని...లేదా కయీను—లేదా కయీను ఆదాము కుమారుడని చెప్పబడలేదు. ఎందుకనగా, బైబిలు గ్రంథము, "అతడు ఆ దుష్టుని సంబంధియైయున్నాడు," అని చెప్పినది. మరియు ఆదాము దుష్టుని సంబంధికాడు. చూశారా? "అతడు దుష్టుని సంబంధియైయున్నాడు."

105 ఇప్పుడు ఇక్కడ నోవహు నుండి హనోకు ఏడవ వాడని మనము కనుగొంటాము, అది ఏడు సంఘకాలములకు ఒక సాదృశ్యముగా ఉన్నది. ఇప్పుడు, అతనికి ముందున్న, ఆ మిగతా ఆరుగురు వ్యక్తులందరూ, మరణించారు, కానీ హనోకు మార్పు చెందాడు. ఏడవవాడైన, హనోకు ఎత్తబడ్డాడు, ఎత్తబడుటలోనికి వెళ్ళేది ఏడవ సంఘకాలమేనని అది చూపించుచున్నది. ఇప్పుడు, మనము ఏడవ సంఘకాలంలో ఉన్నామనుటలో, ఎటువంటి సందేహము లేదు. అది మనకందరికీ తెలుసు.

106 ఇప్పుడు, ఎత్తబడుటలోనికి వెళ్ళేది ఏడవ సంఘకాలమైయున్నది. ఆ మిగతా ఆరుగురు మరణించారు. అయితే హనోకు మాత్రం మార్పు చెందాడు, ఎందుకనగా, "అతడు కనబడకపోయెను. దేవుడతనిని తీసుకొనిపోయెను." అయితే హనోకు, ఎత్తబడటం, ఆ మిగతావన్నీ చనిపోవుచుండగా. ఈ—ఈ అంత్య-కాలపు వధువు మాత్రం బయటకు పిలువబడుతుందనుటకు...ఏడవ సంఘకాలము నుండి బయటకు పిలువబడి, మరణము చూడకుండా, ఎత్తబడుతుందనుటకు సాదృశ్యంగా ఉన్నది, మరి మనమిప్పుడు ఆ కాలమునకు సాక్ష్యమిచ్చుచున్నాము. ఓ, మై! ఇప్పుడు, మనమింకా లోతునకు వెళ్దాము. చూశారా?

107 ఇప్పుడు, ఇక్కడ, అనగా, ప్రకటన 10:7 లో కూడా, ఏడు సంఘ కాలములకు, ఒక సాదృశ్యమున్నది, అదేదనగా గ్రంథముయొక్క ఆ గొప్ప మర్మము ఏడవ దూతయొక్క వర్తమానము ద్వారా విప్పబడవలసియున్నది.

108 ఇప్పుడు, ఎల్లప్పుడును, పైన ఒక వర్తమానికుడు, మరియు భూమి మీద ఒక వర్తమానికుడు ఉన్నారు. ఆంగ్లములో దూత అనే పదమునకు అర్థం "ఒక వర్తమానికుడు." మరియు ఆ ఏడవ దూత వర్తమానంలో, అతడు ప్రకటించుచుండగా, అతని పరిచర్యలో, "అతడు తన పరిచర్యను ఊదబోవుచుండగా," అతడు మొదలుపెట్టినప్పుడు కాదండి.

యేసు, ఆయన మొదలుపెట్టినప్పుడు, ఆయన రోగులను మరియు వ్యాధిగ్రస్తులను స్వస్థ పరచడం మొదలుపెట్టాడు. "ఓ, ఆ గొప్ప బోధకుడు! ఆయన ఒక ప్రవక్తయైయున్నాడు." ప్రతి ఒక్కరూ ఆయన తమ సంఘములో ఉండాలని కోరారు.

కానీ ఒక దినమున ఆయన కూర్చొని, "నేను మరియు నా తండ్రియు ఒక్కటైయున్నాము," అని చెప్పినప్పుడు మాత్రం, అది భిన్నముగా ఉన్నది. అది భిన్నముగా ఉన్నది. "మరియు మీరు మనుష్యకుమారుని యొక్క శరీరమును తిని, మరియు ఆయన రక్తమును త్రాగితేనే గాని, మీరు జీవము గలవారు కారు."

"ఏమిటి, అతడొక నరమాంస భక్షకుడు!" చూశారా? చూశారా? అది వ్యత్యాసముగా ఉండినది.

ఆయన దానిని వివరించలేదు. వారు ఇదివరకే ఆ నెరవేర్పును చూసియున్నారు, తన కాలమునకు దేవుని వాక్యము నిర్థారించబడి, వాస్తవం చేయబడి మరియు ఆయనే ఆ కాలముయొక్క వర్తమానికుడని నిరూపించబడుటను చూసియున్నారు. మరియు ఆయన దేనినీ వివరించనవసరం లేదు.

109 ఆ శిష్యులు దానిని వివరించలేకపోయి ఉండవచ్చును. అయితే వారు దానిని వివరించగలిగినా లేదా వివరించలేకపోయినా, వారు దానిని నమ్మారు. వారు స్థిరముగా ఉండి మరియు దానిని నమ్మారు. వారు ఆయన శరీరమును తిని మరియు ఆయన రక్తమును త్రాగనైయున్నారో లేదో వారు ఎట్లు చెప్పగలరు? ఏమిటి, దానిని చేయడం వారికి అసాధ్యం. అయితే వారు దానిని నమ్మారు, ఎందుకనగా వారు నిర్ణయించబడినారు. "భూమికి పునాదులు వేయబడకముందే ఆయన వారిని ఎన్నుకున్నాడు" అని యేసు చెప్పాడు. చూశారా? వారు దానిని నమ్మారు. వారు దానిని వివరించగలిగినా, లేదా వివరించాలేకపోయినా, అయినను వారు దానిని నమ్మారు.

110 ఇప్పుడు గమనించుడి, ఇప్పుడు, ఏడవ సంఘకాలములో, "ఏడవ దూత బూర ఉదబోవుచుండగా, దేవుని మర్మములు సరిగ్గా అక్కడే తెలియజేయబడవలసియున్నది," ఆ ముద్రలు.

ఆ, ఆ సంఘ సంస్కర్తలు---వారి సమయాన్ని కలిగియున్నారు. లూథర్ ఎక్కువ కాలం జీవించలేదు, అలాగే వెస్లీ కూడా. ఆ కాలములు, ఆ సంఘ సంస్కర్తలు ఎక్కువ కాలం జీవించలేదు. వారు ఆ దినముయొక్క తమ

వర్తమానమును కలిగియున్నారు, మరియు ప్రజలు దానిని పట్టుకొని మరియు దానిని సంఘశాఖగా మార్చారు. మరియు అదేమిటి?

111 మీరు ఎన్నడూ ప్రకృతిని ఓడించలేరు. ప్రకృతి ఎల్లప్పుడూ సాక్ష్యమిస్తుంది. దేవుడు ప్రకృతితో పాటు కొనసాగుతాడు. అది అట్లుండవలసియున్నది.

సూర్యునివలె అది ఉన్నది. ప్రొద్దున సూర్యుడు ఉదయించినప్పుడు, అది ఒక చిన్నబిడ్డ జన్మించినట్లుగా ఉంటుంది. అది బలహీనంగా ఉంటుంది, అంత ఎక్కువ వేడిని కలిగియుండదు. పది గంటలప్పుడు, అది ఉన్నత పాఠశాల నుండి వచ్చినట్లుంటుంది. మిట్టమధ్యాహ్నం, అది జీవితములోనికి ప్రవేశిస్తున్నట్లు ఉంటుంది. మధ్యాహ్నం మూడు గంటలప్పుడు, అది ముసలిదైపోవుచున్నది. ఐదు గంటలప్పుడు, అది మరణమగుచున్నది. మరలా ముసలిదై మరియు బలహీనపడి, సమాధిలోనికి వెళ్ళుచున్నది. దాని అంతము అదేనా? అది మరలా, మరుసటి ఉదయమున ఉదయిస్తుంది. చూశారా?

112 చెట్లను, వాటి ఆకులు ఏ విధంగా మొలుస్తాయన్నదానిని, మరియు అవి చేసే ప్రతీదానిని గమనించండి. ఇప్పుడు ఆకులు చెట్ల నుండి రాలిపోయి, తిరిగి వెనుకకు వెళ్తాయని మనము కనుగొంటాము. ఏమిటి? ఆ జీవము అడుగున ఉన్న చెట్టుయొక్క వేరులోనికి వెళ్తుంది. దాని అంతము అదేనా? మరుసటి వసంతకాలములో, నూతన జీవముతో తిరిగివస్తుంది.

113 ఇప్పుడు సంఘములను గమనించండి, సంస్కరణలో అవి అదే విషయాన్ని ఎట్లు చేసినవో గమనించండి. అది వచ్చినది. ఆ గోధుమ గింజ అంధకార-యుగములోని హింస క్రింద, భూమిలో పడి మరియు మరణించినది. అది భూమిలోకి వెళ్ళిపోయినది. అది మరణించవలసి యుండెను. ఆత్మ సంబంధమైన, ఏ వ్యక్తియైనా, దానిని చూడగలడు. అది, ఆ విత్తనము చనిపోయి మరియు కుళ్ళిపోతేనే తప్ప, అది ఒంటిగానే మిగిలిపోతుంది. మరియు అది అంధకార యుగములో, భూమిలోనికి వెళ్ళవలసియుండెను. అది అక్కడ పడియుండి, కుళ్ళిపోయినది. మరియు తిరిగి లూథరన్ సంఘముయొక్క రెండు చిన్న మొలకలతో అది పైకి వచ్చినది. లూథరన్ సంఘము నుండి, మరిన్ని మొలకలు వచ్చినవి, జ్వింగ్లీ మరియు మొదలైనవి. అక్కడ నుండి కాండము పైకి వచ్చినది, అది జాన్ వెస్లీ యొక్క, గొప్ప సువార్తిక కాలమైయున్నది. అది వెనుక ఆగిపోయినది. అక్కడనుండి ఆ మోసపూరిత కాలమైన, ఆ పెంతెకొస్తు కాలము వచ్చినది. ఆ గోధుమ గింజ, ఆ...

114 ఇక్కడున్న ఎవరైనా, ఎన్నడైనా, గోధుమలను పెంచారా? మీరు ఆ గోధుమలను చూసినప్పుడు మీరు వాటిని గమనించండి. మీరు బయట అక్కడికి వెళ్ళినప్పుడు, ఇట్లంటారు, “నేను గోధుమను పొందుకున్నాను.” అక్కడ మీరు గోధుమను కలిగియున్నట్లే మీకు కనిపిస్తుంది. దగ్గరనుండి దానిని తెరచి మరియు గమనించండి. మీకు అసలు అక్కడ గోధుమ ఉండనే ఉండదు. మీరు తొక్కను కలిగియుంటారు. మత్తయి 24:22...-నాలుగులో, యేసు దానిని గూర్చి మనల్ని హెచ్చరించలేదా? “అంత్య దినములలో, ఆ రెండు ఆత్మలు, ఎంతో సమీపముగా ఉంటాయి, అది సాధ్యమైతే ఏర్పరచబడిన గోధుమనే మోసగించును.” చూశారా? ఇప్పుడు గమనించండి. అది మోసుకొనిపోవు ఒక సాధనమైయున్నది.

115 ఇప్పుడు, వెస్లీని తయారు చేసినది లూథరుగుండా వచ్చిన జీవమే. పెంతెకొస్తును తయారు చేసినది వెస్లీ నుండి వచ్చిన జీవమే. పెంతెకొస్తు నుండి వచ్చిన జీవమే గోధుమను తయారు చేస్తుంది. అయితే అవి మోసుకొనిపోవు సాధనములైయున్నవి. చూశారా? నిజమైన జీవము దానిగుండా వెళ్తుంది. వర్తమానము దానిగుండా వెళ్తుంది, అయితే అది పైకి గోధుమలోనికి వెళ్ళుచున్నది. ఆ కారణము చేతనే గోధుమ పైకి వచ్చి మరియు ఇక్కడ పైన, ఆ సమస్తమును ఎత్తబడుటలోనికి తీసుకొనివస్తుంది. ప్రతీ కాలములోనుండి, వధువు, తానే బయటకు వస్తుంది. అయితే సంఘశాఖ కాండము చనిపోతుంది, ఎండిపోయి మరియు మరణిస్తుంది. ఈ అంత్య దినములలో, అది ఇప్పుడు ఏ విధంగా విడిచిపెట్టుచున్నదో, మీరు గమనించారా? ఆ గోధుమ ఎదగడం ప్రారంభించినప్పుడు, అప్పుడు ఆ—ఆ పొట్టు దానినుండి దూరంగా తొలగిపోడం ప్రారంభిస్తుంది.

116 మీరు దానిని చూసినప్పుడు ఆ చిన్న గోధుమలో ఉన్నదానిని మీరు గమనించండి. దానిని *ఈ విధంగా* తెరవండి, మరియు దానిలోనికి చూసి మరియు గమనించండి. అక్కడ ఆ లోపల ఒక చిన్న గోధుమ పూత ఉంటుంది. దానిలోనికి చూడటానికి, అక్కడ ఆ చిన్న గోధుమ పూతను చూడటానికి మీరు ఒక ముప్పై-పవర్ సూక్ష్మదర్శినిని తీసుకోవలసియుంటుంది. చూశారా?

అది అక్కడ లోపల ఉండియున్నది, అయితే అది ఎదగడం ప్రారంభిస్తుంది. ఇప్పుడు, దానిని భద్రపరచుటకు, అది బయటికి రావడానికి అవకాశమిచ్చుటకు ఆ పొట్టు అక్కడ ఉండవలసియున్నది. అయితే పిదప అది ఎదగడం మొదలైనప్పుడు మరియు వర్తమానము వ్యాపించడం మొదలైనప్పుడు, అప్పుడు ఆ పొట్టు దానిని విడిచిపెడుతుంది. మరియు జీవము ఆ పొట్టునుండి, నేరుగా గోధుమలోనికి వెళ్తుంది. వెళ్తూనే ఉంటుంది! ప్రతి కాలములో ఆ విధంగానే జరిగినది. అది అసలు—అది అసలు ప్రకృతికి విరుద్ధంగా జరుగనేరదు. అది...అది దేవునియొక్క కొనసాగింపుయైయున్నది, ఆయన కార్యములు చేసే విధానమైయున్నది.

117 మరియు సరిగ్గా ఇప్పుడు మనము జీవించుచున్నది ఆ కాలములోనే యైయున్నది, ఏడవ సంఘకాలము. ఇప్పుడు, అంతమున అదంతయు గోధుమ గింజలో ప్రత్యక్షపరచబడవలసి యున్నది, మరొకసారి తిరిగి రావడమైయున్నది. ఇప్పుడు, మీరు లూకా 17వ అధ్యాయం మరియు 30వ వచనమును తీసుకునట్లయితే, ఆయన ఇట్లు చెప్పాడు, "సొదొమ దినములలో జరిగినట్లే మనుష్యకుమారుని యొక్క రాకడలో జరుగును, మనుష్యకుమారుడు తనను తాను బయలుపరచుకొనుటను ప్రారంభించినప్పుడైయున్నది." *బయలుపరచుకొనుట* అనగా ఏమిటి? ఆయన ఈ దినమున ఏమైయున్నాడనే తనయొక్క ప్రత్యక్షతను ప్రజలకు తెలియజేసుకొనుటయైయున్నది. ఈ దినమునకు, తెలియపరచబడిన, వాక్యమేయైయున్నది. పరిశుద్ధాత్మయొక్క కార్యరూపణ ద్వారా యేసు మనమధ్య సజీవుడిగా ఉన్నాడని ప్రజలకు బయలుపరచుటయైయున్నది. మరియు, గుర్తుంచుకోండి, ఆయన అక్కడ ఒక మానవునిలో గుర్తింపజేయబడ్డాడు. ఒక మనుష్యుడు! ఆయన ఇట్లు చెప్పాడు, "జరిగినట్లే..." ఇప్పుడు, మనము చదువుచున్న ఇదే బైబిలు

గ్రంథమును, ఆదికాండమును ఆయన చదివాడు. ఇప్పుడు, యేసు దాని గూర్చి మాట్లాడుచున్నప్పుడు, అక్కడ ఆ ఆదికాండములోని అధ్యాయంలో మనము గమనిస్తాము.

118 అక్కడ, దానిలో, ఆయన తన వీపును గుడారము తట్టు త్రిప్పుకొనియుండుటను, మరియు శారా గుడారములో ఉండుటను మనము కనుగొంటాము. ఆయన ఇట్లన్నాడు, ఆయన ఒక ప్రశ్నను అడిగాడు. మరియు ఏది జరుగబోవుచున్నదో అది జరగడం సాధ్యమని ఆమె నమ్మలేదు. ఆయన ఇట్లన్నాడు, "ఇప్పుడు, అబ్రాహామా, జీవకాలమున నేను నిన్ను దర్శించబోవుచున్నాను." చూశారా? మరియు, గుడారములో ఉన్న శారా, దాని గూర్చి నవ్వినది. ఆయన ఇట్లన్నాడు, "గుడారములో ఉన్న శారా, 'ఈ సంగతులు ఎట్లు జరుగును,' అని చెప్పుచు, ఎందుకని నవ్వినది?"

119 యేసు వాగ్దానము చేశాడు. మరియు అది ఆయనేయైయున్నాడు. అబ్రాహాము ఆయనను "ఎలోహీం," అని పిలిచాడు, సర్వశక్తిమంతుడు. అది ఆయనే. ఇప్పుడు, అంత్య దినములలో అది మరలా తిరిగి వస్తుందని బైబిలు గ్రంథము ముందుగానే చెప్పినది. యేసు ఆ విధంగా చెప్పాడు. "మరియు ఈ సంగతులు జరుగనారంభించుటను మీరు చూసినప్పుడు," కేవలం గుర్తుంచుకోండి, ఇది అప్పటిలాగానే, జరగడం మొదలైనప్పుడు, అప్పుడు, "సమయము సమీపముననే ద్వారము వద్దనే ఉన్నదని మీరు తెలుసుకొందురు."

120 ప్రపంచాన్ని చూడండి. లోకమును చూడండి, సొదొమ, ఒక సొదొమ ఉన్నదంటే ఇది కాదా. ప్రజలు అటువంటి ఒక వంకరతనములో వంకర చేయబడుటను చూడండి. వారి మనస్సులు వంకర చేయబడినవి. వారికి సాధారణమైన సభ్యత అంటే ఏమిటో కూడా తెలియదు. చట్ట విరుద్ధమైనవాటిని చూడండి...[టేపుపై ఖాళీ ఉన్నది—సంపా.]...-లైంగిక కార్యాలు మరియు వీటన్నిటిని చూడండి.

మరియు మన స్త్రీలను చూడండి, అది ఎటువంటి ఒక అల్లరులను కలుగజేసినదో చూడండి. మన స్త్రీల మధ్యన అసభ్యకరమైన, అనైతిక కార్యములయొక్క అల్లర్లు ఎంతగా ఉన్నవో చూడండి. మరియు మన...

"అది మెథడిస్టులు," అని మీరంటారు. పెంతెకొస్తువారు కూడా, అలాగే ఉన్నారు. అందరూ అలాగే ఉన్నారు.

121 మన పురుషులను చూడండి. వారు దేవుని వాక్యమునకు బదులు, ఏదో ఒక సంఘశాఖయొక్క, చిన్న ఆచారములో వ్రేలాడుతుంటారు. దేవుడు పరిపూర్ణముగా తనను తాను తెలియజేసుకొనుటను వారు చూసినప్పుడు బయటికి రావడానికి బదులు, వారు దానికే వ్రేలాడబడియుంటారు. కారణమేమిటంటే, వారు గ్రుడ్డివారైయున్నారు. వారు దానిని చూడలేరు. వారు దానిని ఎన్నడూ చూడరు.

ఇప్పుడు మనము త్వరపడుచుండగా, ఇక్కడ దీనిలో ఏమి జరుగుతుందో గమనించండి.

ఆ స్త్రీ మనము వెళ్ళిపోవాలని కోరుచున్నదని నేను అనుకొనుచున్నాను. మనము బయటకు వెళ్ళవలసిందిగా కోరుచున్నట్లు ఆమె తన చెయ్యిని ఊపడం, లేదా ఏదో చేయడం నేను చూసాను, కావున మనము త్వరపడటం మంచిది.

122 కావున ఇప్పుడు గమనించండి, హనోకు సంఘమునకు సాదృశ్యముగా ఉన్నాడు. ఇక్కడ అతడు ఏడవ సంఘకాలమునకు కూడా సాదృశ్యముగా ఉన్నాడు. మీరు దాని గూర్చి ఆలోచించగలరా? ఏడవ సంఘకాలము! గమనించండి. "ఊదబోవుచుండగా..."

123 ఏడుగురు వర్తమానికులున్నారని ఎంతమంది నమ్ముచున్నారు ఏడు సంఘ- ...? ఓ, మనమందరమూ దానిని నమ్ముచున్నాము, మరది మనము బైబిలు గ్రంథమును నమ్మినప్పుడేయైయున్నది. మనము బైబిలు గ్రంథమును నమ్మనట్లైతే, అంతే, చూడండి, మనము దానిని నమ్మము. అయితే, వారు ఉండియున్నారు.

124 ఇప్పుడు మనము ఏడవ సంఘకాలములో జీవిస్తున్నాము. మరియు, ఈ ఏడవ సంఘకాలములో, "ఏడవ సంఘకాల వర్తమానికుడు తన వర్తమానమును ఊదబోవుచుండగా, కాలములగుండా వంకర చేయబడినవాటన్నిటి మర్మములు, ఆ సమయములో బయలుపరచబడతాయి," అని బైబిలు గ్రంథము చెప్పియున్నది. మరి దానినే మనము ఇక్కడ చూస్తున్నాము, మనుష్యకుమారుడు తన ప్రజల మధ్యకు వచ్చి మరియు ఖచ్చితంగా దానినే చేయుచున్నాడు, ఆయన చేస్తానని చెప్పినట్లే తన వర్తమానమును నిర్ధారించుచున్నాడు. దానిని మనము ఇక్కడ, ఈ చివరి కాలములో కనుగొనుచున్నాము.

125 ఇప్పుడు, మరియు ఏడు జాములు, ఆ ఏడవ జాములో, వచ్చిన ప్రకారమున్నది, ఆయన మొదటి జాములో రాలేదు, రెండు, మూడు, నాలుగవ జాములో రాలేదు, కానీ ఏడవ జాములో వచ్చాడు. అది హనోకు, మార్పుచెందిన, ఆ ఏడవవాడైయున్నాడు. మరియు నోవహు, యూదులలోని శేషమునకు సాదృశ్యముగా ఉన్నవాడైయ్యుండి, తీసికొనిపోబడవలసియున్నాడు. ఇప్పుడు, బైబిలు కాలములలో, అనగా జాములు గూర్చి మాట్లాడుచున్నాను. బైబిలు కాలములో, రాత్రులు గడియలుగా విభజించబడలేదు.

126 ఇప్పుడు జాగ్రత్తగా వినండి. ఎందుకనగా, నేను త్వరగా చెప్తాను, ఎందుకనగా వారికి ఈ గది కావలసియున్నది. లేదు. బైబిలు విభజించబడలేదు, లేదా—— లేదా...

127 బైబిల్ కాలంలో, రాత్రి అనేది గడియలుగా విభజించబడలేదు. అది జాములుగా విభజించబడినది. మూడు జాములున్నవి. ఇప్పుడు, మొదటి జాము తొమ్మిది నుండి మొదలై పన్నెండు వరకు ఉంటుంది. రెండవ జాము పన్నెండు నుండి మొదలై మూడు వరకు ఉంటుంది. మరియు రాత్రి యొక్క మూడవ జాము మూడు నుండి ఆరు వరకు లెక్కించబడుతుంది. ఇప్పుడు మనకు మూడు వచ్చినవి, మూడు మూళ్ళు, తొమ్మిదియైయున్నది, అది అసంపూర్ణమైన సంఖ్య. పిదప మనము ఎత్తబడుట కొరకు తిరిగి ఏడు వద్దకు వస్తాము, మరి అది, ఏదో ఒక ఉదయమున, ఆరు మరియు ఏడవ గంటకు మధ్య...లేదా ఆరు మరియు తొమ్మిదవ గంటకు మధ్య, జరుగుతుందని నేను నమ్ముచున్నాను. "ఏలయనగా ప్రభువు బూర మ్రోగుతుంది."

> ఆ ప్రకాశమానమైన ఉదయమున క్రీస్తునందు మృతులు
> లేచి,

మరియు ఆయనయొక్క పునరుత్థానపు మహిమలో పాలుపొందుచుండగా;
ఆకాశములకు ఆవలిన ఆయన యొక్క ఏర్పరచబడినవారు తమ గృహములకు వెళ్ళుచుండగా,
ఆ పేర్లు పిల్వబడుచున్నప్పుడు, నేను కూడ అక్కడ చేరియుందును.

128 బైబిలు గ్రంథములో, *ఎత్తబడుట*, అనే పదము అసలు వాడబడనేలేదు. కేవలం మనము ఆ పదమును అక్కడ పెట్టాము. బైబిలు గ్రంథము ఈ విధంగా చెప్తుంది, "కొనిపోబడుట; కొనిపోబడియుండుట." ఇక్కడ రెండవ థెస్సలోనికయలో... లేదా, మొదటి థెస్సలోనికయలో మనము చదువుతాము, అది అంత్య దినములలో సంభవించే ఈ గొప్ప ఎత్తబడుటయొక్క క్రమమైయున్నది. ఇక్కడ దీనిని వినండి. ఇక్కడ 13వ వచనముతో మనము ప్రారంభించబోవుచున్నాము:

> *...సహోదరులారా...నిరీక్షణ లేని, ఇతరుల వలె, మీరు దుఃఖ పడకుండు నిమిత్తము, నిద్రించుచున్నవారిని గూర్చి, మీకు తెలియకుండుట నాకిష్టము లేదు.*
>
> క్రీస్తు *మృతి పొంది తిరిగి లేచెనని,* మనము నమ్మినయెడల... *అదే ప్రకారము యేసునందు నిద్రించినవారిని దేవుడాయనతో కూడా వెంటబెట్టుకొని వచ్చును.*
>
> మేము ప్రభువు *మాటను బట్టి మీతో* చెప్పునదేమనగా, ప్రభువు *రాకడ వరకు సజీవులమై నిలిచియుండు మనము నిద్రించినవారిని ఆటంకపరచము...* (ఆటంకపరచు అను ఆ మాటకు అర్థము "అడ్డుగా ఉండటం.")...*నిద్రించినవారికంటె ముందుగా ఆయన సన్నిధి చేరము.*
>
> *ఏలయనగా ప్రభువు తానే దిగివచ్చును...*

ఇప్పుడు జాగ్రత్తగా వినండి:

> *...ప్రభువు తానే* పరలోకము *నుండి ఆర్భాటముతోను,* మరియు *ప్రధానదూత శబ్దముతోను, మరియు...దేవుని బూరతోను దిగివచ్చును:* మరియు *క్రీస్తునందుండి మృతులైనవారు మొదట లేతురు:...*

129 ఇప్పుడు ఇక్కడ ఒక గొప్ప కార్యము సంభవించుటను మీరు గమనించాలని నేను కోరుచున్నాను. దీనిని తప్పిపోకండి. చూశారా? ఇప్పుడు గమనించండి. ఇక్కడ రెండవ థెస్సలోనికయలో, మూడు సంగతులు ఉన్నవని వాక్యము చెప్పుచున్నది. గమనించండి. 13వ వచనము నుండి 16వ వచనములలో, ప్రభువు తానే ప్రత్యక్షమవ్వడానికి ముందు మూడు సంగతులు జరుగవలసియున్నవి. మనం ముగించుటకై, ఇప్పుడు త్వరపడుదాము. చూశారా? మొదటిగా జరిగే విషయం...గమనించండి: ఒక ఆర్భాటము, ఒక స్వరము, ఒక బూర. ఇప్పుడు మనము దానిని చదివి మరియు అది సరియో కాదో చూద్దాము. చూశారా?

> *ఏలయనగా ప్రభువు తానే* (16వ వచనము) *పరలోకమునుండి ఒక ఆర్భాటముతోను, మరియు ప్రధానదూత శబ్దముతోను, మరియు... దేవుని బూరతోను దిగివచ్చును:...*

130 మూడు సంగతులు జరుగును: ఒక స్వరము...యేసు ప్రత్యక్షమగుటకు ముందు, ఒక ఆర్భాటము, ఒక స్వరము, ఒక బూర జరుగవలసియున్నవి. ఇప్పుడు, ఒక ఆర్భాటము...యేసు ఆయన—ఆయన—ఆయన—ఆయన దిగివచ్చుచున్నప్పుడు ఈ మూడింటిని చేస్తాడు.

ఒక అర్భాటము, ఆ ఆర్భాటము ఏమిటి? అది మొదటిగా వెళ్ళే వర్తమానమైయున్నది, వధువును తీసుకొనివస్తున్న, సజీవమైన జీవాహారమైయున్నది.

131 ఇప్పుడు, దేవుడు కార్యములను చేయుటకు ఒక విధానాన్ని కలిగియున్నాడు. మరియు ఆయన తన పద్ధతిని ఎన్నడూ మార్చుకోడు. ఆయన ఎన్నడూ మార్చుకొనడు తన పద్ధతి-...ఆయన మార్పులేని దేవుడైయున్నాడు. ఆమోసు 3:7 లో, ఆయన తన సేవకులైన ప్రవక్తలకు మొదటిగా బయలుపరచకుండా భూమి మీద తాను ఏదియు చేయడని ఆయన చెప్పాడు. మరియు సరిగ్గా ఆయన దానిని వాగ్దానం చేసినంత ఖచ్చితంగానే, ఆయన దానిని చేస్తాడు.

132 ఇప్పుడు, మనము సంఘకాలములగుండా వచ్చియున్నాము. అయితే అంత్య దినములలో, మలాకీ 4 ప్రకారంగా, మరలా ఒక తిరిగివచ్చుట అనేది ఉంటుందని, ఒక ప్రవక్త దేశములో ఉంటాడని మనకు వాగ్దానము చేయబడినది. అది వాస్తవము. అతడి స్వభావమును, అతడు ఎలా ఉంటాడన్నదానిని గమనించండి. అతడు ఎల్లప్పుడూ...

దేవుడు ఆ ఆత్మను ఐదు సార్లు ఉపయోగిస్తాడు: ఒకసారి ఏలీయాలో; ఏలీషాలో; బాప్తీస్మమిచ్చు యోహానులో; సంఘమును బయటకు పిలచుటలో; మరియు యూదుల శేషము విషయంలోయై యున్నది. ఐదు సార్లు, "కృప," J-e-s-u-s, f-a-i-t-h, మరియు అది కృప యొక్క సంఖ్యయైయున్నది. చూశారా? మంచిది.

133 ఇప్పుడు, గుర్తుంచుకోండి, వర్తమానము వాగ్దానము చేయబడినది. మరియు మతాచార సంబంధమైన గుంపుచేత ఈ మర్మములన్నియు ఎంతగానో కలగలుపు చేయబడియుండగా, దానిని బయలుపరచుటకు నేరుగా దేవుని యొద్దనుండి వచ్చిన ఒక—ఒక ప్రవక్త అవసరమైయున్నాడు. మరియు ఆయన చేస్తానని వాగ్దానం చేసినది సరిగ్గా అదేయైయున్నది. చూశారా?

134 ఇప్పుడు, గుర్తుంచుకోండి, "ప్రభువుయొక్క వాక్యము ప్రవక్త యొద్దకు వస్తుంది," వేదపండితుని యొద్దకు కాదు. ప్రవక్త వద్దకు వస్తుంది, అతడు దేవుని వాక్యమును ప్రతిభింబించేవాడై యున్నాడు. అతడు దేనినీ చెప్పలేడు; అతడు తన స్వంత తలంపులను చెప్పలేడు. దేవుడు బయలుపరచినదానిని మాత్రమే అతడు పలుకగలడు. అతడు అమ్ముడుపోబోవునప్పుడు, తన హక్కును అమ్ముకొనుటకు ప్రయత్నించినప్పుడు, చివరకు ప్రవక్తయైన బిలాముకు కూడా అదే జరిగింది, అతడిట్లన్నాడు, "దేవుడు తననోట పలికించుదానిని గాక మరి దేనినైనా ఏ ప్రవక్తయైనా ఏలా పలుకగలడు?" మీరు మరిదేనిని పలుకలేకుండునట్లు, అది దేవుడు చేసే కార్యమైయున్నది. మరియు మీరు ఆ విధంగా జన్మించారు. మీరు ఎంతమాత్రము...

135 మీరు చూస్తుండగా, “నేను——నేను——నేను నా కళ్ళు తెరవలేకపోవుచున్నాను,” అని మీరు చెప్పినట్లుంటుంది. చూశారా? మీరు అట్లు చేయలేరు. మీరు చూడగలుగుచున్నప్పుడు, మీ చేతితో తడువులాడలేరు. చూశారా? మీరు మనిషి అయ్యుండగా మీరు ఒక కుక్కలాగ ఉండలేరు. చూశారా? మీరు ఆ విధంగా చేయబడ్డారు అంతే.

మరియు దేవుడు కూడా, ఎల్లప్పుడూ, కాలములలో, యెషయా, యిర్మియా మరియు, ఏలీయా ద్వారా, ఆ గతించిన కాలములన్నిటిలో అట్లే చేసెను. ఆ మతాచార సంబంధమైన గుంపు సమస్తమును కలగలుపు చేసినప్పుడు, ఆయన ఒక ప్రవక్తను పంపుతాడు, ఎక్కడినుండో అతణ్ణి లేపుతాడు. అతడు వారియొక్క ఏ పరిస్థితులకు చెందియుండక, ఆయనయొక్క వాక్యమును పలుకుతాడు. రంగం మీదనుండి పిలువబడి, మరియు వెళ్ళిపోతాడు, వారు దేవుని సత్యము కొరకు నిలబడే కరుకైన మనుష్యులు. మరియు ఎల్లపుడూ మీరు అతణ్ణి గుర్తుపట్టగల విధానము ఇదే. ఏమిటనగా అతడు ఇట్లు చెప్పాడు, “మీలో ఆత్మ సంబంధి గాని ప్రవక్త గాని ఉన్నయెడల...”

136 ఇప్పుడు, ప్రవక్తలు. సంఘములో “ప్రవచన వరము” అనునది ఒకటున్నది; అయితే ఒక ప్రవక్త మాత్రం ఆ ఘడియ కొరకు ముందుగా నిర్ణయించబడి మరియు ముందుగా ఏర్పరచబడినవాడై యుంటాడు. చూశారా? అవును, అయ్యా. ఇప్పుడు, ఒక ప్రవచనము బయలువెళ్ళినట్లైతే, సంఘము దానిని పొందుకోవడానికి ముందు ఇద్దరు లేదా ముగ్గురు కూర్చొని, అది సరియైనదా కాదా అని తీర్పు తీర్చవలసియున్నది.

137 కానీ ఒక ప్రవక్త ఎదుట ఎవ్వరూ కూర్చోరు, ఎందుకనగా అతడు——అతడు ఖచ్చితంగా దేవునియొక్క వాక్యమైయున్నాడు. తన దినమునకు అతడు ఆ వాక్యమైయున్నాడు. దేవుడు ప్రతిభింబింపబడుటను మీరు చూస్తారు. ఇప్పుడు, ఆ మతాచార గందరగోళము నుండి వధువును బయటకు తీసుకొనివచ్చుటకు, దేవుడు అంత్య దినములలో మనకు మరలా దానిని పంపుతాడని వాగ్దానం చేశాడు, అది చేయబడగల ఒకేఒక్క మార్గం అదేయైయున్నది.

138 లేదా అది ఎన్నడూ జరుగదు; సంఘము క్రీస్తును స్వీకరించలేదు. పెంతెకొస్తులమైన మనము, సంఘము ఈనాడు ఉన్నటువంటి పరిస్థితిలో, మనము ఈ వర్తమానమును కొనసాగించలేము. ప్రతీ ఒక్కరూ ఒకరికొకరు విరోధంగా ఉండి, మరియు మతాచార సంబంధముగా, ఆ మిగతావన్నీ జరుగుచుండగా, ఈనాడు వారున్న పరిస్థితిలో మనము ఏ విధంగా అంత్య కాలములో కొనసాగగలము? ఓ, కనికరము! అది ఒక గందరగోళం. అది సంఘశాఖలలోనికి వెళ్ళిపోయినది. మరియు ఏ సమయములోనైనా... అది ఆ విధంగా లేదని చెప్పమని అని——అని——ఏ చరిత్రకారుడినైనా నేను అడుగుచున్నాను. భూమి మీద ఒక వర్తమానము బయలువెళ్ళిన ప్రతి సారి, మరియు వారు దానిని సంస్థాగతము చేసినప్పుడు, అది సరిగ్గా అక్కడే మరణించినది. మరియు వారందరు చేసిన అదే కార్యమును పెంతెకొస్తు, బయటకు వచ్చిన పెంతెకొస్తు చేసినది.

139 అసెంబ్లీ అఫ్ గాడ్ వారైన మీరు, మీ పూర్వీకులు, ఆ పాత జనరల్ కౌన్సిల్ లో ఉన్న, ఆ సంస్థలలోనుండి బయటకు వచ్చినప్పుడు, కేకలు వేసి మరియు

దేవుని స్తుతించి, మరియు ఆ కార్యములను ఖండించారు. మరియు మీరు, "కుక్క తన వాంతికి తిరిగినట్లు, మరియు పంది దాని బురదలోకి దొర్లినట్లు," తిరిగి వెళ్ళి వారు చేసిన అదే కార్యమును చేశారు. మరియు ఇప్పుడు ఎంత మతాచార సంబంధముగా మారిపోయారంటే, కనికరముగల మీ అంతరంగములను మూసివేసుకున్నారు. కనీసం, కొద్దిగైనా మీతో కలిసియుండటానికి ముందే ఒక సహవాసపు కార్డును కలిగియుండవలసియున్నది.

140 ఏకత్వం వారైన, మీరు, దేవుడు మీకు అటువంటి ఒక వర్తమానం ఇచ్చాడు, మరియు మీరు ముందుకు కొనసాగడానికి బదులు, మరియు దీనులుగా ఉంటూ సాగిపోవడానికి బదులు, మీరు వదులైపోయి మరియు మీ గుంపును సంస్థాగతం చేశారు. మరి మీరంతా ఎక్కడ ఉన్నారు? ఒకే గంపలో ఉన్నారు. అది ఖచ్చితం.

మరియు దేవుని ఆత్మ, సాగిపోవుచున్నాడు. "ప్రభువగు నేనే దానిని నాటియున్నాను. రాత్రింబవళ్ళు, నేను దానికి నీరు పోయుదును. ఎవరైనా-..." ఈ సంగతులు ఉండుటకు ఆయన నిర్ణయించాడు, మరియు ఆయన దీనిని తప్పక పంపవలసియున్నది.

141 ఆయన పరలోకము నుండి దిగివచ్చుటను ప్రారంభించినప్పుడు, మొదట వచ్చే విషయమేమిటంటే, ఒక ఆర్భాటము ఉంటుంది. అదేమిటి? అది ప్రజలను సమకూర్చుటకు, ఒక వర్తమానమైయున్నది. మొదటిగా, ఒక వర్తమానము వస్తుంది. ఇప్పుడు, దివిటీలను-చక్కపరచుకొను సమయము, "లేచి మీ దివిటీలను చక్కపరచుకొనుడి." అది ఏ జామువైయున్నది? ఏడవది, ఆరవది కాదు. ఏడవది, "ఇదిగో, పెండ్లి కుమారుడు వచ్చియున్నాడు. లేచి మీ దివిటీలను చక్కపరచుకొనుడి." మరియు వారు అట్లు చేశారు. వారిలో కొందరు వారి దివిటీలలో అసలు నూనె లేనేలేదని కనుగొన్నారు. చూశారా? అయితే అది దివిటీలను-చక్కపరచుకొను సమయమైయున్నది.

అది మలాకీ 4 సమయమైయున్నది. ఆయన వాగ్దానము చేసిన-... లూకా 17 అయ్యున్నది. అది——అది యెష-...లేఖనములో, ఈ దినము కొరకై పరిపూర్ణముగా సరిపోవునట్టి ఆ ప్రవచనమంతయు, అది సరిగ్గా మన యెదుట జీవించడాన్ని మనము చూస్తున్నాము. ఎటువంటి-...

142 ఈ సంగతులు జరగడాన్ని చూడండి, నా ప్రియమైన సహోదరుడా, సహోదరీ. అలా కానిచో, ఇప్పుడే నేను ఈ వేదిక మీద చనిపోగలనని పరలోకమందున్న దేవునికి తెలుసు. మీరు——మీరు కేవలం కొద్దిసేపు ఇక్కడ ఉండవలసియున్నది. అది అసలు-...పరలోకమునుండి దేవుడు దిగివచ్చి, ప్రజల గుంపులయెదుట నిలబడి, మరియు అక్కడ నిలుచొని, ఆయన ఎప్పుడూ చేసినట్లే తనను తాను బహిరంగముగా తెలియజేసుకొనుటను మీరు చూసినప్పుడు, అది మహత్తరమైన విషయమైయున్నది. మరియు ఈ బైబిలు గ్రంథము తెరువబడియుండగా, అది సత్యమైయున్నది. చూశారా? నిజము. మనము అక్కడే ఉన్నాము.

143 మరియు ఆ సంఘశాఖా పద్ధతి మరణించియున్నది. అది గతించిపోయినది. అది మరలా ఎన్నడూ తిరిగి లేవదు. అది దహించబడుతుంది. పొలములో మీరు ఆ పొట్టుతో దానినే చేస్తారు. దానినుండి దూరంగా పొండి. క్రీస్తులోనికి ప్రవేశించండి. "నేను మెథడిస్టుకు చెందియున్నాను. నేను బాప్టిస్టుకు

చెందియున్నాను. నేను పెంతెకొస్తుకు చెందియున్నాను," అని చెప్పకండి. మీరు క్రీస్తులోనికి ప్రవేశించండి.

మీరు క్రీస్తులో ఉన్నయెడల, ఇక్కడ వ్రాయబడియున్న ప్రతీ వాక్యమును మీరు నమ్ముతారు. ఎవరు ఏమి చెప్పారన్నది నేను లెక్కచేయను. మరియు అప్పుడు దేవుడు ఆ కార్యమును నెరవేర్చుతాడు. మీరు, ఎందుకనగా, వాక్యముపైన ఆయన ఆత్మను కుమ్మరించినప్పుడు, ఏమి జరుగుతుంది? సరిగ్గా ఏ విత్తనము మీదయైనా నీళ్ళు పోసినట్లే అది ఉంటుంది. అది బ్రతుకుతుంది, మరియు అది దాని జాతి ప్రకారమైనదానిని తీసుకొనివస్తుంది.

144 మీరు ఇట్లంటారు, "నేను బాప్తిస్మమును, పరిశుద్ధాత్మను పొందుకున్నాను." ఏ విధంగా కూడా, దాని అర్థం మీరు రక్షించబడ్డారని కాదు.

145 ఇటు చూడండి. మీరు ఒక త్రియేక జీవియైయున్నారు. మీరు అట్లున్నారు. *ఈ* చిన్నవాడి లోపల ఇక్కడ అంతరాత్మ ఉన్నది, తరువాతది ఆత్మ, మరియు ఆ తరువాతది శరీరము. ఇప్పుడు, మీ భూసంబంధమైన నివాసముతో వ్యవహరించుటకు, ఈ శరీరములో మీరు ఐదు ఇంద్రియములను కలిగియున్నారు. ఆ మిగతావాటితో అది సంబంధం కలిగియుండదు. ఇక్కడ, ఆత్మయొక్క ఐదు ఇంద్రియాలను మీరు కలిగియుంటారు: అవి, ప్రేమ మరియు మనసాక్షి, మరియు మొదలగునవి. అయితే మీరు జీవించేది ఇక్కడ దీనిలో యైయున్నది. మీరు అదేయైయున్నారు.

146 "వర్షము నీతిమంతుల మీదను అనీతిమంతుల మీదను కురియును," అని యేసు చెప్పలేదా? ఇక్కడ ఒక పల్లేరుగాయను, మరియు అక్కడ ఒక గోధుమను నాటండి, మరియు వాటికి నీళ్ళు పోయండి, మరియు వాటికి ఎరువులు మరియు అటువంటివాటిని పెట్టండి, ఆ రెండు ఒకే నీటి ద్వారా బ్రతుకవా? నిశ్చయంగా. సరే, అదేమిటి? వాటిలో ఒకటి పల్లెరుగాయను కాస్తుంది, ఎందుకనగా అది అదేయైయున్నది. ఆ పల్లెరుగాయ కూడా సరిగ్గా గోధుమలాగానే దాని చేతులెత్తి మరియు కేకలు వేస్తుంది.

147 బైబిలు గ్రంథము, "అంత్య దినములలో అబద్ధ క్రీస్తులు వస్తారు" అని చెప్పలేదా? ఇప్పుడు "అబద్ధ యేసులు," కాదు. "అబద్ధ క్రీస్తులు," అభిషేకించబడినవారు, వాక్య విషయములో తప్పుడుగా అభిషేకించబడినవారు; వాక్యమునకు కాదు గాని, సంఘశాఖ పరంగా అభిషేకించబడినవారు.

ఏలయనగా, వాక్యము దానిగూర్చి అదే సాక్ష్యమిస్తుంది. దానికి మరేదియు అవసరం లేదు. అది దానికదే సాక్ష్యమిస్తుంది.

"మరియు అబద్ధపు అభిషక్తులు వస్తారు." దానిపై నా టేపును మీరు కలిగియున్నారు. మరియు ఆ అభిష-...

ఓ, మీరు వారిలో ఒకరిని పిలిచి, ఇట్లన్నయెడల, "ఓ, నీవు, నీవు యేసువా?"

"ఓ, నిశ్చయంగా కాదు." వారు దానిని అంగీకరించరు.

148 అయితే "ఓ, మహిమ! నేను అభిషేకమును కలిగియున్నాను!" అనే విషయానికి వస్తే మాత్రం అది నిజమైన అభిషేకమేయైయున్నది. గుర్తుంచుకోండి,

కయపు కూడా, దానిని కలిగియుండి, మరియు ప్రవచించాడు. అలాగే బిలాము కూడా దానిని కలిగియుండి, మరియు ప్రవచించాడు.

అయితే లోపలున్న, *ఈ* విషయంతో దానికి ఎటువంటి సంబంధము లేదు. అది దేవుని విత్తనమైయ్యుండి, ముందుగా నిర్ణయించబడి, ఆదినుండి ఆయనయొక్క జన్యువు అయ్యుంటే తప్ప, మీరు నశించినట్లే. మీరెంతగా కేకలు వేసి, భాషలతో మాట్లాడి, పరుగెత్తి, అరిచినా గాని నేను లెక్కచేయను. దానికి దీనితో ఎటువంటి సంబంధము లేదు.

ఆ మిగతావాటితోపాటు సమంగా ఒక పల్లేరుగాయ లెక్కించబడవచ్చును. అన్యులు లేచి, కేకలువేసి, మరియు భాషలతో మాట్లాడి, మరియు—మరియు మానవ పుర్రెనుండి రక్తమును త్రాగి, మరియు దయ్యాన్ని పిలవడం నేను చూశాను. చూశారా? కావున మీరు...అటువంటి భావోద్వేగములు మరియు అటువంటి సంగతులేవైనా, వాటిని మర్చిపోండి.

అది మీ హృదయము ఆ వాక్యములో ఉండుటయైయున్నది, మరియు అది క్రీస్తే. దానిని అక్కడకు తీసుకురండి, మరియు అది ఏ ఇతర విత్తనము వలెనే తెరుచుకున్నప్పుడు, అది దానినది తెలియజేసుకోవడాన్ని గమనించండి, మరియు అది జీవించుచున్న కాలమునకు దానినది తెలియపరచుకుంటుంది.

149 లూథరు ఒక రెమ్మను తప్ప మరి దేనిని తీసుకురాలేడు. ఈ ఇతరులు ఈ ఇతరమైన వాటినే తీసుకొనిరాగలరు. మనమిప్పుడు గోధుమ కాలములో ఉన్నాము.

లూథరుయొక్క నిజమైన లూథరన్లు నిజమైన లూథరన్లను తీసుకురావలసియున్నది. నిజమైన పెంతెకొస్తు నిజమైన పెంతెకొస్తును తీసుకురావలసియున్నది. అంతే. అయితే మనము ఆ కాలాన్ని దాటియున్నాము, మరియు ఇంకా ముందుకు వెళ్ళుచున్నాము.

150 క్యాథలిక్ సంఘము, పెంతెకొస్తులను ప్రారంభించినదని, మీకు, తెలుసా? మరియు పెంతెకొస్తు సంఘము రెండు వేల సంవత్సరాలు నిలిచియుంటే, అది ఇప్పుడున్న క్యాథలిక్కు కంటే అధ్వాన్నమైన స్థితిలో ఉంటుంది. అది ఖచ్చితంగా వాస్తవము. నేను ప్రేమించే, నా సహోదరీలకు, నా సహోదరులకు నేను దానిని చెప్పుచున్నాను. మరియు దేవుడికి అది తెలుసు. అయితే స్నేహితులారా, గుర్తుంచుకోండి, నేను మిమ్మల్ని ఆవలిన తీర్పు వద్ద కలుసుకొనవలసియున్నది. మరియు అది ఎంతో దూరములో లేకపోవచ్చును. నేను ఏది సత్యమైయున్నదో దాని గూర్చి సాక్ష్యమివ్వవలసియున్నాను.

151 నేను మీతో కూడా కూటములకు వచ్చి, రోగుల కొరకు ప్రార్థిస్తున్నప్పుడు, అది బాగానే ఉండియున్నది. కానీ, నేను ఒక వర్తమానముతో వచ్చినప్పుడు మాత్రం! ఏ వర్తమానమైనా వచ్చినప్పుడు, అది ఒక నిజమైన వర్తమానమైనయెడల...

అవి దేవునియొక్క అసలైన, నిజమైన అద్భుతాలైయ్యుండి, మరియు సరిగ్గా ఆ సంఘసంస్థకే వ్రేలాడబడియున్నయెడల, అది దేవుని నుండి వచ్చినది కాదని మీరెరుగుదురు, ఎందుకనగా ఆ విషయము ఇదివరకే తేల్చివేయబడినది.

ఆ ప్రజల దృష్టిని ఆకర్షించుటకు, యేసు వెళ్ళి మరియు రోగులను స్వస్థపరచాడు, తరువాత ఆయనయొక్క వర్తమానము వచ్చినది. అది నిజము.

దేవుడు పరిచయం చేయబోయే ఏదో ఒక విషయమును అది కలిగియుండవలసియున్నది. ఆయన కేవలం...దైవిక స్వస్థత, ఆయన చేసినట్టి అటువంటి అద్భుతాలు, కేవలం ప్రజల దృష్టిని ఆకర్షిస్తాయి. దానిలో ప్రాముఖ్యమైన విషయము వర్తమానమే. ఇక్కడి నుండి వచ్చేది, అదేయైయున్నది. వారు కూర్చొని మరియు ఆయన చెప్పేది వినునట్లు, ఆయన ప్రజలయొక్క మంచితనాన్ని సంపాదించుకొనుటకు ప్రయత్నిస్తున్నాడు, చూడండి, ఎందుకనగా జీవము కొరకు నిర్ణయించిబడిన కొందరు అక్కడ ఉన్నారు.

కొన్ని గింజలు, గోధుమలు నేల మీద పడినవి, పక్షులు వాటిని ఎత్తుకొనిపోయినవి. మరియు కొన్ని ముండ్లపొదలలో పడినవి. మరియు కొన్ని సిద్ధపరచబడిన నేలలో, ముందుగా-సిద్ధపరచబడిన నేలలో పడినవి, మరియు అవి మొలకెత్తినవి.

152 ఇప్పుడు, మొదటి కార్యము, ధ్వనించుటయైయున్నది. మొదటి కార్యము ఒక బూర మరియు ఒక...లేదా ఒక స్వరము...ఒక ఆర్భాటమైయున్నది; మరియు పిదప ఒక స్వరము; మరియు పిదప ఒక బూర.

ఆర్భాటము: ఒక వర్తమానికుడు ప్రజలను సిద్ధపరచుటయైయున్నది.

రెండవది పునరుత్థానముయొక్క స్వరమైయున్నది: అదే స్వరము, అది, పరిశుద్ధ యోహాను 11:38-44 లో, లాజరును సమాధినుండి పిలిచిన అదే పెద్ద స్వరము.

వధువును సమకూర్చడము; మరియు పిదప మృతుల పునరుత్థానము, చూడండి; దానితో కొనిపోబడుటకైయున్నది. ఇప్పుడు ఈ మూడు కార్యములు జరుగుటను గమనించండి. తరువాత కార్యము ఏమిటి? ఒక బూరయైయున్నది. ఒక స్వరము...ఒక ఆర్భాటము; ఒక స్వరము; ఒక బూర.

153 ఇప్పుడు, మూడవ కార్యము, ఒక బూరయైయున్నది. అది, ఎల్లప్పుడు, ఆ బూరల పండగ వద్ద, ప్రజలను ఆ పండుగకు పిలచుటయైయున్నది. మరియు అది వధువుయొక్క విందు, ఆకాశములో వధువుతో గొఱ్ఱెపిల్లయొక్క విందుయైయుంటుంది. చూశారా?

154 మొదటిగా వచ్చే కార్యము వధువును ఏకముగా పిలచుచున్న, ఆయన యొక్క వర్తమానమైయున్నది. తదుపరి కార్యము నిద్రించుచున్న వధువు; గడిచిన ఆ—ఆ ఇతర కాలములలో, మరణించివారియొక్క పునరుత్థానమైయున్నది, వారు ఏకముగా కొనిపోబడతారు. మరియు ఆ బూర, ఆకాశములో, పరలోకములో విందైయున్నది. ఏమిటి, స్నేహితులారా, జరిగే కార్యము అదేయైయున్నది.

155 మనము సరిగ్గా అక్కడే ఉన్నాము, ఇప్పుడు సిద్ధంగా ఉన్నాము. ఒక్కటే విషయమేమిటంటే, బయటకు వచ్చుచున్న సంఘము, పరిపక్వము చెందుటకు, కుమారుని యెదుట పడియుండవలసియున్నది.

ఆ గొప్ప కూడిక, కొంత సమయం తర్వాత జరుగుతుంది. గోధుమ, ఆ పొట్టు కాల్చివేయబడుతుంది, అయితే గింజలు కొట్లలోనికి చేర్చబడతాయి. చూశారా?

156 మీరు గ్రుడ్డివారైన ప్రజలు కారు. మీరు—మీరు వివేకముగల ప్రజలైయున్నారు.

మరియు నేనిక్కడ నిలబడి మరియు స్వంత అభిప్రాయముల కొరకు ఆ సంగతులను చెప్పినయెడల ఏమౌతుంది? అది జీవమైయున్నది గనుక నేను వాటిని చెప్పుచున్నాను, వాటిని చెప్పినందుకు నేను దేవునికి లెక్క చెప్పవలసియుంది గనుక చెప్పుచున్నాను. మరియు నేను వాటిని తప్పక చెప్పవలసియున్నది. మరియు నా వర్తమానము...ఆ వెనుక స్వస్థత మరియు అటువంటివి, అవి కేవలం ప్రజలను ఆకర్షించుటకేయని ఎల్లప్పుడూ ఎరిగియున్నాను వర్తమానము వస్తుందని, ఎరిగియున్నాను. మరియు ఇదిగో అది వచ్చియున్నది. మరియు ఆ ఏడు ముద్రలు, ఆ మర్మములను తెరచినవి, మరియు సంభవించిన సంగతులు అవేనని చూపించినవి. నాకు అది తెలిసియుండలేదు.

157 అయితే సరిగ్గా నాతో నిలబడియుండినవారు, సరిగ్గా ఇప్పుడు ఇక్కడ ఉన్నారు. నేను ఆ ప్రసంగమును బోధించుటను, మీరందరూ వినియున్నారు: *అయ్యలారా, ఎంత సమయమైనది?* ఆ ఉదయమున, అది ఎక్కడ ఉంటుందని అది చెప్పినదో, సరిగ్గా అక్కడే పరలోకము నుండి వచ్చిన ఏడుగురు దూతలు, అక్కడే నిలబడియున్నారు. మరియు వారు పైకి వెళ్ళుచుండగా, మరియు సుడిగాలి వారిని అక్కడికి పైకి తీసుకొనిపోవుచున్నది, మేము నిలబడి, వారు వెళ్ళిపోవుచుండగా చూస్తూ ఉన్నాము, దేశమందంతట, మెక్సికో వరకు, విజ్ఞానశాస్త్రము దాని ఫోటోను తీసినది.

158 మరియు అక్కడ, నేను గమనించుచుండగా, ఒక దినమున, ఈ ఏడు సంఘ కాలములను నేను బోధించడం ప్రారంభించినప్పుడు, గొప్ప వేదాంతియైన, జాక్ మూర్ కు నేను ఫోను చేసి, ఇట్లన్నాను, "జాక్, అక్కడ నిలబడియున్న ఈ వ్యక్తి ఎవరు? 'తెల్లని ఉన్నివంటి తలవెంట్రుకలను కలిగియుండి, మనుష్యకుమారుని పోలిన ఒక వ్యక్తి అక్కడ నిలబడియున్నాడు.'" నేను ఇట్లడిగాను, "ఆయన ఒక యవ్వనస్థుడు, మరి తెల్లని ఉన్నిని పోలిన తలవెంట్రుకలు ఆయన ఎలా కలిగియుండగలడు?"

159 అతడు ఇట్లు చెప్పాడు, "సహోదరుడా బ్రెన్హామ్, అది ఆయనయొక్క మహిమ శరీరమైయున్నది." అది తట్టలేదు.

కానీ నేను గదిలోనికి వెళ్ళి మరియు ప్రార్థించడం మొదలు పెట్టినప్పుడు, అదేమిటన్నది ఆయన నాకు తెలియజేశాడు. చూశారా?

160 ఆయన కేవలం ఒక మనిషి కాదు గాని, దైవమైయున్నాడని నేను ఎల్లప్పుడూ బోధించాను. ఆయన శరీరధారియైన దేవుడైయున్నాడు: దేవుడు, దేవునియొక్క, ప్రేమ అనే గుణలక్షణము; దేవునియొక్క దిగివచ్చిన ఆ గొప్ప గుణలక్షణములు, ఇక్కడ భూమి మీద ప్రదర్శించబడినవి. యేసు దేవునియొక్క ప్రేమయైయున్నాడు, అది యెహోవా స్వయంగా తానే నివసించుటకు ఒక శరీరమును నిర్మించినది. ఆయన శరీరమందు దైవత్వముయొక్క సర్వసంపూర్ణతయై యున్నాడు. దేవుడు ఏమైయుండెనో, ఆయన ఆ శరీరముగుండా ప్రత్యక్షపరిచాడు. ఆయన వధువును తన—తన—తన రక్తముతో కడుగగల్గునట్లు, ఆ శరీరము మరణించవలసియుండెను.

161 మరియు గమనించండి, వధువు కడుగబడి, క్షమించబడుట మాత్రమే కాదు గాని, ఆమె నీతిమంతురాలిగా తీర్చబడినది. చూశారా? దాని భావమేమిటో

చూడటానికి *నీతిమంతులుగా తీర్చబడుట,* అనే పదమును మీరు ఎన్నడైనా పరీక్షించారా?

ఇప్పుడు, ఉదాహరణకు, నేను త్రాగుచున్నానని, నేను చెడ్డ కార్యములు చేస్తున్నానని సహోదరుడు గ్రీన్ విన్నట్లైతే, పిదప నేను దానిని చేయలేదని అతడు కనుగొన్నప్పుడు, అప్పుడతడు వచ్చి, ఇట్లన్నాడనుకోండి, "సహోదరుడా బ్రెన్హామ్, నేను నిన్ను క్షమిస్తున్నాను."

162 "నీవు నన్ను క్షమిస్తున్నావా? నేను అసలు దానిని చేయనేలేదు. దేనిని గూర్చి నీవు నన్ను క్షమిస్తున్నావు?" చూశారా? కాని నేను దోషినైనయెడల, అప్పుడు నేను క్షమించబడవచ్చును; అయితే నేనింకను నీతిమంతుడను కాను, ఎందుకనగా నేను దానిని చేశాను.

అయితే *నీతిమంతునిగా తీర్చబడుట* అనే పదముకు అర్థం "నీవు అసలు ఎన్నడూ, దానిని చేయనట్లే." నీతిమంతుడుగా తీర్చబడుట! మరియు పిదప యేసు క్రీస్తుయొక్క రక్తము పాపము నుండి మనలను ఎంతగా శుభ్రపరుస్తుందంటే, అది దేవునియొక్క మరచిపోవుట అనే గ్రంథములో పెట్టబడుతుంది. ఆయన ఒక్కడు మాత్రమే దానిని చేయగలడు.

163 మనము చేయలేము. మనము క్షమించగలము కాని మరచిపోలేము. నేను నిన్ను క్షమించవచ్చును, కానీ నీవు ఈ చెడ్డ కార్యములను చేశావని నాకు ఎల్లప్పుడూ గుర్తుంటుంది. అటువంటప్పుడు, నీవు క్షమించబడ్డావు కానీ; నీవు నీతిమంతునిగా తీర్చబడలేదు.

అయితే, దేవునియొక్క దృష్టిలో, వధువు నీతిమంతురాలిగా తీర్చబడినది. మొదటిగా, ఆమె అసలు దానిని చేయనేలేదు. ఆమేన్. సద్గుణశీలుడైన దేవుని కుమారునితో ఆమెకు వివాహము చేయబడి, అక్కడ నిలబడియున్నది; మొదటిగా, అసలు పాపమే చేయనిదిగా ఉన్నది. ఎందువలన? ఆమె ముందుగా నిర్ణయించబడినందుకై యున్నది. ఆమె దీనిలోనికి పట్టబడినది. మరియు ఇప్పుడు ఆమె సత్యమును విని ముందుకు వచ్చినప్పుడు, రక్తము ఆమెను పరిశుద్ధపరచినది. మరియు ఆమె నీతిమంతురాలిగా, అక్కడ నిలబడియున్నది. చూశారా? ఆమె, ఆమెపై, అసలు ఇక ఏ పాపము లేదు.

164 కావున, వర్తమానము వధువును ఏకముగా పిలుస్తుంది, చూడండి, ఆర్భాటము.

మరియు బూర...

అదే వ్యక్తి, ఆయన, ఒక బిగ్గర స్వరముతో, ఆ కేకతో మరియు ఒక స్వరముతో ఆయన కేకవేసి, మరియు లాజరును లేపాడు. ఒక బిగ్గర స్వరముతో ఆయన ఇట్లు కేకవేశాడు, "లాజరు, బయటికి రమ్ము." చూశారా? మరియు ఆ స్వరము నిద్రించుచున్న వధువును, నిద్రించుచున్న మృతులను లేపుతుంది—మేల్కొల్పుతుంది.

165 మరియు ఆ బూర, "ఒక బూర ధ్వనితో." మరియు, అది ధ్వనించినప్పుడు, అది పిలుస్తుంది. ఎప్పుడు కూడా, ఒక బూర ఇశ్రాయేలీయులను బూరల పండుగ వద్దకు పిలిచినది. చూశారా? అది, ఒక పెంతెకొస్తు పండుగయైయున్నది, ఆకాశములో ఘనమైన పండుగైయున్నది; మరియు బూరల పండుగ.

మరియు ఇప్పుడు, ఒక బూర, కూడివచ్చుటకు ఒక పిలుపును ప్రకటిస్తుంది, "విందుకు రండి." మరియు ఇప్పుడు అది—అది ఆకాశములో గొఱ్ఱెపిల్ల విందుయైయున్నది.

ఇప్పుడు గమనించండి: కూడివచ్చుట; మరియు వధువు; బూరల పండుగ; పెండ్లి విందు. సాదృశ్యములలో మనము వాటిని చూశాము. ఇప్పుడు మనము ముగించుకొనుటకు ముందు ఒక్క క్షణం గమనించండి. గమనించండి. సాదృశ్యములలో మనము వాటిని చూశాము.

166 ఇప్పుడు, మీరు చదవగోరినయెడల మత్తయి 18:16 లో, అది ఇలాగు చెప్పబడినది, "సాక్ష్యమిచ్చునవి మూడు," చూడండి, పరిశుద్ధ...మొదటి యోహాను 5:7, మొదలగువాటిలో ఉంటుంది. మూడు అనునది ఎల్లప్పుడూ ఒక సాక్ష్యమైయున్నది. అది సరియేనా? ఏదైనా ఒకటి సరియైనదనుటకు, అది ఒక ధృవీకరణయై యున్నది. సాక్ష్యమిచ్చునవి మూడు. "ఇద్దరు ముగ్గురు సాక్షుల నోట, ప్రతి మాట స్థిరపరచబడవలెను."

167 ఇప్పుడు గమనించండి. మనకు ముగ్గురు సాక్షులున్నారు. మూడు అనునది ఒక సాక్ష్యమైయున్నది. ఇప్పుడు, పాతనిబంధనలో మనకు ఇదివరకే మూడు ఎత్తబడుటలు ఉన్నవి. మీకది తెలుసా? ఒక సాక్ష్యముగా ఉన్నవి. ఇప్పుడు గమనించండి. హనోకు ఒకరు; ఏలీయా మరొకరు; యేసు ఇంకొకరు.

ఇప్పుడు, యేసు, ముఖ్యమైన రాయియైయుండి, ఆయన సాక్ష్యమిచ్చాడు. చూశారా? ఆయన పాతనిబంధనకు మరియు క్రొత్త నిబంధనకు మధ్య ముఖ్యమైన రాయియైయున్నాడు, ఎందుకనగా ఆయన మొదట మరణించి మరియు పిదప ఎత్తబడవలసియుండెను. ఆయన మరణించాడు; జీవము పొందుకొని మరియు ఇక్కడ మనతో నడిచాడు; మరియు పిదప ఎత్తబడ్డాడు. ఎందుకనగా, ఆ రెండింటిని ముడి వేసినటువంటి ఆ ప్రాముఖ్యమైన రాయి ఆయనే. ఆయనయొక్క పునరుత్థానము మరియు ఎత్తబడుట తర్వాత... చూడండి. ఆయన దానిని చేసిన తర్వాత, మరియు అక్కడ, ఆ పాతనిబంధనను ఋజువు చేశాడు. హనోకు కొనిపోబడ్డాడని మనందరికీ తెలుసు. ఏలీయా సుడిగాలిచేత తీసికొనిపోబడ్డాడని మనకు తెలుసు, అది సరియే కదా, ఒక అగ్నిరథములో తీసికొనిపోబడ్డాడు. మరియు యేసు చనిపోయి, పాతిపెట్టబడి, తిరిగిలేచి మరియు ఇక్కడ భూమి మీద జీవించి, మరియు పిదప ఎత్తబడ్డాడు, ఆ ప్రాముఖ్యమైన రాయియైయున్నాడు. సాక్ష్యమిచ్చునవి, మూడు. అది సరియేనా?

168 ఇప్పుడు, ఒక ఎత్తబడుట ఇదివరకే జరిగిపోయినది. మీకు అది తెలుసా? అది, తొందరగా, మనము దానిని చదవగలమేమో చూద్దాం. మత్తయి 27వ అధ్యాయమును తీద్దాము. మరియు మనము మత్తయి, 27వ అధ్యాయంలో 45వ వచనమును తీద్దాము. త్వరగా దానిని తీసి, మరియు ఒకవేళ—ఒకవేళ మనము దీని నుండి కొద్దిగా ఏదైనా పొందుకోగలమేమో చూద్దాము, ఇది మనకు కొంత సహాయపడవచ్చును, త్వరగా చూద్దాం. 27:45, నేనిక్కడ వ్రాసుకొనియున్నానని, నేను నమ్ముచున్నాను. మనం చదువుదాం.

*మధ్యాహ్నం మొదలుకొని మూడు గంటల వరకు ఆ దేశమంతటను చీకటికమ్మెను...*

*ఇంచుమించు మూడు గంటలప్పుడు యేసు ఏలీ, ఏలీ, లామా సబక్తాని అని బిగ్గరగా కేకవేసెను-...? మరి ఆ మాటకు అర్థం,...నా దేవా, నన్నెందుకు చెయ్యి విడచితివి?*

*అక్కడ నిలిచియున్నవారిలో కొందరు,...దానిని విని, మరియు, ఈ మనుష్యుడు ఏలీయాను...పిలచుచున్నాడనిరి.*

*వెంటనే వారిలో ఒకడు పరుగెత్తుకొని పోయి, మరియు స్పంజీని తీసుకొని, మరియు చిరకలో ముంచి, మరియు రెల్లున తగిలించి, మరియు దానిని ఆయనకు త్రాగుటకిచ్చెను.*

*తక్కినవారు,...ఏలీయా అతని రక్షింప వచ్చునేమో చూతమనిరి.*

*యేసు, మరలా, బిగ్గరగా కేక వేసి...ప్రాణము విడిచెను...*

"బిగ్గరగా వేసిన ఒక కేక." బిగ్గర కేక! గమనించండి.

యేసు, మరణించుచున్నప్పుడు, *బిగ్గరగా కేక వేసి, ప్రాణము విడచెను.*

*మరియు, అప్పుడు, దేవాలయపు తెర పైనుండి క్రిందివరకు రెండుగా చినిగెను; భూమి వణికెను, బండలు బద్దలాయెను;*

*మరియు సమాధులు తెరవబడెను; నిద్రించిన అనేకమంది... పరిశుద్ధుల శరీరములు లేచెను,*

*ఆయన లేచిన తరువాత, వారు సమాధులలో నుండి బయటకి వచ్చి పరిశుద్ధ పట్టణములో ప్రవేశించి, అనేకులకు అగపడిరి.*

169 ఒక ఎత్తబడుట జరిగిపోయినది.

పాతనిబంధనలో మూడు జరిగినవి, అవి, ప్రభువుయొక్క వాక్యము ఎవరి యొద్దకు వచ్చెనో ఆ సిద్ధపడినవారికైయున్నవి. చూశారా? ప్రభువుయొక్క వాక్యము హనోకు వద్దకు వచ్చెను. ప్రభువుయొక్క వాక్యము, తన ప్రవక్తయైన ఏలీయా వద్దకు వచ్చెను. చూశారా? ప్రభువుయొక్క వాక్యము యేసుయైయుండెను. చూశారా?

170 పాతనిబంధనలో, ఇప్పుడు ఈ ఎత్తబడుట మొదట జరిగినప్పుడు, ఆ పాతనిబంధన భక్తులను గమనించండి. 50వ వచనము గమనించండి. ఆయనయొక్క గొప్ప స్వరము పాతనిబంధనలోని పరిశుద్ధులను లేపినది అది సరిగ్గా ఆ గొప్ప స్వరము యేసును...లేదా లాజరును లేపినట్లే ఉన్నది. చూశారా? ఆ గొప్ప స్వరము లేపినది.

మరియు రెండవది రెండవ థెస్సలోనికయ, 4వ అధ్యాయంలో నెరవేరినది. మనము దానిని తీసుకొని, ఒకసారి చదువుదాము. కొద్ది నిముషాల క్రితమే మనం దానిని చదివాము. చూశారా

*...సహోదరులారా...నిద్రించినవారిని గూర్చి, వారిని...గూర్చి, మీరు దుఃఖపడకుండు నిమిత్తము, మీకు తెలియకుండుట, నాకు ఇష్టములేదు...*

అది మొదటి థెస్సలొనీకయులు 4:12 నుండి 18 వరకు. అది, అది రెండవ ఎత్తబడుటగా ఉంటుంది. రెండవ ఎత్తబడుట వధువు కొనిపోబడుటయైయున్నది.

171 పాతనిబంధన పరిశుద్ధులు ఆయన సన్నిధిలోనికి వెళ్ళారు, పరదైసులోనికి వెళ్ళిపోయారు. మరియు ఆయన కేకవేసి తన ఆత్మను అప్పగించుకున్నప్పుడు, ఆయనయొక్క గొప్ప స్వరమునకు, పాతనిబంధన పరిశుద్ధులు ఆరోహణమైయ్యారు; ఎందుకనగా (ఎందుకు?) ఆ పరిపూర్ణమైన గొఱ్ఱెపిల్ల వస్తుందని నమ్ముచు, వారు వేచియున్నటువంటి, వారి పాపముల యొక్క ఆ ప్రాయశ్చిత్తపు బలి, ఆయనేయైయున్నాడు. వారు ఆ బలిని, అనగా ఆ గొఱ్ఱెపిల్లను అర్పించారు. మరియు ఆయన మరణించి మరియు ఆత్మను అప్పగించుకున్నప్పుడు, ఆయన గొప్ప స్వరముతో కేక వేసాడు, మరియు ఆ పాత నిబంధన పరిశుద్ధులు మేల్కొన్నారు.

ఇక్కడ ఆ ఆర్భాటమును మరియు ఆ స్వరమును గమనించండి, ఆయన రాకడలో అదే విధంగా ఉన్నది. చూశారా?

"ఆత్మను అప్పగించుకొనెను." మరియు ఆయన అట్లు చేసినప్పుడు, ఆ బలి పరిపూర్ణమైనదై యున్నది, మరియు పరదైసు ఖాళీయైనది. మరియు పాతనిబంధన పరిశుద్ధులు మరలా భూమి మీదికి వచ్చారు, భూమి మీద నడిచారు, మరియు ఆయనయొక్క ఎత్తబడుటలో, ఆయనతోపాటు లోపలికి ప్రవేశించారు.

172 దావీదు, అక్కడ ఇట్లు చెప్పియున్నాడు, "పురాతనమైన గుమ్మములారా, మీ తలలు పైకెత్తుకొనుడి; మరియు మీరు లేవనెత్తుకొనుడి." "ఆయన చెరను చెరగా పట్టుకొనిపోయి, మనుష్యులకు ఈవులను అనుగ్రహించెను," మరియు ఆ పాతనిబంధన పరిశుద్ధులు ఆయనతో కూడ లోపలికి వెళ్ళిరి.

173 వారు ఇట్లన్నారు, "నీతిగల ఈ రాజు ఎవరు?"

174 "మహిమగల ప్రభువు, సైన్యములకు అధిపతి." గొప్ప సైన్యము, ఇదిగో వారు ఇక్కడ లోపలికి, వచ్చారు. "యేసు చెరను చెరగా కొనిపోయెను," మరియు ఇక్కడ ఆయన, ఆ పాతనిబంధన భక్తులతో వచ్చుచున్నాడు. మరియు అక్కడ ఆ నూతన గుమ్మములలోనికి వెళ్ళి, మరియు ఇట్లన్నారు, "నిత్యమైన గుమ్మములారా, పైకెత్తుకొనుడి; మరియు మిమ్మును లేవనెత్తుకొనుడి; మరియు మహిమగల రాజును ప్రవేశింపనీయుడి."

లోపలనుండి వచ్చిన స్వరము, ఇట్లు పలికినది, "మహిమగల ఈ రాజు ఎవరు?"

175 "యుద్ధశూరుడైన యెహోవాయే." ఆ గుమ్మములు తెరచుకున్నవి. "మరియు జయశీలుడైన యేసు, చెరను చెరగా కొనిపోయెను," ఆయనయందు నమ్మికయుంచినవారైయున్నారు, మరియు వాక్యము వారి యొద్దకు వచ్చియుండెను. అక్కడ, ఆ పాతనిబంధన పరిశుద్ధులు వేచి చూస్తూ, అక్కడ ఉండియున్నారు, "ఆయన చెరను చెరగా పట్టుకొని; ఆరోహణమయ్యాడు," పాతనిబంధన పరిశుద్ధులను తీసుకొని మరియు లోపలకు ప్రవేశించాడు. అక్కడ ఒక ఎత్తబడుట, ఇదివరకే జరిగిపోయినది.

176 తదుపరి జరిగే ఎత్తబడుట (రెండవ థెస్సలొనీకయ) సంఘము కొరకైయున్నది, వధువు పునరుత్థానమగుటయైయున్నది, మహిమలోనికి కొనిపోబడుటయైయున్నది. "సజీవులమై నిలిచియుండు మనము," అనగా భూమి మీద ఉన్న శరీరములు, "నిద్రించినవారిని ఆటంకపరచము లేదా అడ్డుకొనము. ఏలయనగా మొదట దేవుని బూర మ్రోగుతుంది, మరియు క్రీస్తునందు మృతులు లేచెదరు." చూశారా? "మరియు సజీవులమై నిలిచియుండు మనము వారితో కూడ ఏకముగా కొనిపోబడెదము."

177 ఒక దినమున, నేను వీధి చివరన నిలబడియున్నాను. మరియు నేను—నేను వీధి మూలన—నేను నిలబడి మరియు యుద్ధ విరమణ దినపు కవాతును చూస్తున్నాను. మరియు వారు వెళ్ళుచుండగా, వీధిలో ముందుకు వెళ్ళుచుండగా, నా చిన్న కుమారుడు, జోసఫ్ తో నేను అక్కడ నిలబడియున్నాను. మొదటిగా, మొదటి ప్రపంచ యుద్ధపు ట్యాంకులు వచ్చినవి, చిన్న పాత యుద్ధ ట్యాంకులైయున్నవి. ఆ తర్వాత క్రొత్త యుద్ధమునకు సంబంధించిన గొప్ప షర్మన్ ట్యాంకులు, మరియు పెద్ద ఫిరంగులు వాటి యొక్క గొట్టముతో, వాటిపై ఒక—ఒక గొట్టపు బ్రేకు, మరియు అటువంటివాటితో వచ్చినవి.

ఆ తర్వాత, సైనికులు వచ్చారు; ఆ—ఆ—ఆ సువర్ణ నక్షత్రముగల తల్లులు వచ్చారు. మరియు పిదప ఒక వేదికవంటిది వచ్చినది...అక్కడకు...సరి, ఒక వేదిక వంటిది అక్కడకు వచ్చినది, మరియు దాని ముందు భాగములో, "తెలియబడని సైనికునికి" అని వ్రాయబడియున్న ఒక సమాధియున్నది. మరియు అక్కడ ఒక—ఒక సైనికుడు నిలబడియున్నాడు, సమాధి వద్ద కాపలాదారుడు నిలబడియున్నాడు. ఒక ప్రక్క నావికా దళము, మరియు మరొక ప్రక్క ఓడ సిపాయి నిలబడియున్నారు. మరియు అక్కడ ఒక విభజన చేయబడియున్నది. మరియు ఆ మరొకప్రక్కన ఒక సువర్ణ నక్షత్రముగల తల్లి కూర్చొనియున్నది. ఆమె తన కుమారుడిని కోల్పోయి యున్నది. అక్కడ ఒక బల్లపై తన తల వాల్చుకొని ఏడుస్తూ, ఒక యౌవనస్తురాలైన భార్య, నిలబడియున్నది. ఒక చిన్న పిల్లవాడు ప్రక్కన కూర్చొనియున్నాడు; మరియు అతని ముఖముపై కన్నీళ్ళు కారుచున్నవి. అతడు తన తండ్రిని కోల్పోయాడు.

నేను ఇట్లనుకున్నాను, "ఎంత దుఃఖకరము! నేనిక్కడ నిలబడి చూస్తున్నాను, ఆ వృద్ధులైనవారిని చూస్తున్నాను, కేవలం కొద్దిమంది సైనికులు మాత్రమే మిగిలియున్నారు; అంగ విహీనులు మరియు వృద్ధులైయ్యుండి, వారియొక్క యూనిఫారమ్ దుస్తులతో, ఆ విధంగా కవాతు చేయుచున్నారు, అయితే వారు అమెరికావారైనందున సగర్వంగా వాటిని ప్రదర్శిస్తున్నారు."

నేను ఇట్లనుకున్నాను, "ఓ, నా దేవా!"

178 ఒక దినమున, పరలోకమునుండి ఒక ప్రేలుడు వస్తుంది, "మరియు క్రీస్తునందు మృతులు మొదట లేతురు." ఆ వెనుక, వేచియుంటున్న ఆ పాతనిబంధన పరిశుద్ధులు, ముందుకు వచ్చి మరియు మొదట అక్కడి నుండి బయటకు వస్తారు, మరియు పునరుత్థానములోనికి వెళ్తారు. మనము నేరుగా వరుసలో చేర్చబడి, ఆకాశంలోకి వెళ్ళిపోతాము; ఈ పాత మర్త్య శరీరములు మార్చబడి మరియు ఆయనయొక్క స్వంత మహిమగల శరీరములుగా చేయబడతాయి. ఈ దినములలో ఏదోఒక రోజు, ముందున్న ఆ ఎత్తబడే

సమయంలో, పరలోకము వైపునకు వెళ్ళుట ప్రారంభమైనప్పుడు అది ఎటువంటి ఒక——ఎటువంటి ఒక కవాతుగా ఉంటుంది కదా, ఓ, సగర్వంగా వారి గుండెల పైన యేసు క్రీస్తుయొక్క రక్తమును చూపిస్తూ, వారు జీవించిన గడియలోని దేవునియొక్క వర్తమానమును ప్రదర్శిస్తూ ఉండుట. సహోదరుడా, మనము అట్టి ఘడియ కొరకు ఎదురుచూస్తున్నాము.

179 ఇప్పుడు ముగింపులో, చూడండి. రెండవ పునరుత్థానము, అంతయు... మొదటిది జరిగిపోయినది. రెండవది సమీపంగా ఉన్నది, సరిగ్గా ఇప్పుడు, ఇప్పుడు జరగనైయున్నది.

180 ఇప్పుడు, మూడవది ప్రకటన 11:11 మరియు 12 లోని ఇద్దరు సాక్షులు. వీరు, యోసేపు తన సహోదరులకు చేసినట్లు, యూదులకు సాక్ష్యమిచ్చుటకు, క్రీస్తుయొక్క ఆత్మతో, తిరిగి వచ్చువారైయున్నారు. మరియు గుర్తుంచుకోండి, "వీరి శవములు మూడు దినములన్నర, వీధిలో పడియుండెను. పిదప జీవాత్మ వారిలోనికి ప్రవేశించి, మరియు వారు ఎత్తబడి, పరలోకమునకు కొనిపోబడ్డారు."

క్రొత్త నిబంధనలోని మూడు ఎత్తబడుటలు అవేయైయున్నవి.

పాత నిబంధనలో మూడు ఎత్తబడుటలు; అవన్నియు గతించిపోయినవి.

181 ఇప్పుడు మనము ఎత్తబడుటల కొరకు, పరిశుద్ధుల యొక్క ఎత్తబడుట కొరకు వేచియుంటూ, సిద్ధంగా ఉన్నాము. అది పలుకబడినది, మరియు అది అట్లే జరగవలసియున్నది. దేవుడు ఏదైనా చెప్పినప్పుడు, "భూమి ఆకాశములు గతించును, కానీ ఆ వాక్యము ఎన్నడూ విఫలమవ్వదు."

182 అక్కడ వెనుక ఆదికాండము 1 లో, దేవుడు పలికినప్పుడు, ఆయన ఇట్లు పలికాడు, "వెలుగు కలుగును గాక," మరియు వెలుగు అనేది కలుగడానికి ముందు వందల సంవత్సరాలు గతించియుండవచ్చు. ఆయన ఇట్లు పలికాడు, "తాటి చెట్టు కలుగును గాక. సింధూర వృక్షము కలుగును గాక. ఎడారి కలుగును గాక. పర్వతము కలుగును గాక. ఇది కలుగును గాక." ఆయన వాటిని పలికాడు, మీరు చూడండి. మరియు ఆయన నోటినుండి, ఒక మాటగా అది బయలువెళ్ళినంతవరకు, అది ప్రత్యక్షపరచబడవలసి యున్నది. అది జరుగవలసియున్నది. ఎప్పుడైతే...

183 పిదప ఒక దినమున, ఆయన తన ప్రజలను బయటకు పిలిచాడు. మరియు ఆయన ఒక అగ్నిస్తంభము ద్వారా, ఒక వెలుగుగా; పరిశుద్ధమైన, పవిత్రమైన అగ్ని ద్వారా, మోషే అను పేరుగల ఒక మనుష్యునితో మాట్లాడినాడు. మరియు మోషే...ప్రజలు మోషేను నమ్మలేదు, గనుక ఆయన ఇట్లు చెప్పెను, "ఈ పర్వతము నొద్దకు వారిని తీసుకొనిరమ్ము."

184 ఆ ఉదయము, ఉరుములు మరియు మెరుపులతో ఆ విధంగా ఉండి, ఆ పర్వతమంతా అగ్నితో నిండియున్నది. మరియు ప్రజలు ఇట్లన్నారు, "మేము నశించిపోకుండునట్లు, మోషేను మాట్లాడనిమ్ము." చూడండి, "దేవుడిని మాట్లాడనీయకుము."

185 దేవుడు ఇట్లన్నాడు, "నేను ఇక మీదట వారితో ఈ విధంగా మాట్లాడను, అయితే నేను వారి కొరకు ఒక ప్రవక్తను లేపుదును. మరియు నేను అతని ద్వారా మాట్లాడతాను, మరియు అతడు చెప్పినది నెరవేరుతుంది. అప్పుడు, మీరు దానిని

వినండి, ఎందుకనగా నేను——నేను అతనితో ఉన్నాను." ఇప్పుడు, ఆయన దానిని పలికాడు. అది నెరవేరుతుందని ఆయన చెప్పాడు.

186 అక్కడ నిలబడియున్న, యెషయా, అను ఈ ప్రవక్తను చూడండి; అతడు, ఒక తెలివైన వ్యక్తి, అతడు ఉజ్జీయాతో కలిసి జీవించాడు గనుక, ఆ రాజు ద్వారా, మంచి సాక్ష్యము పొందియున్నాడు. గొప్పవాడైనటువంటి, ఆ రాజు, ఒకసారి, బోధకునియొక్క స్థానమును తీసుకొనుటకు ప్రయత్నించాడు, మరియు లోపలికి వెళ్ళి, కుష్ఠ వ్యాధితో మొత్తబడ్డాడు.

మరియు వ్యాపారవేత్తలకు నేను చెప్పినది అదేయైయున్నది. ఒక బోధకుని స్థానమును తీసుకొనుటకు ఎన్నడూ ప్రయత్నించకండి. వద్దు, అయ్యా. మీరు ఎక్కడున్నారో సరిగ్గా అక్కడే నిలిచియుండండి. చూశారా? మీరు మీ పనిని చేయండి, దేవుడు ఎక్కడ ఉంచి, ఏమి చేయమని మీకు చెప్పాడో దానిని చేయండి. మీరు ఒక వ్రేలు అయితే, మీరెన్నడూ ఒక చెవి కాలేరు. మీరు ఒక చెవి అయితే, మీరు ఎన్నడూ ఒక ముక్కు అవ్వలేరు, ముక్కు అయితే కన్ను అవ్వలేరు. చూశారా? మీరు మీ స్థానములోనే నిలిచియుండండి.

187 ఈ మధ్యనే, మీరు ప్రసారములో ఈ వర్తమానమును వినియున్నారు: *దేవునికి ఒక సేవ చేయుటకు ప్రయత్నించుట.* దావీదు, అభిషేకించబడిన రాజైయున్నాడు. ప్రజలందరూ, "అది సరియే," అని కేకలువేస్తూ అరుచుచున్నారు. అయితే అతడు దేవునియొక్క ప్రవక్తను ఎన్నడూ సంప్రదించలేదు. మరియు ఒక మనుష్యుడు చనిపోయాడు, మరియు ఆ విషయమంతా పాడైపోయినది. దేవునికి ఏదో మేలు చేయుటకు ప్రయత్నించకండి. దేవుని సమయము వచ్చేవరకు మీరు వేచియుండండి. ఆయన దానిని చేసే విధానములో దానిని రానివ్వండి. "నేను *ఈ* గొప్ప కార్యమును మొదలుపెడతాను. అది *దీనిని* చేస్తుంది." జాగ్రత్త, సహోదరుడా.

188 ఇప్పుడు, దావీదుకు అంతకన్నా బాగానే తెలుసు. ఆ దినమున, దేశములో నాతాను ఉండియున్నాడు. అతడిని, అసలు సంప్రదించనేలేదు. చూశారా? అతడు వందల కొలది మరియు వేల కొలది మందికి సైన్యాధిపతులైనవారిని సంప్రదించాడు. ఆ ప్రజలందరూ కేకలు వేస్తూ, అరుస్తూ, మరియు నాట్యమాడారు. బదులుగా-‐-వారు మతపరమైన కదలిక అంతటినీ కలిగియున్నారు, కానీ అది దేవుని వాక్యముయొక్క వరుసలో మరియు క్రమములో లేదు, గనుక అది విఫలమైపోయినది.

దేవుని వాక్యముయొక్క క్రమములో మరియు ఆ వరుసలో లేనిదేదైనా, అది, విఫలమైపోతుంది. దేవునియొక్క వాక్యము మాత్రమే నిరంతరం నిలిచియుంటుంది. "భూమి ఆకాశములు గతించును గాని, నా మాటలు గతించవు."

189 గమనించండి, ఆ జ్ఞానముగలవాడైన, యౌవనస్థుడైన యెషయా అక్కడ నిలబడియున్నాడు. అకస్మాతుగా, ఆత్మ అతడిని తాకినది. అతడు ఇక వేరే దేనిని పలుకలేడు. అతడు ఒక ప్రవక్తయైయున్నాడు. అతడు ఇట్లు పలికాడు, "ఇదిగో, ఒక కన్యక గర్భవతియగును." "మనకు ఒక కుమారుడు పుట్టెను; ఒక శిశువు పుట్టెను, ఒక కుమారుడు అనుగ్రహించబడెను. ఆలోచన కర్త, సమాధానకర్తయగు అధిపతి, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి అని ఆయనకు పేరు పెట్టబడును.

అంతము...అతని భుజముల మీద రాజ్య భారముండును. అంతము...అతని పరిపాలన అంతము లేనిదైయుండును." ఆ వ్యక్తి జ్ఞానయుక్తంగా ఒక కన్యక గర్భవతియగునని ఎట్లు చెప్పగలడు?

ప్రతియొక్కరు దాని కొరకు ఎదురుచూశారు. అది పలుకబడినది. అది **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** అయ్యున్నది. అది నెరవేరవలసియున్నది, ఎందుకనగా అది దేవునియొక్క వాక్యమైయున్నది. అది సరిగ్గా ఆదికాండములో ఉన్నట్లే ఉన్నది, సముద్రపు అడుగున ఆయన ఆ విత్తనములను నాటినప్పటివలె అది ఉన్నది, అక్కడ "అది నిరాకారముగాను మరియు శూన్యముగాను ఉండెను; చీకటి అగాధ జలములపైన కమ్మియుండెను." చూశారా? అది నెరవేర్పు జరగవలసియుండెను. మరియు ఎనిమిది వందల సంవత్సరముల తరువాత, ఒక దినమున, ఒక కన్యకయొక్క గర్భము దేవుని విత్తనముతో, ఒక సృష్టించబడిన విత్తనముతో గర్భము దాల్చినది. ఆమె ఒక కుమారుడిని కన్నది.

190 అదే కుమారుడు, ఒక దినమున అక్కడ నిలబడినాడు. ఆయన ఇట్లన్నాడు, "లాజరు బయటకు రమ్ము." మరియు నాలుగు దినములుగా మరణించియుండి, కుళ్ళిపోయి, తన ముక్కు ఊడిపోయి, కంపుకొట్టుచున్న ఒక వ్యక్తి, మరి అతడు బయటకు వచ్చాడు. చెప్పాడు:

> *దీనికి ఆశ్చర్యపడకుడి: ఒక కాలము వచ్చుచున్నది,* (ఆమేన్.) *అప్పుడు సమాధులలోనున్న వారందరు దేవుని కుమారుని స్వరమును విందురు,*

కావున, అది పలుకబడియున్నది. అది అట్లే జరుగవలసియున్నది. ఒక ఎత్తబడుట జరుగనైయున్నది. ఓ, మై!

191 కాలిఫోర్నియాలో నా ఆఖరి వర్తమానము, నాకు జ్ఞాపకము వస్తుంది, అక్కడకు నేను మరలా ఎన్నడూ తిరిగి వెళ్ళనని అనుకున్నాను, అది "**యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు,** లాస్ ఏంజిల్స్ సముద్రపు అడుగునకు మునిగిపోతుంది," అని నేను ముందుగా చెప్పినదాని గూర్చియైయున్నది. అది జరుగుతుంది. దాని పనైపోయినది. అది తుడిచివేయబడుతుంది. అది నాశనమైపోతుంది. అది ఏ గడియ? అది ఎప్పుడో నాకు తెలియదు, కానీ అది మునిగిపోతుంది అని చెప్పాను. సరిగ్గా దాని తరువాత, భూకంపములు ప్రకంపించడము మరియు కుదిపివేయడం మొదలయ్యాయి.

192 గుర్తున్నదా, ఆ రోజు ఆ దూత అక్కడకు దిగివచ్చినప్పుడు ఆ బండ వద్ద, మీలో చాలామంది పురుషులు సరిగ్గా అక్కడ నిలబడియున్నారు. మరియు మనము ఎక్కడైతే నిలబడియున్నమో ఆ బండ చుట్టూ ఆ వెలుగు మరియు అగ్ని పరలోకమునుండి కురియుచున్నది. పర్వతముల నుండి బండలు బ్రద్దలై, మరియు ఆ చుట్టుప్రక్కలా పడుచున్నవి. అది గట్టిగా, మూడు సార్లు ప్రేలిపోయినది. నేను ఇట్లు చెప్పాను, "తీర్పు పశ్చిమ తీరాన్ని తాకుతుంది." దాని తరువాత రెండు రోజులకు, అలస్కా దాదాపుగా మునిగిపోయినది.

193 జ్ఞాపకముంచుకొండి, దానిని చెప్పిన అదే దేవుడు, "లాస్ ఏంజల్స్ నాశనమైనది," అని చెప్పాడు. మరియు దాని పనైపోతుంది. అది ఎప్పుడో నాకు తెలియదు. నేను మీకు చెప్పలేను.

194 నేను దానిని చెప్పినట్లు నాకు తెలియదు. కానీ ఇక్కడున్న ఈ సహోదరుడు, నేను అనుకునేది ఏమిటంటే...కాదండి. మోస్లే సహోదరులలో ఒకడని, నేను నమ్ముచున్నాను, అక్కడ బయట ఒక వీధిలోనికి నన్ను తీసుకొనివెళ్ళాడు. నేను తిరిగి చూసేంతవరకు అదేమిటో నేను ఎరిగియుండలేదు. నేను తిరిగి లేఖనములో చూశాను.

మరియు యేసు ఇట్లన్నాడు, "కపెర్నహోమా, కపెర్నహోమా ఎన్నో... హెచ్చించుకున్న దానా..." (లేదా) "...ఆకాశము మట్టునకు నిన్ను నీవు హెచ్చించుకున్న దానా, పాతాళము వరకు దిగిపోయెదవు. ఏలయనగా నీలో చేయబడిన అద్భుతములు, సొదొమలో చేయబడినయెడల, అది నేటి వరకు నిలిచియుండేది." మరియు అప్పటినుండి సుమారు నూటయాభై సంవత్సరముల తర్వాత (సొదొమ అప్పటికే, భూమిలోకి వెళ్ళిపోయినది) తరువాత, ఈనాడు కపెర్నహోము కూడా, నీటిలో మునిగియున్నది.

195 మరియు ఈ సంగతులన్నీ పలికి, మరియు ఈ సంగతులన్నిటినీ జరిగించిన అదే దేవునియొక్క ఆత్మ, అక్కడ ఇట్లు పలికాడు, "ఓ, కపెర్నహోము, పట్టణమా, దేవదూతల పేరుతో, లాస్ ఏంజెల్స్ అని నిన్ను నీవు పిలచుకున్నదానా, నిన్ను నీవు ఆకాశము మట్టునకు ఏ విధంగా హెచ్చించుకున్నావు గదా! సాతానుకు మూలము మరియు సింహాసనమైయున్న చోటుకు," (చూశారా)? "నిన్ను నీవు హెచ్చించుకున్నావు."

196 బోధకులకు, వారికి అది ఒక సమాధులదొడ్డి వంటిది. మంచి వ్యక్తులు అక్కడకు వెళ్ళి మరియు ఎలుకల వలె మరణిస్తారు. అది ఎటువంటి ఒక వినాశనము!

197 "దేవదూతల పేరుతో నిన్ను నీవు పిలచుకునేదానా; నీలో చేయబడిన అద్భుతములు, సొదొమలో చేయబడినయెడల, అది నేటి వరకు నిలిచియుండేది. అయితే నీ గడియ వచ్చియున్నది."

మీరు గమనించి చూడండి. అది అట్లు కానియెడల, నేను ఒక అబద్ధ ప్రవక్తను. చూశారా? అది అక్కడున్నది. అది అక్కడ పడియున్నది.

198 ఆ రాత్రి, నేను దానిని చూడటానికి ముందు, వధువుయొక్క ముందస్తు ప్రదర్శనను నేను చూసినది నాకు జ్ఞాపకమున్నది. నేను అక్కడ నిలబడి మరియు ఒక అందమైన స్త్రీని చూశాను, సరియైన విధంగా దుస్తులు ధరించి, మరియు అట్టివాటిని కలిగియుండి, *ఈ* వైపుగా నడిచి వస్తుంది. దర్శనంలో, నా ప్రక్కన ఎవరో నిలబడియున్నారు. మరియు నేను చూశాను. వారు ఇట్లన్నారు, "వధువుయొక్క ముందస్తు ప్రదర్శన." ఆమె వెళ్ళడాన్ని నేను చూశాను. వారు *ఈ* ప్రక్కగా వచ్చి, మరియు చుట్టూ తిరిగి వెళ్ళిపోయారు.

199 అది పైకి రావడం, *ఈ* వేరొక వైపు నుండి ఆ—ఆ సంఘాలు రావడం నేను విన్నాను. ఆసియా సంఘము వచ్చినది. ఓ, అపవిత్రతను గూర్చి మాట్లాడండి! ఇదిగో ఐరోపా సంఘము వచ్చినది. ఓ, మై! మరియు ఆ తర్వాత ఒక రాక్-అండ్-రోల్ శబ్దము వచ్చుటను నేను విన్నాను, మరియు అది మిస్ అమెరికా, సంఘమైయున్నది, మరియు అది అసలు ఎటువంటి వస్త్రములను ధరించియుండలేదు. అది దానిముందు, వార్తాపత్రికల వంటి, బూడిదె రంగు,

కాగితములను చుట్టుకొని, రాక్-అండ్-రోల్ సంగీతానికి నాట్యమాడుచున్నది; ఆ సంఘము, మిస్ అమెరికాయైయున్నది.

200 నేను అక్కడ ఆయన సన్నిధిలో నిలబడియున్నాను. నేను ఇట్లనుకున్నాను, "ఓ దేవా, ఒక సేవకునిగా, మేము చేయగలిగిన ఉత్తమమైనది అదేనా? ఓ! ఓ!" అది ఎలా అనిపిస్తుందో మీకు తెలుసు కదా. పిదప నేను ఇట్లనుకున్నాను, "దేవా, నన్ను దాచుము. నేను కేవలం ఇక్కడి నుండి దూరంగా వెళ్ళగలిగితే చాలు. మేము చేసినదానంతటితో, మరి మేము దానినే ఉత్పత్తి చేయవలసినయెడల, అట్లైనయెడల ఏమిటి?"

201 మరియు తరువాత ఆ స్త్రీలు దాటి వెళ్ళుచున్నప్పుడు, అందరూ పొట్టి జుట్టుతో, మరియు రంగులు పులుముకున్న ముఖములతో, అన్ని రకములైన రాక్ నాట్యములు చేయుచుండిరి. మరియు వారు ఆ విధంగా దాటి వెళ్ళుచున్నారు, అసలైతే వారు క్రీస్తుకు కన్యకలుగా ఉండవలసినవారై యున్నారు. మరియు ఆమె ఆ విధంగా దాటి వెళ్ళినప్పుడు, మీకు తెలుసా, నా ముందు నేను దీనిని పట్టుకొని, నా తలను త్రిప్పుకున్నాను. వారి వెనుక భాగం, అది—అది ఎంతో అవమానకరంగా ఉన్నది. మరియు వారు అక్కడ, ఆ విధంగా వెళ్ళుచున్నారు. మరియు నేను ఏడుస్తూ, ఆ విధంగా, నా తలను త్రిప్పుకున్నాను.

202 నేను ఇట్లన్నాను, "నేను—నేను దానిని తట్టుకోలేకపోవుచున్నాను. ఆయన అక్కడ నిలబడియున్నాడు, మరియు నేను సంఘమునకు ఒక పరిచారకుడనని, నేను ఎరిగియున్నాను, మరియు ఆయన కొరకు నేను ఉత్పత్తి చేసింది దీనినా." నేను ఇట్లన్నాను, "ఓ దేవా, నేను దానిని చూడలేను. నన్ను చనిపోనిమ్ము. నన్ను—నన్ను వెళ్ళిపోనిమ్ము," మరియు ఆ విధంగా అనుకున్నాను.

203 మరియు అది వెళ్ళిపోయిన వెంటనే, ప్రతీసారి వారిలో ఒకరు వచ్చేవారు, వారు ఒక ఫలానా చోటుకు వెళ్ళి, పిదప క్రిందకు వెళ్ళిపోయేవారు. అది వెళ్తునప్పుడు నేను కేవలం దాని శబ్ధమును వినేవాణ్ణి.

పిదప నేను *క్రైస్తవ సైనికులారా, ముందుకు సాగుడి* అనేదానిని విన్నాను. నేను చూడగా, పరిశుద్ధులైనటువంటి ఆ చిన్న ఆడపిల్లల గుంపు, సరిగ్గా వారున్నట్లే సరియైన విధంగా దుస్తులను ధరించుకొని, వారి వెనుక పొడవాటి వెంట్రుకలు వ్రేలాడుచుండగా వచ్చుచున్నారు. సున్నితంగా, శుభ్రంగా ఉన్నారు, సువార్త తాళమునకు, *ఈలాగు* నడచుకుంటూ వస్తున్నారు. ఆమె వాక్యమైయున్నది. వారు దేశమునకు ఒక్కరు చొప్పున ఉన్నట్లు అగుపించారు. వారు దాటిపోవుచుండగా నేను దానిని చూస్తున్నాను, మరియు వారు వెళ్ళిపోవుటను చూశాను. క్రిందకు వెళ్ళడానికి బదులు, వారు పైకి వెళ్ళడం మొదలుపెట్టారు.

వారిలో ఒకరు ప్రయత్నించుట, వారిలో ఇద్దరు లేదా ముగ్గురు, వరుస నుండి బయటకు రావడానికి ప్రయత్నించుటను నేను గమనించాను. నేను బిగ్గరగా ఇట్లు కేకవేసాను "వరుసలోనే ఉండండి!" మరియు ఆ దర్శనం నన్ను విడిచిపెట్టినది. మరియు నేను ఆ గదిలో నిలబడి, "వరుసలోనే ఉండండి!" అని కేక వేస్తూ ఉన్నాను, వరుసలో, ఆ...

204 ఆశ్చర్యపోవుచున్నాను, అది ఇదివరకే జరిగిపోయి ఉండవచ్చునా? వధువు ఇదివరకే పిలువబడి యుండవచ్చునా? ఈనాడు మనకు జరుగుచున్నది అదేనా?

ఆమె క్రీస్తుయొక్క సారూప్యములోనికి మలచబడి మరియు రూపించబడవలసి యున్నది, మరియు క్రీస్తు వాక్యమైయున్నాడు. విషయం అదేయైయున్నది. చూశారా? అది అక్కడ, వాక్యములో ఉన్నది. అది కేవలం-... చూశారా? అక్కడ ఒక్క విషయం కూడా కలుపబడజాలదు. అది ఒక——ఒక స్త్రీ, ఒక చెయ్యి పురుషునివలె కలిగియుండి మరియు మరొక చెయ్యి కుక్కయొక్క పాదమువలె కలిగియుండుట కాదు. ఆయన వాక్యమైయున్నలాగున, అది ఖచ్చితంగా ప్రభువుయొక్క వాక్యమై ఉండవలసియున్నది. వధువు పెండ్లి కుమారునిలో ఒక భాగమైయున్నది. స్త్రీ తన భర్తలో ఒక భాగమైయున్నది, ఎందుకనగా ఆమె భర్తలోనుండి తీయబడినది. హవ్వ ఆదాముయొక్క ప్రక్కలో నుండి తీయబడిన భాగమైయున్నది. ఆ ప్రకారమే వధువు కూడా ఉన్నది, ఒక సంఘశాఖనుండి కాదు గాని, ఈ దినము కొరకైన దేవునియొక్క వాక్యపు రొమ్మునుండి తీయబడినది.

205 ఎత్తబడుట!

> దేవుని బూర మ్రోగినప్పుడు, క్రీస్తునందు మృతులు లేతురు,
> మరియు ఆయనయొక్క పునరుత్థానపు మహిమలో పాలుపొందుచుండగా;
> ఆకాశమునకు ఆవలిన వారి గృహమునకు ఏర్పరచబడివారు వెళ్ళుచుండగా.
> ఆ వరుస పిలువబడినప్పుడు, స్నేహితులారా, మనమందరమూ అక్కడుండటానికి ప్రయత్నిద్దాము.

206 దేవుడు మిమ్మల్ని దీవించును గాక. అది పలుకబడినది, అది తప్పక జరుగవలసియున్నది, అది జరిగి తీరుతుంది. మరియు చిన్న...[టేపుపై ఖాళీ ఉన్నది——సంపా.]

ప్రజలు, ఎవరునూ మరణించాలని కోరుకోరు. ఎవరునూ నశించిపోవాలని——అని కోరుకోరు. నన్ను మీకు చెప్పనివ్వండి. మీరేమి చేసినా గాని...మీరెంత బాగా సంఘానికి వెళ్ళినా, మరియు మీరు సంఘానికి ఎంత నమ్మకంగా ఉన్నా నేను లెక్క చేయను. అది మంచిదే; దానికి వ్యతిరేకంగా ఏమిలేదు. మీరు సంఘానికి వెళ్ళవలసియున్నది. మీరు దానిని చేయండి. మీరు సంఘానికి వెళ్తూనే ఉండండి. అయితే, ఏది ఏమైనాగాని, మీ ఆచారాలను త్రోసివేయండి, మరియు నేరుగా క్రీస్తులోనికి వెళ్ళండి. ఎందుకనగా, ఈ దినములలో ఏదో ఒక రోజు అది మ్రోగబోవుచున్నది, మరియు మీరు మీపై మృగముయొక్క ముద్రతో పట్టబడనైయున్నారు, మరియు అదేమిటో తెలుసుకునేలోపు సమయము అయిపోతుంది. అది ఖచ్చితంగా నిజం.

207 దేవుడు మిమ్మల్ని దీవించును గాక. మిమ్మల్ని ఇంతసేపు ఉంచినందుకు నన్ను మన్నించండి. మరియు గుర్తుంచుకోండి. నేను వారిని ఇక్కడ చాలాసేపు ఉంచాను. అది నిజం. మరియు మీరు నా కొరకు సేకరించిన కానుక...మరి, సహోదరుడా, దానిని చేయమని నేను మిమ్మల్ని అడగలేదు. నా, అది, అది మంచితనమైయున్నది. దానిని తీసుకొని అధిక సమయము కొరకు, నేను దానిని ఉంచినందుకు ఈ——ఈ హోటల్ కు చెల్లించండి. నేను కొన్ని విషయాలను

ఇక్కడ కలిగియున్నాను. ఆ ఎత్తబడుటపై ఇంకా దాదాపు ఎనిమిది లేదా పది పేజీలను నేను కలిగియున్నాను, కానీ దానిని చెప్పుటకు నాకు——నాకు సమయము లేదు. దేవుడు మిమ్మల్ని దీవించును గాక.

208 మీరు ప్రభువైన యేసును ప్రేమిస్తున్నారా? ఇప్పుడు మనము ఒక నిమిషము, నిశ్శబ్దంగా, గౌరవప్రదంగా నిలుచుందాము, మరియు నేను చెప్పినది గుర్తుంచుకోండి. గుర్తుంచుకోండి, మనము చివరి గడియలలో ఉన్నాము.

> ఈ దేశములు బ్రద్దలైపోవుచున్నవి, ఇశ్రాయేలు మేల్కొనుచున్నది,
> బైబిలు గ్రంథము ముందుగా చెప్పిన సూచనలు;
> వేదనలతో నిండియుండి, అన్యుల దినములు లెక్కించబడినవి;
> "ఓ చెదరగొట్టబడిన వారలారా, మీ స్వదేశానికి, తిరిగి రండి."
>
> విమోచనా దినము సమీపమైనది,
> భయము చేత మనుష్యుల హృదయములు ధైర్యము చెడి కూలిపోవుచున్నవి;
> ఆత్మతో నింపబడి, మీ దివిటీలను శుభ్రముగా మరియు తేటగా ఉంచుకొనుడి,
> పైకి చూడండి! మీ విమోచన సమీపమైనది.

మీకు అది తెలుసా?

> అబద్ధ ప్రవక్తలు అబద్ధములాడుచున్నారు, దేవుని సత్యమును వారు తృణీకరించుచున్నారు,

అదంతా సత్యమని మనము ఎరిగియున్నాము. మనకు తెలుసు కదా? [టేపు పై ఖాళీ ఉన్నది——సంపా.]

> నేను ఆయనను ప్రేమించుచున్నాను, నేను ఆయనను ప్రేమించుచున్నాను
> ఎందుకనగా ఆయనే మొదటిగా నన్ను ప్రేమించెను
> మరియు నా రక్షణను కొనెను
> ఆ కల్వరి వృక్షము పైనే.

209 ఎంతమంది నిజంగా ఆయనను ప్రేమిస్తున్నారు? మీ చెయ్యి పైకెత్తండి. ఇప్పుడు, మనము మళ్ళీ ఈ పాటను పాడుచుండగా, మీరు మీ ప్రక్కనున్నవారితో కరచాలనము చేయాలని, నేను కోరుచున్నాను. "యాత్రికుడా, దేవుడు నిన్ను దీవించును గాక," అని చెప్పండి. మనము యాత్రికులమైయున్నాము. కాదా? యాత్రికులము మరియు పరదేశులమైయున్నాము.

> నేను ఆయనను ప్రేమించుచున్నాను,

అంతే, సరిగ్గా ఆ బల్లకు ఎదురుగా.

> నేను ఆయనను ప్రేమించుచున్నాను

ఎందుకనగా ఆయనే మొదటిగా నన్ను ప్రేమించెను
మరియు నా రక్షణను కొనెను
ఆ కల్వరి వృక్షము పైనే.

210 మీరు ఎత్తబడగోరుచున్నారా? ఎంతమంది ఎత్తబడుటకు ఆసక్తిని కలిగియున్నారు? ఇట్లు చెప్పండి, "దేవా, నేను ఎత్తబడాలని, నా హృదయపూర్వకంగా కోరుచున్నాను."

*దేవునియొక్క మారని హస్తమును పట్టుకొనుము*, ఆ పాట మీకు తెలుసా? సహోదరీ, నీకు అది తెలుసా? *దేవునియొక్క మారని హస్తమును పట్టుకొనుము.* అది నాకు తెలియదు...దానికి, అది ఎందులో ఉంది? హహ్?

దేవునియొక్క మారని హస్తమును పట్టుకొనుము!
దేవునియొక్క మారని హస్తమును పట్టుకొనుము!
నిత్యమైన సంగతులపై మీ నిరీక్షణను నిర్మించుకొనుము,
దేవునియొక్క మారని హస్తమును పట్టుకొనుము!

మీరు దానిని ఇష్టపడుచున్నారా?

మన ప్రయాణము ముగించబడినప్పుడు,
నీవు దేవునికి నమ్మకంగా ఉన్నయెడల,
మహిమలో ప్రకాశవంతంగా మరియు కాంతివంతంగా
ఉన్న నీ గృహమును,
పరవశించిన నీ ఆత్మ చూస్తుంది!

దేవునియొక్క మారని హస్తమును పట్టుకొనుము!
దేవునియొక్క మారని హస్తమును పట్టుకొనుము!
నిత్యమైన సంగతులపై మీ నిరీక్షణను నిర్మించుకొనుము,
దేవునియొక్క మారని హస్తమును పట్టుకొనుము!

ఇప్పుడు ఒక్క క్షణం మీ తలను వంచాలని నేను కోరుచున్నాను.

వ్యర్థమైన ఈ లోక సంపదలను ఆశించవద్దు,
అవి ఎంతో త్వరగా కుళ్ళిపోవును,
పరలోక సంపదను పొందుకొన వెదకండి,
అవి ఎన్నటికీ గతించిపోవు!

దేవునియొక్క మారని హస్తమును పట్టుకొనుము!
దేవునియొక్క మారని హస్తమును పట్టుకొనుము!
నిత్యమైన సంగతులపై మీ నిరీక్షణను నిర్మించుకొనుము,
దేవునియొక్క మారని హస్తమును పట్టుకొనుము!

211 మీ తలలు వంచియుండగా, మరియు దీనిని మీ మనస్సులో కలిగియుండగా, అదేమిటంటే మనము ఎక్కడినుండైతే తీయబడ్డామో ఆ మట్టి వైపు మన తలలను వంచుచున్నాము, ఏదో ఒక రోజు మనము అక్కడకు తిరిగి వెళ్తామని ఎరిగియున్నాము, దానిలో దేవునికి జవాబు చెప్పవలసి ఒక ఆత్మను మనము కలిగియున్నామని ఎరిగియున్నాము. మరియు ఒకవేళ ఈ రాత్రి ఎత్తబడుట జరిగినయెడల, మీరు దాని కొరకు సిద్ధంగా లేరని మీరు భావించియుండి,

మరియు ప్రార్థనలో మిమ్మల్ని జ్ఞాపకము చేసుకొనమని కోరినట్లైతే, కేవలం మీ చెయ్యి పైకెత్తండి. బలిపీఠమునొద్దకు పిలచుటకు మనకు స్థలము లేదు. ఎలాగైనను, మీ బలిపీఠము మీ హృదయములోనే ఉన్నది. మీ చెయ్యి పైకెత్తండి. దేవుడు నిన్ను దీవించును గాక, నిన్ను, నిన్ను. మై!

"సహోదరుడా బ్రెన్హామ్, నేను సిద్ధంగా లేనట్లుగా నాకు అనిపిస్తుంది. నేను——నేను, నిజంగా, నేను——నేను——నేను ఒక క్రైస్తవునిగా ఉండగోరుచున్నాను. అట్లుండుటకు నేను ప్రయత్నించాను, కానీ ఎప్పుడూ ఏదో ఒకటి కొదువగా ఉంటున్నది. నేను——నేను ఉండవలసిన చోట నేను లేనని నేను——నేను ఎరిగియున్నాను."

"దేవా, కనికరము చూపించుము. నేను నా చెయ్యిని పైకెత్తుచున్నాను. నా యెడల దయచూపుము."

ఇప్పుడు, ఈ చిన్నగుంపులో, ఇప్పటికే, ఇరవై లేదా ముప్పై చేతులు పైకి లేచినవి. ఇంకా ఎక్కువ పైకి ఎత్తబడుచున్నవి.

212 ప్రియమైన దేవా, ఆ చెయ్యి వెనుక, ఆ హృదయము లోతులో ఏమున్నదో నీకు తెలియును. ప్రియమైన దేవా, నేను ప్రార్థిస్తున్నాను. నేను కేవలం ఒక్క విషయానికి మాత్రమే బాధ్యుడనైయున్నాను, అది సత్యమును చెప్పుట కొరకైయున్నది. మరియు, ప్రియమైన దేవా, వారు రక్షించబడాలని కోరుచున్నారు. వారు నిజంగా, కోరుచున్నారు. వారు——వారు ఏదో ఒక ఉద్రేకమునో, ఏదో ఒక భావోద్వేగమునో, ఏదో సంఘశాఖ పద్ధతినో, ఏదో ఒక ఆచారమునో, కల్పించబడిన ఏదో ఒక సిద్ధాంతమునో కోరడంలేదు. తండ్రీ, దానికై, సంకరములేని, స్వచ్ఛమైన దేవునియొక్క వాక్యము అవసరమైయున్నదని వారు గ్రహించియున్నారు. ఆకాశము మరియు భూమితో సహా, మిగతావన్నియు గతించిపోవును, కానీ ఇది గతించిపోదు. మరియు మేము ఆ వాక్యమైయున్నయెడల, మా క్రిందనుండి భూమి గతించిపోతుంది, కానీ మేము ఎన్నడూ గతించిపోము, ఎందుకనగా మేము ఆ వాక్యమైయున్నాము, పెండ్లి కుమారునియొక్క వధువైయున్నాము.

213 నేను ప్రతీ ఒక్కరి కొరకు ప్రార్థిస్తున్నాను, తండ్రీ, నీవు వారికి అనుగ్రహించాలన్నదే, నా యధార్థమైన ప్రార్థనయైయున్నది. మరియు తండ్రీ, ఈ రాత్రి ఎంతో ఉద్రిక్తతతో ఉండి, ఇక్కడికి ఆలస్యముగా వచ్చి, మరియు—— మరియు వణుకుచు ఉన్నందుకు, మరియు తడబడుతూ మరియు ముక్కలుగా మాట్లాడినందుకు నన్ను మన్నించుము. అయితే ఏదోఒక విధంగా, ఆ గొప్ప పరిశుద్ధాత్మ, నీ స్వంత దైవికమైన మార్గములో వాటిని పెనవేసి, మరియు నా హృదయము నుండి, ప్రజల హృదయాలకు వాటిని చేరవేయును గాక, మరియు నా హృదయములో నీ పట్ల నేను కలిగియున్న ఉద్దేశ్యమును మరియు ఆశయమును వారికి చేరవేయును గాక. ప్రభువా, నీవు దానిని చేయవా? మరియు రక్షింపడేవారిని రక్షించుము. ప్రభువా, నీ వద్దకు ఆకర్షించుకొనుము. మరియు అత్యంత సమీపముగా ఉన్న ఆ ఎత్తబడే గడియ కొరకు మేము సిద్ధముగా ఉందుము గాక. ఏలయనగా యేసు నామములో నేను దీనిని అడుగుచున్నాను. ఆమేన్.

దేవుడు మిమ్మల్ని దీవించును గాక.

ఇప్పుడు, ఈ——ఈ కూడిక యొక్క అధ్యక్షుడు.

65-1204 ఎత్తబడుట
రమడా ఇన్
యుమా, ఆరిజోనా అమెరికా

TELUGU

©2024 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హోం ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org